ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 40, పేజీలు : 12 వెల : 8.00

**సిబిఐ విచారణకు గైర్హాజరైన తేజస్వి యాదవ్**

**నాగా మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్**

5లో

# కిరణ్‌కుమార్ బిజెపిలోకి?

## మరో రెండురోజుల్లో చేరనున్నట్లు సమాచారం



**విజయవాడ, మార్చి11, ప్రభాత వార్త ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి రాజీ నామా చేసి, భారతీయ జనతా పార్టీ(బిజెపి)లో చేరుతున్నట్లు విస్తృత కథనాలు ప్రచారంలోకి వస్తోంది. ఆయన మరో రెండు రోజులులో ఆయన అధికారిక భిజెపి జాతీయ నాయకుల సమక్షంలో బిజెపిలో చేరనున్నట్లు సమా చారం. మరో సమాచారాన్ని అనుసరించి ఆయన శనివారమే హైదరాబాద్ వస్తున్న అమిత్‌షా సమక్షంలో చేరవచ్చు. ఆయన తెలంగాణ కేంద్రంగా భారతీయ జనతాపార్టీలో క్రియాశీలకంగా పని చేస్తారనే కథనం. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 తరువాత శాసనసభా స్పీకరుగా చేసారు. రాజశేఖరరెడ్డి ఆకస్మిక మరణా నంతరం తెలంగాణతో కలిసివున్న ఏపీకి రోశయ్య ముఖ్యమంత్రిగా పనిచేసారు. ఈ సమయంలోనే అప్పటివరకు కొంత మేరకు స్ధబుద్ధగా ఉన్న తెలంగాణ రాష్ట్ర విమోచన ఉద్యమం తీవ్రతరంకావడంతో కిరణ్‌కు మార్‌రెడ్డిని అధిష్టానం ఆకస్మికంగా ముఖ్య మంత్రిగా చేసింది. కిరణ్ కుమార్ కిలో బియ్యం రూపాయి వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టినా, పాలనలో సంస్కరణలు చేసినా ప్రజలదృష్టిలో పడని పరిస్థితి. ఈ నేపథ్యం తెలంగాణ విముక్త ఉద్యమం తీవ్రరూపందాల్చడం, కెసిఆర్ ఆమరణ ≫2

# స్వచ్ఛ సమాజం కోసం..

## కట్టుదిట్టంగా స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం

## జగనన్న కాలనీల్లో రూ.33,406కోట్ల వ్యయం

## మౌలిక సదుపాయాలకు రూ.30,691కోట్లు

## రాష్ట్రమంతా వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్లు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి11 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛసంకల్పం కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు విషయంలో స్ధిరచిత్తంతో ముందుకు సాగుతుంది. పరిసరాలు అపరిశ్రభంగా ఉంటే అనారోగ్య పరిస్ధితులు తీవ్రంగా ప్రబలతాయని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ఏర్పడే సమస్యల నియంత్రణలో భాగంగా ముందస్తుగా స్వఛ్చా పరిసరాల ఏర్పాటు చర్యలు చేపట్టి మంచి ఫలితాలు సాధించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అనేక అంశాలు వివరిస్తున్నారు. క్షేత్రస్ధాయి అధికారి నుంచి ఉన్నత స్ధాయి అధికారులు, కీలకంగా జిల్లా కలెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులు పర్యవేక్షణ సాగించాలని ఆదేశిస్తున్నారు. సంక్షేమ పథకాలు ఫలాలు అందరికి అందుబాటులోకి తీసుకుని వచ్చే గురుతర బాధ్యతతో పాటుగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లో స్వచ్ఛమైన పరిసరాలు వాతవరణం ఉండే విధంగా చర్యలను చేపట్టామన్నారు. అందులో భాగంగానే జగనన్న స్వఛ్చా సంకల్పం, క్లాప్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్నివిధాలుగా సహకరించాల న్నారు. ఇంటింటికి వెళ్ళి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజ యవంతంగా అమలు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా 8వేల ఆటో మెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్ర మంతటా వ్యర్ధజలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు. చెత్తలేకుండా గ్రామాలను, ≫2

# ఇక ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు

## ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర రెడ్డి

**విజయవాడ,మార్చి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగులకు ఇక ప్రతి నెలా ఒకటవ తేదీనే వేతనాలు అందుతాయని ఏపీ ప్రభుత్వ సలహాదారు(ఉద్యో



గుల సంక్షేమం) చంద్రశేఖరరెడ్డి తెలిపారు. వచ్చే నెల నుంచి ఈ విధానం అమలులోకి వస్తుందని తెలిపారు. ఉద్యోగులకు కొన్ని కారణాంతరాల వల్ల మొదటి తారీఖున జీతాలు ఇవ్వడంలో జాప్యం వచ్చిందన్నారు. దీనిని కొందరు రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలకు నిధులను సర్దుబాటు చేయడం వల్ల గతంలో జీతాలు చెల్లింపు ఆలస్యమైందన్నారు. ఏ ఒక్కరికి జీతాలు ఆపలేద న్నారు. ఈనెల13న జరిగే శాసనమండలి ≫2

# వైఎస్సార్సీ ప్రయోగం ఫలిస్తుందా?

**ఐక్య కూటమిలో ప్రతిష్టంభన**

**అధికారపార్టీ, టిడిపి మధ్య నువ్వా నేనా!**

**రేపే ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ఈ నెల 13న మూడు గ్రాడ్యుయేట్ శాసనమండలి స్ధానాలకు, రెండు ఉపాధ్యాయ శాసనమండలి స్ధానాలకు జరిగే ఎన్నికలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అగ్ని పరీక్ష కానున్నాయి. ఈ ఎన్నికలు శాసనసభ ఎన్నికలకు రెపరెండమ్ కానప్పటికీ శాసనమండలి ఎన్నికల గోదాములో ఉత్సాహంతో దిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు ఎలా తీర్పు ఇస్తారన్నది ఆసక్తికరపరిణామం. వివిధ కారణాల వల్ల వైసిపి ప్రభుత్వంపై ఉపాధ్యాయ లోకం అసంతృప్తిగా ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్తానాలతోపాటు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్ధానంలోను, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్ధానంలోనూ వైసిపి అభ్యర్ధులను బరిలోకి దించింది. గతంలో ఎప్పుడూ కాంగ్రెస్‌కానీ, టిడిపి ఇతర రాజకీయ పార్టీలు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పార్టీల తరుపున అభ్యర్ధులను నిలపలేదు. ఈ ఎన్నికలు పిడిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాల ఎన్నికలగానే చూసేవారు. వారే ఎన్నికల్లో నిలబడేవారు, వారే ప్రచారం చేసుకునేవారు. ఈ ఎన్నికల్లో ఇప్పుడు కూడా తెలుగుదేశంపార్టీ నేరుగా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్ధులను నిలపలేదు. మూడు పట్టభద్రుల శాసనమండలి స్ధానాల్లో అభ్యర్ధులను బరిలోకి దింపింది. అయితే వైసిపి స్వయంగా మూడు పట్టభద్రుల స్ధానాలతోపాటు రెండు ఉపాధ్యాయ శాసనమండలి స్ధానాలకు పార్టీ పేరుతో అభ్యర్ధులను ప్రస్తుతం బరిలోకి దింపి తమ అదృష్టాన్ని పరీక్షించు కొనేందుకు సిద్దం అయ్యింది. ఉపాధ్యాయులు, ఉద్యోగులలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతున్నా ఎన్నికల పోటీలో వైసిపి దిగడానికి కారణం వ్యూహమా..? లేక అత్యుత్సాహమా..? అన్నది తేలాది. ఈ ఎన్నికల్లో విజేతగా బయటపడుతుందా..? చేతులు కాల్చుకుంటుందా ప్రశ్నార్ధకంగా తయారైంది. ప్రస్తుతం తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్తానాలకు తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్ధానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచి సతా తచాటాలని వైసిపి వ్యూహాలు రచిస్తుంటే వైసిపి అభ్యర్ధులను ఓడించి తమ పార్టీ వారిని, తమ మద్ధతుదారులను గెలిపించుకోవాలని టిడిపి, వామపక్ష పార్టీలు ప్రతి వ్యూహాలు రచిస్తూ ఎత్తుకు ప్రతిఎత్తులు వేస్తున్నాయి. ఈ విధంగా శాసనమండలి ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు ఉన్న నేపథ్యంలో అధికార వైసిపి శాసనమండలి ఎన్నికల గోదాములో ఎందుకు దిగింది? వైసిపికి ఉన్న ధైర్యం ఏమిటి? అనే ప్రశ్నకు ఈ ఎన్నికల ఫలితాలు తమకూ అనుకూలంగా ఉన్నాయని, ఓటరు దేవుళ్ల తమ ప్రభుత్వనికి అండగా నిలబడతారని వైసిపి వర్గీయులు వాదిస్తున్నారు. దానికి పలు కారణాలు ఇలా చెబుతున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నవరత్నాల పేరుతో వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. నాడునేడు పేరుతో స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి స్కూళ్లను అందంగా తీర్చి దిద్దారు. డిజిల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కార్పోరేట్ స్కూల్లోని విద్యార్ధుల లాగా ఉండాలని ప్రభుత్వం, మున్సిపల్ స్కూల్స్‌లో చదివే విద్యార్ధులకు స్కూల్ డ్రస్సులు, బూట్లు అందించారు. అమ్మఒడి పేరుతో విద్యార్ధుల తల్లిదండ్రులకు చదువు అవసరాల నిమిత్తం డబ్బులను ప్రభుత్వ వేస్తోంది. ఈ విధంగా తదితర పథకాల ద్వారా విద్యా వ్యవస్థకు జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా పిల్లల తల్లిండ్రులు, ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఓట్లు వేస్తారని వైసిపి వర్గీయులు ఆశిస్తున్నారు. అలాగే సచివాలయ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు తదితర వాటిలో పని చేసేందుకు సచివాలయ ఉద్యోగులను భారీ ఎత్తున నియమించి క్రమేణా వారి జీతాలు కూడా పెంచింది. వాలెంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 50ఇళ్లకు ఒకరి చొప్పున వాలెంటీర్లను కూడా ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ఓట్లు కూడా గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో ఏకపక్షంగా పడుతాయని వైసిపి ప్రభుత్వం నమ్మకమని చెబుతున్నారు. ≫2




శంకర్‌యాదవ్, గంటా నరహరిలతో నారాలోకేష్

# అధికారంలోకి వస్తే కురబ, కుమ్మర కార్పొరేషన్లు

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**కురబలకోట, మార్చి 11 ప్రభాతవార్త :** కురబలకు సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం యువగళం పాదయాత్రలో భాగంగా కురబలకోట మండలంలోని గౌనివారి పల్లె నుంచి నారాలోకేష్ పాదయాత్ర నియోజకవర్గంలో రెండవ రోజు ప్రారంభించారు. ఈ పాదయాత్రకు అధికసంఖ్యలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. విశ్వం కళాశాల వద్ద కురబ కులస్థులు నారా లోకేష్‌ను కలిసి సమస్యలపై విన్నవించారు. ఈసందర్భంగా వారు కురబ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి వ్యవసాయ, విదేశీవిద్య, వ్యాపారం, కుటీరపరిశ్రమల స్థాపనకు, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పనకు ప్రత్యేక ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని, కురబలు అధికశాతం గొర్రెల పోషణపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రకృతి వైపరిత్యాల వల్ల గొర్రెల కాపరులు, గొర్రెలు మృతి చెందుతున్నారని, వారికి ఆర్థిక సాయం చేయాలని గొర్రెలపెంపకం చేపట్టాలని, పోషణ, వైద్య మార్కెట్ సౌకర్యా ≫2

# ఢిల్లీలో కవిత విచారణ

## లిక్కర్ స్కామ్ కేసులో దాదాపు 9 గంటల పాటు ప్రశ్నించిన ఇడి అధికారులు

## రెండో విడత 16న విచారణ



**హైదరాబాద్, మార్చి 11. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్‌సి ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసి ఆర్ తనయ కవితను ఢిల్లీలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ శనివారం నాడు తొమ్మిది గంటల పాటు సుధీర్ఘంగా విచారించింది. ఉదయం 11 గంటలకు మొదలైన కవి త విచారణ రాత్రి ఎనిమిది గంటల వరకు కొనసాగింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల మధ్య గంట పాటు భోజన విరామం ఇచ్చిన ఈడీ అధికా రులు మధ్యలో ఒకసారి టీ బ్రేక్ ఇచ్చారు. ఈడీ కార్యాలయంలో మొదటిసారి విచారణకు హాజరైన కవిత ఈ నెల 16వ తేదీన మరోదఫా హాజరుకావాలని ఈడీ అధికారులు ఆదేశించారు. కాగా కవిత విచా రణలో ఈడీ అధికారులు ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఇప్పటికే ఈడీ కస్టడీలో వున్న పిళ్లైని ఎదురుగా కూర్చోబెట్టి కవితను ఈడీ అధికారులు రెండు గంట లకు పైగా ప్రశ్నించినట్లు తెలిసింది. కవిత విచారణను ≫2



VISAKHAPATNAM: PENDURTHI: VARUN MOTOR: 7799224440 | GAJUWAKA: VARUN MOTOR: 9642225148 | SRIKAKULAM: VARUN MOTOR-PEDDAPADU: 8886521999 | MURALINAGAR: VARUN MOTOR: 9885555857 | VIZIANAGARAM: JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | KAKINADA: SB MOTOR: 8886661920, VARUN MOTOR: 8142332266, 9885555857 | JAYABHERI: 8919907003, 7780636899.



హకీంపేట్ ఎయిర్‌పోర్టులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న కిషన్‌రెడ్డి, బండి, లక్ష్మణ్

# అధికారంలోకి వస్తే కురబ, కుమ్మర కార్పొరేషన్లు

≫ లు కల్పించి పెంపకానికి బీడుభూములు కేటాయించాలని విన్నవింపగా నారాలోకేష్ మాట్లాడుతూ కురుబ కార్పొరేషన్‌ను మళ్ళీ పునరుద్ధరిస్తామని త్వరలో పలమనేరు, అనంతపురంలో కురుబలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. కురుబలకు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని వారికి భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి పూర్తి మద్దతు కల్పించాలని కురుబలను కోరారు. అనంతరం చిన్న తక్కేపల్లె వద్ద స్థానికులతో సెల్ఫీలు దిగారు. అంగళ్ళులో నారాలోకేష్‌కు ప్రజలు, అభిమానులు అభివాదాలు తెలిపారు. సెల్ఫీ దిగి స్థానికులతో ముచ్చటిస్తూ అభివాదం చేస్తూ పాదయాత్రను కొనసాగించారు. కంటేవారిపల్లె వద్ద కుమ్మరులు నారాలోకేష్‌కు వారి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమ్మరుల కుటుంబాలను ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని ప్రత్యేకకార్పొరేషన్ మంజూరు చేసే సబ్సిడీపై రుణాలు, పనిముట్లు, నూతన టెక్నాలజీ ద్వారా టెర్రకోట బొమ్మలు తయారు చేసే వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. కంటేవారిపల్లె వద్ద సిఎఫ్‌సి బిల్డింగ్‌ను మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. వారికి అన్ని విధాలుగా ఆదుకొంటామని యువనేత నారాలోకేష్ హామీ ఇచ్చారు. నారాలోకేష్ మట్టిబొమ్మలను తయారు చేసే కుమ్మరిసారె వద్దను తిప్పారు. కుమ్మరులు మట్టి బొమ్మలను నారాలోకేష్‌కు బహుకరిస్తూ సెల్ఫీలు దిగారు. యువగళం పాదయాత్రతో తంబళ్ళపల్లె యువనేత కట్టా దొరస్వామినాయుడు యువగళం కోసం రూ.2లక్షల చెక్కును నారాలోకేష్ అందజేయగా అభినందించారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల వారిని కలుపుకొని పోయి 2024లో తంబళ్ళపల్లె నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడాలని కోరారు. అనంతరం కంటేవారిపల్లె వద్ద విడిది కేంద్రం వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ పాదయాత్ర తంబళ్ళపల్లె మాజీ ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జ్ జి.శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్, నాయకులు వైజ.రమణ, యల్లారెడ్డి, సురేంద్రయాదవ్, మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, అయూబ్, గడ్డం నరసింహులు, శివనారాయణ, డిఆర్.వెంకట రమణారెడ్డి, రుద్రాబాలక్రిష్ణ, తిమ్మరాయుడు, కువైట్ శంకర్, గుత్తికొండ త్యాగరాజు, నారాయణస్వామి, మొటుకుశివ అధికసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సమాజం కోసం..

≫ పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూడిన వాతావరణం ఏర్పడుతుందన్నారు. దీనివలన ఆరోగ్యభద్రత లభిస్తుందన్నారు. చెత్తను ఏరివేయడంతో పాటుగా, ఆ చెత్త ప్రాసెసింగ్‌ను జరగాలన్నారు. దీని వలన పర్యావరణానికి ఇబ్బంది ఉండదన్నారు. గ్రామాలు, పట్టణాల్లో శానిటేషన్, క్లోరినేషన్ సక్రమంగా జరగాల్సి వుందన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచితత్వం ఉండాలన్నారు. మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలన్నారు. ఎక్కడా మంచినీటి తక్కువ లేకుండా దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, బీచ్ కారిడార్ ప్రాజెక్టు, పోలవరం నుంచి గోదావరి జలాలను పైపులు ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు. ఈ పనులన్నింటిని శరవేగంగా పూర్తి చేయాలన్నారు. నాలుగు వారాల తరువాత ఈ అంశాలపై సమీక్షను నిర్వహించాలన్నారు. దీని తరువాత మెట్రో ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలన్నారు. దీని తరువాత మెట్రో ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలన్నారు. విశాఖ నుంచి భీమిలి వరకు ఇప్పుడున్న బీచ్‌రోడ్డు విస్తరణ, భీమిలి నుంచి భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణంపై సమావేశంలో సీఎం జగన్‌కు పలు ప్రతిపాదనలను గురించి అధికారులు వివరించారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలన్నారు. భూసేకరణతో కలుపుకుని భీమిలి నుంచి భోగాపురం రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.1,167 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఆ దిశలో కార్యచరణను వేగంగా జరగాలన్నారు. బీచ్ కారిడార్ ప్రాజెక్టును యుద్ధప్రతిపాదికన చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విశాఖలో ఇది ప్రాధాన్యతా పనిగా గుర్తించాలన్నారు. దేశంలోనే అందమైన రోడ్డుగా నిలిచిపోవాలన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంపైనా ప్రత్యేక శ్రద్ధను పెట్టాలన్నారు. పోలవరం నుంచి విశాఖకు గోదావరి జలాలను పైపులైను ద్వారా తరలించే దిశలో చర్యలు సత్వరం ప్రారంభించాలన్నారు. రాబోయే 30 ఏళ్ళ వరకు మంచినీటి ఎద్దడి లేకుండా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దాలన్నారు. విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్ గేట్ నుంచి భోగాపురం వరకు మెట్రోను ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధమైందన్నారు. మొత్తంగా 76.9కిలో మీటర్లు మేర నిర్మాణానికి వీలుగా ఇది ఉండనున్నారు. మొత్తంగా మెట్రో పరిధిలో 53 స్టేషన్లు ఉంటాయన్నారు. వీటితో పాటుగా 60.2కిలో మీటర్లు మేర ట్రాం కారిడార్ నిర్మాణం జరుగుతుందన్నారు. మొత్తంగా మెట్రో, ట్రాం కలిపి 137.1కిలో మీటర్లు కారిడార్ ఉంటుందన్నారు. ట్రాం సర్వీసులకు రూ.6వేల కోట్లకు పైగా ఖర్చు అవుతుందన్నారు. మెట్రో, ట్రాంలకు కలిపి మొత్తంగా రూ.20వేల కోట్లు వ్యయం అవుతుందన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లను వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు. మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406 కోట్లు అంచనా అవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి వీధి వివరాల్లో తడి, పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) స్పష్టం చేసారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దిశలో అధికారులు ప్రణాళికా యుత్తంగా కార్యచరణను చేపట్టాలన్నారు.

# ఇక ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు

≫ ఎన్నికల్లో వైకాం గ్రెస్ అభ్యర్థులకు ఉద్యోగుల మద్దతు తెలిపాల న్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పీ ఆర్సీ బకాయిలను ఏప్రిల్ నుంచి సెప్టెంబరు లోగా రెండు విడుతల్లో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదో ్యగుల జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ క్లెయిములు కలిపి సుమారు రూ.3వేల కోట్లను ఈ నెలాఖరులోగా చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర ప్ర భుత్వానికి రూ.1,25లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుంటే రూ.90వేలకోట్లు జీతాలకే సరిపోతుం దన్నారు. దీంతో పాటు ఏటా ఇంక్రిమెంట్లు, స్కేళ్ళ పెంపు ద్వారా ఏటా రూ.8వేల కోట్లు అదనంగా భారం పడుతుందన్నారు. సీపీఎస్ రద్దు విషయంలో ఇచ్చిన వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి సానుకూలత్తో ఉందన్నారు. ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని బొప్పరాజు అన్నారని తాము భావించడం లేదన్నారు. మంత్రుల కమిటీ నిర్వహించిన చర్చల తరువాత బొప్పరాజు సంతృప్తిని వ్యక్తం చేసారన్నారు, ఆయన మళ్ళీ ఎందుకు ఉద్యమాన్ని కొనసాగి స్తున్నారో అర్థం కావడం లేదన్నారు. మంత్రుల కమిటీలో చర్చించిన అన్ని అంశాలను ప్రభు త్వం అమలు చేసే విషయమై ప్రభుత్వం ఆలో చన చేస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15 నాటికి ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమచేసే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోన్నట్లు కీలక సమాచారం!

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 372868
2nd Prize Rs.7000/- 68858
3rd Prize Rs.3500/-
00875 36141 51313 52195 59255
70502 81466 85447 86659 87629
4th Prize Rs.200/-
0307 2445 2777 3556 3692 6875 8618
9100 9295 9880
5th Prize Rs.100/-
1229 2094 2609 5225 5492 7056 7636
8432 9118 9271
6th Prize Rs.50/-
0150 1693 3498 4883 7095 8179 9303
0303 1970 3528 5002 7194 8325 9353
0316 1981 3661 5431 7266 8422 9382
0322 2018 3721 5565 7380 8476 9398
0385 2369 3832 5670 7424 8621 9482
0624 2450 3942 5750 7566 8709 9580
0809 2461 3980 5753 7601 8726 9749
1024 2627 3997 5762 7633 8804 9752
1111 2781 4073 5844 7666 8818 9870
1124 2799 4171 6282 7757 9039 9907
1275 2874 4189 6754 7859 9087
1302 2885 4252 6835 7878 9163
1360 3262 4321 6926 7912 9242
1429 3324 4479 7066 7920 9285
1538 3389 4841 7091 7980 9301

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 824394
2nd Prize Rs.7000/- 14480
3rd Prize Rs.3500/-
03965 20292 24811 41075 47923
57272 57758 68267 69405 97012
4th Prize Rs.200/-
1135 2362 2470 2961 3214 4075 4990
6510 6891 8142
5th Prize Rs.100/-
1172 1328 2955 6884 7729 8172 8206
8563 8935 9923
6th Prize Rs.50/-
0131 0994 2007 3600 5323 7351 9243
0134 1070 2101 3796 5361 7455 9384
0148 1074 2109 3861 5437 7515 9487
0462 1116 2215 4100 5449 7551 9603
0541 1148 2490 4188 5533 7597 9658
0555 1253 2579 4192 5625 7689 9659
0611 1376 2858 4259 5888 7720 9674
0624 1377 2907 4334 6257 7814 9708
0656 1584 2991 4442 6287 7877 9757
0704 1593 3199 4542 6325 7981 9930
0711 1650 3261 4613 6434 8521
0753 1870 3282 4656 6527 8887
0790 1877 3344 4724 6640 8889
0815 1969 3433 4826 6692 8919
0868 2003 3482 5129 6896 9022

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 636375
2nd Prize Rs.7000/- 75512
3rd Prize Rs.3500/-
16313 28677 46455 50525 56475
56491 65590 80919 90247 92720
4th Prize Rs.200/-
1264 1572 2885 3354 5595 5609 6193
6787 7204 8914
5th Prize Rs.100/-
0488 1126 2573 2640 2647 2744 6679
6825 6852 8711
6th Prize Rs.50/-
0111 1029 3113 4793 6091 6957 9006
0134 1125 3277 4889 6195 7009 9054
0368 1191 3317 5017 6244 7075 9149
0372 1316 3375 5182 6302 7306 9299
0438 1624 3384 5354 6321 7367 9353
0450 1892 3447 5411 6366 7561 9374
0513 1974 3739 5414 6382 7828 9605
0551 2078 3923 5505 6403 7889 9608
0694 2342 3957 5730 6421 7971 9740
0710 2386 4159 5756 6459 7980 9826
0720 2407 4204 5849 6610 8181
0876 2613 4250 5857 6659 8287
0935 2803 4338 6009 6749 8341
0983 3014 4606 6047 6837 8713
1026 3107 4692 6071 6930 8909

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 268421
2nd Prize Rs.7000/- 96747
3rd Prize Rs.3500/-
03549 22733 23492 46645 69699
72496 78061 84092 85062 86002
4th Prize Rs.200/-
0031 1623 2284 2680 3114 5335 7183
7890 9143 9686
5th Prize Rs.100/-
0719 0887 2473 3109 3234 4712 6914
7236 7476 8797
6th Prize Rs.50/-
0233 2089 3034 4615 5935 7559 9098
0364 2130 3065 4651 5970 7574 9184
0456 2354 3506 4707 6060 7685 9427
0621 2374 3648 4730 6426 7731 9433
0868 2382 3693 4733 6532 7752 9434
0934 2417 3737 4849 6544 7759 9752
1124 2429 3824 4904 6682 7788 9817
1409 2521 3852 5205 6886 7925 9886
1520 2534 3932 5271 6984 8105 9888
1593 2606 4015 5275 7052 8296 9997
1612 2681 4117 5379 7189 8668
1851 2740 4129 5439 7227 8694
1883 2841 4144 5600 7326 8928
1950 2853 4398 5628 7373 8994
2054 2985 4606 5689 7383 9053

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 156537
2nd Prize Rs.7000/- 60821
3rd Prize Rs.3500/-
11291 16066 24133 26607 29693
48700 53259 64509 89529 95054
4th Prize Rs.200/-
0030 0569 1285 1325 2285 4767 5396
6884 8092 9002
5th Prize Rs.100/-
0818 1662 1998 4128 5319 5674 6465
8597 8994 9271
6th Prize Rs.50/-
0074 1528 3511 4621 5787 7626 8771
0155 1583 3523 4639 5964 7675 8975
0336 1814 3537 4671 6057 7807 9122
0421 1906 3590 4743 6170 7850 9370
0611 1940 3685 4814 6211 7900 9462
0612 1949 3757 4824 6300 8019 9538
0709 2290 3777 4901 6438 8051 9592
0779 2559 3920 5047 6476 8123 9663
1010 2779 3921 5083 6512 8176 9769
1152 2807 3936 5220 6707 8297 9948
1159 3120 4158 5387 7051 8298
1254 3297 4366 5722 7215 8474
1264 3318 4440 5730 7371 8555
1301 3421 4447 5731 7427 8561
1445 3461 4611 5747 7573 8768

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 217659
2nd Prize Rs.7000/- 21919
3rd Prize Rs.3500/-
02727 17293 46030 53788 71565
74340 75171 83034 84101 97379
4th Prize Rs.200/-
0490 0636 4247 4769 5523 5767 6033
6102 6132 9258
5th Prize Rs.100/-
0619 4464 4524 4730 5881 6195 6269
7543 7923 9656
6th Prize Rs.50/-
0007 1266 3051 4369 5509 6810 8708
0249 1284 3064 4383 5638 6815 8901
0308 1320 3095 4393 5650 6826 9017
0589 1473 3111 4433 5666 7109 9090
0777 1593 3230 4448 5811 7172 9245
0934 1596 3314 4499 5844 7250 9625
0943 2147 3548 4506 5952 7328 9742
0972 2443 3652 4606 5989 7374 9834
0981 2614 3832 4852 6010 7386 9865
0983 2658 3833 4922 6048 7504 9928
1025 2704 4102 4945 6098 7567
1100 2814 4228 5059 6442 7897
1144 2887 4250 5309 6682 8197
1165 2905 4258 5349 6693 8526
1193 2934 4316 5396 6732 8675

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 664698
2nd Prize Rs.7000/- 77989
3rd Prize Rs.3500/-
00567 07201 25237 29559 35121
67622 68527 87644 88315 98373
4th Prize Rs.200/-
1394 1459 3293 3397 5535 6712 7056
8489 9323 9818
5th Prize Rs.100/-
0500 1286 1813 2964 3331 4125 6344
8214 9246 9685
6th Prize Rs.50/-
0219 1577 2942 4257 5809 7663 9367
0345 1643 3004 4388 6015 7683 9373
0383 1788 3061 4411 6035 7796 9440
0570 1833 3197 4454 6113 7869 9445
0587 1931 3264 4566 6302 7880 9462
0616 1935 3314 4597 6608 7882 9467
0725 2007 3415 4602 6745 8174 9572
1009 2021 3418 4643 6925 8380 9912
1116 2268 3521 4712 7048 8918 9927
1156 2294 3551 4849 7162 8943 9998
1190 2363 3598 5093 7194 8996
1210 2397 3812 5341 7264 9109
1490 2483 3815 5359 7359 9123
1503 2494 3945 5523 7362 9167
1550 2820 4083 5707 7524 9346

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 751529
2nd Prize Rs.7000/- 19996
3rd Prize Rs.3500/-
01363 17188 39642 54963 60020
63242 65364 75976 78353 98395
4th Prize Rs.200/-
0961 1152 4065 4069 5093 5565 5911
6125 6854 7254
5th Prize Rs.100/-
0535 3702 5903 6076 6881 7169 7458
7865 8466 9907
6th Prize Rs.50/-
0220 1759 2412 4449 5758 7223 8615
0247 1793 2480 4483 5946 7244 8817
0367 1840 2497 4513 6054 7270 8840
0371 1842 2605 4534 6209 7344 9118
0424 1874 2654 4545 6397 7418 9154
0468 1921 2871 4654 6414 7612 9714
0579 1939 2919 4674 6479 7631 9725
0913 2001 3236 4750 6485 7744 9754
0992 2024 3521 4793 6493 8155 9931
1026 2035 3531 5015 6622 8212 9991
1141 2042 3831 5022 6626 8272
1357 2180 3927 5509 6682 8401
1579 2183 3956 5540 6937 8462
1603 2187 4326 5564 7055 8478
1624 2315 4358 5736 7140 8602

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 435733
2nd Prize Rs.7000/- 25131
3rd Prize Rs.3500/-
07041 15302 20154 31360 44340
46617 58179 69467 73913 90474
4th Prize Rs.200/-
0243 2717 3314 4448 4891 5586 6702
6893 7967 8593
5th Prize Rs.100/-
0248 0327 1643 1938 2368 2894 3267
5926 7597 8429
6th Prize Rs.50/-
0401 2054 3095 4728 6288 7804 9469
0482 2115 3236 4795 6291 7885 9594
0512 2244 3259 4881 6310 7928 9607
0626 2292 3435 4938 6440 8036 9614
0913 2411 3474 5021 6524 8161 9636
0921 2433 3524 5496 6613 8279 9691
1143 2548 3562 5585 6915 8350 9738
1438 2579 3649 5589 6953 8384 9840
1441 2590 3774 5628 7061 8469 9864
1515 2621 3939 5642 7101 8548 9874
1719 2765 4075 5700 7316 8659
1737 2776 4313 5701 7508 8662
1744 2873 4352 6112 7672 9160
1857 2904 4353 6123 7682 9301
1933 3057 4649 6142 7726 9436

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 883822
2nd Prize Rs.7000/- 62242
3rd Prize Rs.3500/-
13753 13777 32074 39151 39431
53954 67810 68454 69396 95129
4th Prize Rs.200/-
0951 2232 2959 3674 3751 3870 4846
8872 9183 9238
5th Prize Rs.100/-
0821 1118 4179 4232 4356 4612 5593
8650 9240 9357
6th Prize Rs.50/-
0034 0989 2378 3655 5734 7551 9162
0037 1112 2383 3717 5966 7617 9166
0074 1165 2482 3879 5970 7680 9327
0324 1249 2602 4015 6037 7729 9406
0349 1364 2721 4022 6096 7792 9488
0572 1380 2871 4367 6189 7794 9608
0625 1512 2933 4399 6259 7865 9659
0706 1696 2981 4454 6483 7879 9738
0720 1735 2990 4557 6486 7946 9835
0782 2010 3038 4561 6829 8317 9918
0838 2021 3055 4599 6881 8439
0854 2032 3074 4702 6903 8525
0864 2092 3446 4896 7106 8541
0877 2133 3515 5315 7293 8792
0986 2320 3560 5608 7437 9138

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 742300
2nd Prize Rs.7000/- 86385
3rd Prize Rs.3500/-
18549 29383 29848 31652 42743
53429 53563 64733 75829 97515
4th Prize Rs.200/-
0449 0829 1523 2296 4215 5837 6826
8375 9602 9773
5th Prize Rs.100/-
0767 1142 1582 1889 2940 5360 7047
7309 8025 9269
6th Prize Rs.50/-
0017 1093 2835 5066 6755 8222 9320
0061 1104 2843 5070 6833 8271 9423
0154 1261 3142 5266 6839 8421 9619
0209 1438 3249 5428 6876 8577 9640
0212 1469 3598 5437 7169 8887 9706
0242 1520 3751 5441 7238 8991 9719
0299 1597 3874 5489 7269 9010 9803
0321 1665 3932 5658 7270 9083 9852
0397 1815 3975 5692 7366 9170 9871
0602 1836 3981 5771 7370 9189 9945
0604 2302 4022 6092 7408 9216
0714 2421 4114 6228 7585 9227
0891 2470 4405 6309 7710 9257
0913 2624 4950 6445 7812 9305
0966 2657 5048 6497 7911 9307

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 241975
2nd Prize Rs.7000/- 63849
3rd Prize Rs.3500/-
17588 28592 39745 41371 52132
63275 74330 84479 96363 96820
4th Prize Rs.200/-
0665 1263 2054 4640 4941 5338 5717
5765 8395 9905
5th Prize Rs.100/-
0662 2618 3129 4342 4682 4992 5149
5474 5979 9299
6th Prize Rs.50/-
0049 1522 3072 4184 6067 7575 9490
0117 1625 3087 4417 6165 7674 9585
0252 1732 3201 4454 6312 7959 9629
0281 2008 3214 4606 6427 8110 9666
0321 2056 3323 4722 6455 8227 9746
0528 2071 3500 4772 6575 8473 9808
0539 2181 3533 4977 6607 8517 9815
0743 2213 3544 4986 6654 8761 9856
0764 2324 3699 5113 6899 8835 9951
0854 2498 3772 5137 7059 9085 9965
0874 2640 3781 5189 7255 9175
1130 2700 3798 5223 7360 9238
1258 2791 3812 5890 7416 9366
1291 2868 3897 5986 7519 9385
1494 3065 4047 6028 7554 9457

# ఢిల్లీలో కవిత విచారణ

≫ ఈడీ అధికారులు వీడియో తీశారని తెలిసింది. కవితనను అక్రమ నగదు రవాణా నిరోధక చట్టం సెక్షన్ 50 కింద పలు అం శాలపై దీంతో పాటు సెల్‌ఫోన్‌ల ధ్వంసంపైనా విచారించారని తెలిసింది. ఈడీ జాయింట్ డైరక్టర్ నేతృత్వంలో మహిళా అధికారి సమక్షంలో ఈ విచారణ సాగింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత ఈడీ రెండవ విచారణ ముగిసింది. గత డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో ఏడు గంటల పాటు సా గిన ఈడీ విచారణ శనివారం నాడు రెండవ దఫా విచారణ ఢిల్లీలోని ఈడీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. తన విచారణను రెండసారి కూడా ఇంట్లో నిర్వహించాల ని, అలా కుదరకుంటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేబట్టాలని కవిత కోరగా అందుకు ఈడీ అధికారులు తిరస్కరించడం తెలిసిందే. మొదట ఈ విచారణ ఈ నెల తొ మ్మిదవ తేదీనే జరగాల్సి వుండగా కవిత విజ్ఞప్తి మేరకు 11వ తేదీకి మారింది. కాగా ఈడీ విచారణ కోసం శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఢిల్లీలోని కెసి ఆర్ ఇంటి నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి ఆమె చేరుకున్నారు. కవిత వెంట ఆమె భర్త అనిల్‌తో పాటు న్యాయవాదులు రాగా వారిని అధికారులు బ యటే నిలిపి వేసి, కవితను ఒక్కరినే కార్యాలయంలో అనుమతించారు. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ సాయంత్రం నాలుగు గంటలకు భోజన విరామం ఇచ్చారు. తిరిగి సాయంత్రం ఐదు గంటలకు మొదలై రాత్రి రాత్రి ఎనిమిది గంటల పాటు సాగింది. మధ్యన ఒకసారి కొద్దిసేపు టీ బ్రేక్ ఇచ్చారు. కాగా కవిత విచారణ ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగా సాగిందని తెలిసింది. ఈ స్కాంలో మొదటి నుంచి ఏం జరి గిందనే విషయాలను వీరిద్దరు ఈడీతో పాటు సిబిఐ అధికారులు వెలుగులోకి తెచ్చిన వివరాల ఆధారంగా ఈడీ కవితను ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. ఇదే సమయం లో లిక్కర్ స్కాంకు సంబంధించి హైదరాబాద్‌లో జరిగిన సమావేశాల గురించి కవితను ప్రశ్నించినట్లు తెలిసింది.

# కిరణ్‌కుమార్ బిజెపిలోకి?

≫ నిరాహారదీక్ష రాష్ట్రంలో అనుహ్యా పరిస్దితులు దారి తీసింది. అప్పటి కేంద్రమంత్రి చిదంబరం తెలంగాణా అనుకూల ప్రకటన చేసారు. ఈ క్రమంలో ఏపీలో సమైక్యాంధ్ర ఉద్యమం ఆరంభమైంది. అధికారంలో ఉండి సీఎం కిరణ్ ఈ ఉద్యమాన్ని పరోక్షంగా ప్రోత్స హించారనే అబియోగాలు ఉన్నాయి. ఈ పరిణామాలకు ముందు జగన్‌కు అనుకూల రీతిలో కొందరు ఎంఎల్ఏలు వైకాంగ్రెస్‌లో చేరడం జరిగిపోయింది. మైనార్టీలో పడ్డ కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వానికి చిరంజీవి అండగా నిలిచారు. ప్రజా రాజ్యాన్ని కాంగ్రెస్‌లో కలిపారు. ఈ అనుసరణలో జరిగిన ఉప ఎన్నికల్లో నర్సాపురం వంటి నియోజకవర్గాల్లో తప్పించి తిరుపతితో కలుపుకుని పలు చోట్ల వైకాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. ఈ క్రమంలో చంద్రబాబు పాదయాత్ర ప్రారంభించారు. జగన్ ఓదార్పు యాత్ర నిర్వాహణ పరిణామాలో సీబీఐ కేసుల్లో జైలు పాలయ్యారు. ఈ పరిస్దితుల్లో కిరణ్‌కుమార్‌రెడ్డి స్దానిక సంస్దల ఎన్నికలను ప్రకటించారు. ఇవి కాంగ్రెస్ కన్నా వైఎస్సార్ కాంగ్రెస్‌కు, టీడీపీకి ఈ ఫలితాలు అనుకూలించాయి. ఈ క్రమంలో కేంద్రం పార్లమెంటులో తలుపులు మూసి తెలంగాణాను ఏపీ నుంచి విడదీయడంలో విజయం సాధించింది. అనంతర పరిణామాల్లో సీఎం పదవిని వదులుకున్న కిరణ్‌కుమార్ జైసమైక్యాంధ్ర పార్టీని పెట్టి తెలంగాణ లేని ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర భంగపాటుకు గురయ్యారు. ఆ అనంతర పరిణామాల్లో దాదాపు ఆరేడేళ్ళు రాజకీయాలకు దూరంగా వున్న ఆయన తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీలో ఆయన క్రియాశీలకంగా పనిచేయలేదు. కాంగ్రెస్ ఆయన సేవలను వినియోగించుకోలేదు. ఈ క్రమంలో కిరణ్‌కుమార్ రెడ్డి టీడీపీలో చేరతారనే వార్తలు వచ్చినా. ఇప్పుడు ఆయన బిజెపిలో చేరుతున్నట్లు గట్టి సమాచారం. ఆయన ఢిల్లీ వెళ్ళి బిజెపిలో చేరతారని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇది రెండు, మూడు రోజుల్లో జరిగే అవకాశం ఉందంటున్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డికి బిజెపి జాతీయ స్దాయిలో పదవిని ఇచ్చి ఏపీ, తెలంగాణా బాధ్యతలు అప్పగిస్తుం దంటున్నారు. కీలకంగా కిరణ్ కుమార్‌శ్రీ రెడ్డి చిత్తూరు జిల్లాకు చెందినా ఆయన పుట్టి పెరిగింది. హైదరాబాద్ అయినందున అక్కడి ఓటర్లును ప్రభావితం చేస్తారని బిజెపి అధిష్టానం భావిస్తుందని చెబుతున్నారు. తెలంగాణ ద్రోహిగా కిరణ్‌కుమార్ రెడ్డి ఆ రాష్ట్ర ప్రజలకు భావిస్తున్నందున అధిష్టానం ఆయనను ఏపీకే వాడుకుంటుందని మరో కథనం.



శనివారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన ప్రధాని మోడీ

# వైఎస్సార్సీ ప్రయోగం ఫలిస్తుందా?

≫ దీంతోపాటు వివిధ సంస్థల్లో పని చేసే వైసిపి సానుభూతిపరుల, పార్టీ క్యాడరు కూడా ఎ న్నికల్లో తమకు అనుకూలంగా చెబుతున్నారు. నయాన భయాన పద్ధతుల్లో ఎక్కువ ప్రైవేట్ స్కూల్ టీచర్లను కూడా ఓటర్లుగా చేర్పించారని ఆరోపణలు బలంగా లేకపోలేదు. ఉదాహరణకు ఒక్క పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాల్లో మొత్తం 28,148 ఓటర్లు ఉంటే అందులో ప్రవేట్ స్కూల్ టీచర్లు దాదాపు 11వేల మంది ఉన్నారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లు, ఉపాధ్యాయ టీచర్లతోపాటు పట్టభద్రుల ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్నందున రెండు ఎన్నికల్లో వారు తమకు అనుకూలంగా ఓట్లు వేసే అవకాశం ఉందని వైసిపి అంచనాలు వేసి చెబుతున్నారు. అయితే ఇల్లు అలికితేనే పండగ కాదు అన్న రీతిలో ఉపాధ్యా, ఉద్యోగ వర్గాలు వైసిపి ప్రభుత్వం తీరు పట్ల అసంతృప్తితో ఉన్నారని, ఈ ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపిస్తుందని విపక్ష పార్టీల వర్గీయులు వాదిస్తున్నారు. ముఖ హాజరు ప్రవేశ పెట్టడం, నెలనెల ఒకటవ తేదినే జీతాలు రాకపోవడం, ప్రభుత్వ నుంచి రావాల్సిన సదుపాయాలు సరిగ్గాఅందక పోవడం, కక్షసాధింపు చర్యలకు దిగటం లాంటి కారణాలవల్ల ఉపాధ్యాయ, ఉద్యోగ లోకం ఈఎన్నికల్లో తమకు అనుకూలంగా ఓట్లు వేస్తారని టిడిపి, వామపక్ష పార్టీల ముఖ్యులు చెబుతున్నారు. ఏదిఏమైనా మండలిఎన్నికలను అధికార, ప్రతిపక్షపార్టీలుప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని చెప్పవచ్చు.

**ఐక్య కూటమి ప్రయత్నాలకు గండి :** ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య కూటమి ఏర్పాటు దిశగా పావులు కదిపారు. ఐక్య కూటమి ఏర్పాటు అయ్యేందుకు ప్రతిపక్ష నేత, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో సిపిఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ తదితర పిడిఎఫ్, ఉపాధ్యాయ సంఘ నేతలు జరిపారు. ఈ చర్చల ద్వారా ఫలితాలు పూర్తి స్థాయిలో రాలేదని అభిప్రాయం ఉంది. ఐక్య కూటమి ఏర్పాటు ప్రయత్నాలు కొంత సక్సస్ అయినా కూటమి ప్రయత్నాలు అసంతృప్తిగా ముగిశాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఐక్య కూటమి ప్రయత్నాలు రెండు, మూడు నెలలు ముందుగానే జరిగి ఉంటే కింది స్థాయిలో ప్రచారం చేసుకునేందుకు అవకాశాలు మెండగా ఉండేవని అభిప్రాయం కూడా ఉంది. టిడిపి, వామపక్ష నేతలు చర్చల ద్వారా గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో టిడిపి, పిడిఎఫ్ నేతలు ఇచ్చిపుచ్చుకునే రీతిలో నిర్ణయానికి వచ్చారు. అంటే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును తమ అభ్యర్థికి వేసుకుని రెండవ ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి వేయాలని, అలాగే పిడిఎఫ్ మద్దతు దారులుమొదటి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి వేసుకుని రెండో ఓటును టిడిపికి వేసే విధంగా నిర్ణయానికి వచ్చారు. ఈ ప్రతిపాధన బహిరంగంగా ఇటీవల ప్రకటించారు. ఇంత వరకు భాగానే ఉంది. గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరిగే మూడు స్తానాల్లో పిడిఎఫ్, ఎపిటిఎఫ్ (257) మద్దతు దారుల మధ్య ప్రతి స్తంభన ఉందని, తాజా పరిణామాల వల్ల టిడిపి వారు ఏపిటిఎఫ్ వారికి ఓట్లువేసే ఛాన్స్ లేదని, ఏపిటిఎఫ్ వారు పిడిఎఫ్ వారికి ఓట్లు వేసే ఛాన్స్ లేదని ఉపాధ్యాయ సంఘాల ముఖ్యులు చెబుతున్నారు. ఐక్య కూటమి ఏర్పాటులో ఇక్కడే గ్యాప్ కనిపిస్తున్నట్లు అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో టిడిపి ప్రత్యేకంగా ఎపిటిఎఫ్ (257) సంఘం అభ్యర్థులకు మద్దతు ఇచ్చినందున ఏపిటిఎఫ్ మద్దతు దారులు టిడిపి అభ్యర్థికి ఓటు వేసే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చర్చల ద్వారా టిడిపి లాభ పడిందని అభిప్రాయం కూడా ఉంది. ఒక్క పశ్చిమ రామయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానం లోనే ఏపిటిఎప్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు టిడిపికి మద్దతుగా పని చేసేందుకు విభేదిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే ఎన్నికల బరిలో దిగితే ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడి ఎన్నికల కురుక్షేత్రంలో నిలిచాయి. ఈ సమీకరణలు పొత్తులు క్రింది స్థాయిలో ఏ మేరకు పని చేస్తాయో వేచి చూడాల్సిందే.

# వలంటీర్లతో అధికారిక విధులు నిర్వహింపచేయడమేమిటి?: హైకోర్టు అసహనం

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** వాలంటీర్ల విధుల విషయంలో ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసింది. వాలంటీర్ల విధుల విషయంలో తాము అడిగిన వివరాలను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) సీఈవో ఇంతియాజ్ ఎందుకు కోర్టు ముందుంచలేదని, ఇది నిర్లక్ష్యమా? అని కోర్టు ప్రశ్నించింది. ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను మెరుగైన అఫిడవిట్‌లో వేయాలని హైకోర్టు ఆదేశించింది. సామాజిక సేవ కోసం నియమించుకున్న స్వచ్ఛంద కార్యకర్తలు( వాలంటీర్ల)ద్వారా సం క్షేమ పథకాల లబ్దిదారుల వివరాలు ఏ విధంగా సేకరిస్తారని కోర్టు ప్రశ్నించింది. అందుకు ఏ చట్ట నిబంధనలను అనుమతిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలని కోర్టు కోరింది. వాలంటీర్లుకు .జవాబుదారీ తనం ఎక్కడ ఉంటుందని పునరుద్ఘాటించింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు కేసును విచారించిన జస్టిస్ బట్టు దేవానంద్ ఆదేశించారు. గుంటూరు జిల్లా పెదకూరపాడుకు చెందిన వసంత లక్ష్మి, మరో 26 మంది గ్రామస్తులు గ్రామ వాలంటీర్లు తమను తాము పొం దుతున్న సం క్షేమ పథకానికి అనర్హులను చేసారని ఆరోపించారు. ఆమేరకువారు హైకోర్టును ఆశ్రయించారు.

## వారం - వర్జ్యం

12-3-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
పంచమి రా.07-23; విశాఖ తె.06-07
వర్జ్యం ఉ.11-52 ల 01-27
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సమస్యలు పరిష్కారం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగులకు పనివత్తిడి.

**మిథునం:** మనస్పర్థలకు అవకాశాలున్నాయి, సంయమనం పాటించండి.

**కర్కాటకం:** వృథా కాలక్షేపం చేస్తారు. మానసిక ఆందోళనకు లోనవుతారు.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిక మిస్తారు. వృధా కాలక్షేపం చేస్తారు.

**కన్య:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**తుల:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. మనోధైర్యంతో ముఖ్యమైన నిర్ణయం అమలు.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

**మకరం:** వాహన యోగం. స్త్రీలకు అనారోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** చోరభయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**మీనం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 22న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం

### 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం తెలుగు నూతన "శోభకృత్ నామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 20,21 వతేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

**బంగారు వాకిలిలో ఆస్థానం:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో 22వతేదీ బుధవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారికి ,విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.



## శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గంగారామ్

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గంగారామ్ దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి



**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తెలంగాణారాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి కెఎస్ శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన ఇష్ట దైవమ్ వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విజయవాడ.మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు పూర్తయ్యాయి.ఇంటర్మీడియట్ బోర్డు ఈ విషయాన్ని వెల్లడించింది.మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగుతాయని బోర్డు వివరించింది.ఆ మేరకు



ప్రకటన విడుదల చేసింది.పరీక్షా సమయాలను క్రమం తప్పకుండా పాటించాలని కోరింది.పరీక్షా గదిలో విద్యార్ధులను అనుమతించేందుకు కొద్ది గా ముందుగానే ఆయా కేంద్రాలకు చేరుకోవాలని సూచించింది. హాల్‌టిక్కెట్లు,పెన్నులు,ఇతర అవసరతను అనుసరించి స్టేషనరీని వెంట తెచ్చుకోవాలని సూచించింది.ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్ష జరుగుతుందని ఇంటర్‌బోర్డు అధికారులు తెలిపారు.ప్రిన్సిపాల్ లాగిన్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందాలని ఇంటర్ బోర్డు స్పష్టంచేసింది. ఇంటర్‌పరీక్షల సమస్యలపై ట్రోల్‌ఫ్రీ నంబరు 18004257635 ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 1,489 కేంద్రాల్లో 10,03,990 మంది విద్యార్ధులు పరీక్షలు రాయనున్నారని ఇంటర్‌బోర్డు పేర్కొంది. ప్రతి పరీక్షా కేంద్రంలో మంచినీరుతో పాటుగా,ఆరోగ్య కార్యకర్తలను, పోలీసులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

# బిసిలకు జనసేన అండగా ఉంటుంది

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్

### 14న పార్టీ ఆవిర్భావ సదస్సుకు సన్నాహాలు



**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల రాజ్యాధికారం కోసం ఒకరిని అర్థించాల్సిన అవసరం లేదని జెఎస్పీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.బీసీలు సంఘటితంగా రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. జనసేన రాష్ట్ర కార్యాలయంలో బీసీ సదస్సులో మాట్లాడారు.బీసీ సమస్యలపై అన్ని రాజకీయ పక్షాలు స్పందించాలన్నారు.బీజేపీ ఏపీకి వస్తే జనసేన ఆహ్వానించిందన్నారు.ఆ పార్టీతో భావసారుప్యత ఏర్పడితే కలిసి పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో 26 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించడంపై భారతీయ రాష్ట్ర సమితి స్పందించాలని కోరుతున్నామన్నారు. జరిగిన అన్యాయంపై బీసీలకు బీజేపీ వివరణ ఇవ్వాలన్నారు.బీసీ కులాలను తొలగించే విషయంలో అధికార వైకాపా పార్టీ,ప్రతిపక్షం ,తెలుగుదేశం పార్టీ స్పందించాలన్నారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు మోసగిస్తున్నారన్నారు.అధికార పార్టీ బీసీలకు నాలుగేళ్లలో ఏమీ చేసిందో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ కులాలు కలిస్తే రాజ్యాధికారం ఇంకేవరికి దక్కదన్నారు.ఇన్నేళ్ళుగా బీసీల సమైక్యత ఎందుకు సాధ్యం కాలేదో అర్థం కావట్లేదన్నారు.గతంలో 93 ఉన్న బీసీ కులాలు ఇప్పుడు 140కి ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు.బీసీలకు ఏ పార్టీ అండగా ఉన్నా లేకపోయినా జనసేన పార్టీ స్పందించాలన్నారు.చట్ట సభల్లో సంఖ్యా బలం లేని బీసీలకు ఏం చేయగలం అనే దానిపై ఆలోచిస్తామన్నారు. మీ ఓట్లే మీకు పదవు అని బీసీలను హెచ్చరిస్తున్నారు.బీసీ అభ్యర్థిని నిలబెట్టినప్పుడు అందరు ఏకతాటిపై రావాలన్నారు.నన్ను ఒక కులానికి పరిమిత చేసి బీసీ నాయకులతో తిట్టిస్తున్నారు.నన్ను బీసీలతో తిట్టిస్తే రెండు వర్గాల వారు గ్రామ స్థాయిలో ఘర్షణకు దిగుతారు. నేను ఒక కులానికి మాత్రమే నాయకుడిని కాదన్నారు. ప్రజలందరికి నాయకుడిని అనుకుంటున్నా అన్నారు.14వ తేదిన మచిలీపట్టణంలో బీసీ ఆవిర్భావ సభ నేపథ్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన కీలక సన్నాహాలు చేస్తున్నారు.13వ తేదిన కాపు సామాజికవర్గ సంఘాలల్లో ఆయన అనుకూలంలో వ్యవహారించే చేగొండి హరిరామయ్యతో చర్చిస్తారు. ఆ తరువాత ఆయన వారాహి వాహనంలో బందరులో జరిగే ఆవిర్భావ సదస్సుకు వెళ్తారు. బీసీ కులాలు ఎవ్వరిని ప్రాదేయపడకూడదన్నారు. అర్ధ రూపాయికి ఆశపడితే దేహీ అనాల్సి వస్తుందన్నారు.

# కాణిపాకంలో పోటెత్తిన భక్తుల రద్దీ

### పార్కింగ్ స్థలాల్లో వాహనాల కిటకిట

**కాణిపాకం, మార్చి 11 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. శనివారం సంకటహార చతుర్థి కావడంతో విఘ్ననాధుడైన గణనాధుని దర్శనార్థం భక్తులు అనూహ్యంగా తరలి వచ్చారు. దీనికి తోడు శనివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లతో పాటు



క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## బాధ్యతగల ఉపాధ్యాయులతో ఉత్తమ సమాజం ఆవిర్భవిస్తుంది

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 11, ప్రభాతవార్త :** ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అత్యంత కీలకమైన భూమికను వహించాల్సి వుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌ఏవి-ఎన్‌విజెఆర్ (శ్రీరాం అమ్మాణి) విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి సమావేశ మందిరంలో కళాశాల విద్యార్థు వీడ్కోలు (ఫేర్వెల్) వేడుక జరిగింది. ముఖ్యఅతిధిగా శ్రీరాం రాజగోపాల్, విశిష్ట



జగ్గయ్యపేట అన్నక్యాంటీన్‌లో భోజనాలు చేస్తున్న కార్మికులు, పేదలు, రోజువారీ కూలీలు.

అతిధిగా మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. సభలో రాజగోపాల్ మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయులతో ఉత్తమ సమాజం ఏర్పడుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ జీవితంలో



సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

రాణించాలంటే క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు నిరంతరం సమాజంలోని మార్పులు, మంచి-చెడులను గమనిస్తూ ఉండాలన్నారు. అమ్మాణి కళాశాలలో ఉపాధ్యాయుల బోధన స్ఫూర్తిదాయకంగా ఉంటుందని, తద్వారానే కళాశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని అభినందించారు. కాగా కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతో పాటు జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కరస్పాండెంట్, సెక్రటరీ పెనుగొండ రాజేష్, ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులుమాష్టరు), పి సుధీర్‌కుమార్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేటలో 250వ రోజూ కొనసాగిన అన్నక్యాంటీన్:** జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఏ, పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో శనివారం 250వ రోజు రాజగోపాల్ వితరణతో కార్మికులు, కూలీలు, పేద కుటుంబాలకు అన్నక్యాంటీన్‌లో భోజనాలు పంపిణీచేశారు. కార్యక్రమాన్ని పార్టీ నాయకులు శ్రీరాం ధనుంజయ, మైనేని రాధాకృష్ణ, గుంజ నర్సయ్య, షేక్ షరీఫ్ ప్రారంభించారు.

## ఎపి ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘ అధ్యక్షుడిగా ఎస్. శ్రీనివాసరావు

**విజయవాడ, మార్చి 11, ప్రభాత వార్త :** విజయవాడ రెవెన్యూ భవన్‌లో శనివారం ప్రభుత్వ సలహా ప్రకారం గత విభేదాలను విస్మరించి ఏపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘ ఎన్నికల ప్రక్రియ జరిగినది. గతంలో అధ్యక్షులుగా వున్న డిఎస్ కొండయ్య, సంసాని శ్రీనివాసరావులు సారధ్యం వహిస్తున్న అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు ఐక్యంగా ఉండాలని అంగీకరించి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆ తీర్మానం మేరకు కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టివి ఫణి పేర్రాజును ఎన్నికల అధికారిగా నియమించడమైనది. ఈ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష స్థానానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కాకినాడకు చెందిన సంసాని శ్రీనివాసరావు



ఏపి ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైనసంసాని శ్రీనివాసరావు'తో ఏపి జెఎసి చైర్మన్ బొప్పరాజు

పేరును మాజీ అధ్యక్షులు డిఎస్ కొండయ్య ప్రతిపాదిస్తూ నామినేషన్ సమర్పించగా, ఇతర నామినేషన్‌లు దాఖలు కానందున ఏకగ్రీవంగా సంసాని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఆ క్రమంలో ఏపి జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆయనను అభినందిస్తూ సంసాని శ్రీనివాసరావు ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కో-చైర్మన్‌గా ఉన్నారని, ఏకతాటిపై నిలబడి ఎన్నికలు నిర్వహించడం సంతోషకరమని, భవిష్యత్తులో డ్రైవర్ల సంఘం సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తామన్నారు. అనంతరు సంసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపి జెఏసి చైర్మన్ బొప్పరాజు సహకారంతో ప్రభుత్వ డ్రైవర్ల సమస్యలన్నీ చిత్తశుద్ధితో పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు. అలాగే ఏజిజెఏసి అమరావతి ఇచ్చిన ఉద్యమ కార్యాచరణలో మా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం పాల్గొని ఉద్యమ కార్యాచరణ ముందుండి నడిపిస్తామని వాగ్దానం చేశారు.

## అటవీ ప్రాంతంలోని సారా బట్టీపై దాడి

### 10 లీటర్ల నాటుసారాతోపాటు వ్యక్తి అరెస్టు

### 50 లీటర్ల బెల్లం ఊట, సామాగ్రి స్వాధీనం

**రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త:** శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామశివారుని నర్సీపట్నం వైపు వెళ్ళే రోడ్డు ప్రక్క రిజర్వు అటవీప్రాంతంలో సారా బట్టీపై రాజవొమ్మంగి ఎస్ఐ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారు. కొండపల్లి గ్రామానికి చెంది బట్టీనిర్వాహకుడు బీరబోయిన రాజానరేంద్రను పట్టుకుని అరెస్టుచేసి అధికారులు కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. 50 లీటర్ల బెల్లం ఊట, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ రమణ, సిబ్బంది విధులను నిర్వహించారు.

## పోలవరం ప్రాజెక్టుపై సిఎస్ సమీక్ష

**సచివాలయం, మార్చి 11, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టుపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై సిఎస్ సమీక్షించారు. ముఖ్యంగా డయాఫ్రమ్ వాల్ ఎంత మేర దెబ్బతిన్నది,దానిని ఎప్పటిలోగా పునర్నిర్మాణం చేయగలరు వంటి వివరాలను అధికారుల నుండి సిఎస్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఇప్పటి వరకు అమలు చేసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇంకా అమలు చేయాల్సిన ప్యాకేజీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలపై అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌ను మూడు మాసాల్లో పునర్నిర్మాణం చేయాలని కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వివరించారు. పోలవరం ప్రాజెక్టు ప్రగతి వివరాలను సిఎస్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శ్రీధర్, పోలవరం చీఫ్ ఇంజనీర్ సుధాకర్ బాబు, ఎస్‌ఇ నర్సింహమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్

## 20న ఛలో అసెంబ్లీ: సుంకర

**విజయవాడ(గవర్నర్‌పేట),మార్చి 11,ప్రభాతవార్త:** జిఓ నెంబరు.1ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిఓ నెం.1 రద్దు పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్లు సుంకర రాజేంద్రప్రసాద్,ముప్పాళ్ళ సుబ్బారావులు పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రజాస్వామ్య వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక జిఓ నెంబర్ ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిఓ ఒకటి రద్దు పోరాట ఐక్య వేదిక అనేక పోరాటాలు చేసిందన్నారు.అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం తన అప్రజాస్వామిక రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు స్వస్తి పలకలేదని, జిఓ ఒకటి రద్దు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మార్చి 15 లేదా 165 తేదీలలో ప్రతి జిల్లాలోనూ జిల్లా స్థాయి సమావేశాలు జరిపి జిఓ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేయాలని, అదే విధంగా మార్చి 20వ తేదీన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను,వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటం కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసాంఘాలు,పౌర హక్కుల సంఘాలు,న్యాయవాద సంఘాలు,దళిత సంఘాలు,యువజన విద్యార్థి,మహిళా కార్మిక కర్షక సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయికుమార్,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి పి.దుర్గాంబ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులకు మద్దతివ్వండి

### నటుడు మోహన్‌బాబును కలసిన సోమువీర్రాజు



**తిరుపతి,మార్చి 11ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు కోరారు. మోహన్ బాబును తిరుపతి బాలాజీకాలనీలోని ఆయన నివాసంలో శనివారం ఉదయం సోము వీర్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన శనివారం మోహన్‌బాబు ఇంటికి కలవడం చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఎన్ని కల్లో మీ మద్దతు మాపార్టీకి అవసరం అని కోరారు. ఇంటికి వచ్చిన సోము వీర్రాజును మోహన్‌బాబు స్వయంగా స్వాగతం పలికారు. చంద్రగిరి బిజెపి ఇన్‌ఛార్జి మేడసాని పురుషోత్తంనాయుడు కూడా ఉన్నారు.ఆ తరువాత ఇద్దరూ చర్చించుకున్న వెంటనే బిజెపి అధ్యక్షుడుకి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బిజెపిలోనికి ఎవరు వచ్చినా స్వాగతిస్తామని, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి బిజెపిలో చేరబోతున్నారనే వార్తలపై చాలా చురుకైన వ్యక్తి కిరణ్‌కుమార్‌రెడ్డి అని అన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి వెళుతున్న రష్యాదేశస్థులు

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో రష్యాదేశస్థులు

### 30వేల మంది భక్తులు దర్శనం

**శ్రీకాళహస్తి,మార్చి 11 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి విదేశాల నుంచి వస్తున్న భక్తుల తాకిడి పెరిగింది.ఈ నేపథ్యంలో శనివారం రష్యాదేశానికి చెందిన 18మంది భక్తులు వచ్చారు. వారు రెండు రోజుల పాటు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని దుకాణాలు, వీధుల్లో తిరుగుతూ ఆకర్షించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూల మూలకు తిరిగి ఇక్కడ రాతిస్తంబాలపై ఉన్న శిల్పకళను చూసి మురిసిపోయారు.ఇక స్వామి అమ్మవార్ల మూలవిరాట్టులను చూసి తరించారు.ఆలయ శిల్పకళ సంపదను గురించి ఆలయానికి వచ్చిన వారితో అడిగి తెలుసుకున్నారు.

**30వేల మంది భక్తులు దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శనివారం 30వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అధికారికంగా దేవస్తానం ప్రకటించింది. శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తులతో కిట కిట లాడింది. శుక్రవారం రాత్రి నుంచి పట్టణంలో భక్తుల జాతర ప్రారంభం అయ్యింది. పట్టణంలో శనివారం ఉదయం నుంచి లాడ్జిల్లో గదుల్లేక ఇబ్బంది పడ్డారు. ఇక ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి2781 రూ.750ల టిక్కెట్లు 1154, రూ.1500టిక్కెట్లు 312 మంది, రూ.2500ల టిక్కెట్లు 297, రూ5వేల టిక్కెట్లు 68 వెరసి 4612 మంది పూజలు జరిపించుకున్నట్లు సమాచారం. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 71, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 55 హోమాలు 10, మృత్యుంజయ హోమాలు 1 నిత్యకల్యాణాలు 4 జరిగాయి.

# అంచనాలకు మించి భక్తులు: బస సదుపాయాల్లేక తిప్పలు

## సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫలం

**శ్రీకాళహస్తి,మార్చి 11 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో అంచనాలకు మించి భక్తులకు వస్తున్నారు.వారికి బస సదుపాయం కల్పించటంలో అధికార యంత్రాంగం విఫలమౌతుంది. అయితే దేవస్థానం కు సంబంధించిన బస సదుపాయాల కల్పనలోనూ, సమాచారం ఇవ్వటంలో విఫలమౌతున్నారు. దాంతో వచ్చిన భక్తులు తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా చెన్నై నుంచి శనివారం తమ కార్యాలయాల పనులు ముగించుకొని భక్తులు ఆదివారం స్వామి అమ్మవార్ల సేవల్లో పాల్గొనటానికి పరుగులు తీస్తున్నారు.ఈ మేరకు తమిళనాడు ఆర్‌టిసి శుక్రవారం రాత్రి నుంచి కంటిన్యూగా బస్సులునడుపుతుంది. అయితేవచ్చిన వారికిసమాచారం అందించటంలోదేవస్థానంవిఫల మౌతుంది.

**కృష్ణారెడ్డి మండపంలో సెంట్రల్ రిసెప్షన్‌కు అభ్యంతరాలేమిటి?:** శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో ఇటు తిరుపతి, అటు నెల్లూరు, ఇంకోక వైపు చెన్నై మరోవైపు కర్నాటక నుంచి వచ్చే బస్సులు వెళ్లె బస్సులకు కృష్ణారెడ్డి మండపం కేంద్రం.సువిశాలమైన మండపం ఉంది. గతంలో ఇక్కడ దేవస్థానం సమాచార కేంద్రంతో పాటు



పట్టణంలోని సూపర్‌బజారు కూడలి వద్ద ఉన్న కృష్ణారెడ్డి మండపం

భద్రతా వలయంను ఏర్పాటు చేసారు.మరమ్మత్తుల పేరుతో అన్ని ఖాళీ చేయించారు. తరువాత తాళాలు తగిలించి పెట్టారు. ఇక్కడ దేవస్థానం సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేస్తే భక్తులకు ఎంతో సదుపాయంగా ఉంటుంది. కానీ ఎందుకో దేవస్థానం అధికారులు, పాలకులు ఆ దిశగా స్పందించటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే దేవస్థానంకు సంబంధించి నలుమూలల ఉన్న బస సదుపాయాలకు సంబంధించి ఇక్కడే బుక్ చేయవచ్చు. దేవస్థానంకు సుమారు 300 గదులు సత్రాల్లో ఉన్నాయి. కానీ అవి ఎక్కడ ఉన్నాయి? అనేది వినియోగదారులకు తెలియదు. దాంతో నాలుగుమాడావీధుల్లోని ప్రైవేటు లాడ్జిల్లో దిగుతున్నారు. వారంతంలో ఇక్కడ లాడ్జిల రేట్లు సామాన్యులకు అందుబాటులో ఉండటం లేదు.దేవస్థానం పట్టించుకోదు. పాలకులు స్పందించరు. భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక్కకు వచ్చే భక్తులకు ఓ వైపు బస సదుపాయం మరో వైపు ఆలయంలో దర్శనాలకు దళారుల ఇష్టారాజ్యంగా మారింది. మరో వైపు పూజలకు అవసరం లేని సామగ్రిని అందించి నిలువు దోపిడి చేస్తున్నారు. ఇలా భక్తిభావంతో శ్రీకాళహస్తికి వచ్చే భక్తులు నిరాదరణతో,నిర్లక్ష్యంతో దోపిడికి గురౌతున్నారు.

**పుణ్యక్షేత్రంలో పోలీసుల తీరు చర్చనీయాంశం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ఎంతో ప్రశాంతమైనది ఇక్కడ దౌర్జాన్యాలు, ఆగడాల్లేదు.అయితే శ్రీకాలహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు రాత్రి 12గంటల నుంచి ప్రారంభం అవుతారు. కానీ ఇక్కడి పోలీసులు రాత్రి 10గంటలకే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్ళను మూసివేయాలని హంగామా చేస్తున్నారు. అయితే సాక్షాత్తు శాసనసభ్యుడు రాత్రి 11 గంటల వరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను అనుమతించాలని సూచించినా ఆయన ఆదేశాలను పెడచెవిన పెట్టి రాత్రి 10గంటలకే పట్టణంలో ఏమైనా కర్ఫ్యూ విధించారా? అనే విధంగా తయారు చేస్తున్నారు. అయితే రాత్రి ఇక్కడ బస్సులు దిగిన యాత్రికులకు కనీసం తినటానికి తిండి దొరకటం లేదు. పసిబిడ్డలకు కనీసం పాలు దొరకటం లేదు.శాంతిభద్రతలు అంటూ పోలీసులు చిరువ్యాపారులపై ప్రదర్శిస్తున్న వైఖరితో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాంతి భద్రతల పరిరక్షణఅవసరమే కానీ పుణ్యక్షేత్రంలో దేవాలయం పరిసరాలను అయినా మినహాయింపు ఇవ్వాల్సి ఉంది. అయితే పట్టణానికి ఉన్నదే నాలుగు మాడావీధులు. మరి ఇక్కడే అంక్షలంటూ శాంతి భద్ర తలను ఏం పరిరక్షిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని వివిధప్రభుత్వ శాఖల్లోఖాళీగా ఉన్నప్రభుత్వ ఉద్యోగాల కోసం రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్లను జారీ చేయాలని వివిధ సంస్థలను కోరింది. రాష్ట్రంలో సుమారు 80వేల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే గ్రూప్-1 నోటిఫి కేషన్‌ను జారీచేసి అందుకు సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షనునిర్వహించి ఫలితాలను ప్రకటించింది. జూన్‌లో మెయిన్స్ పరీక్షలను నిర్వహించనుంది. అలాగే గ్రూప్-2, 3,4 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను సైతం టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది. ఇప్పటికే గ్రూప్-2,గ్రూప్-4 పరీక్షలకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. రాష్ట్రంలో సుమారు 9వేలకుపైగా ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్ జారీచేయగా గ్రూప్-4 ఉద్యోగాలకోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8.50లక్షలమంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.గ్రూప్-4 పరీక్షను జులై 1న నిర్వ హించాలని ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ తేదీలను ప్రకటించింది. ఇకపోతే 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీచేయగా అందుకోసం రాష్ట్రంలోని 5.26లక్షలమంది నిరుద్యోగులు దరఖాస్తుచేసుకున్నారు.వీరికిఆస్టు 28,29 తేదీల్లో పరీక్షలను నిర్వహించనున్నట్టు టీఎస్‌పీ ఎస్సీ ప్రకటించింది. ఇక గ్రూప్-3ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌నుకూడా జారీచేసిన విషయం తెలిసిందే.13వందలకు పైగాఉన్న గ్రూప్-3పోస్టుల కోసంసుమారు 4.46 లక్షలమంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-3 పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది టీఎస్‌పీఎస్సీ ఇంకా ప్రకటించలేదు.త్వరలోనే ఇందుకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్సీప్రకటించే అవకాశంఉంది. ఇవికాకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీలోల జూనియర్ లెక్చరర్ పోస్టులకు, డిగ్రీకాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (డిగ్రీ లెక్చరర్లు) పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను సైతం టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది.

# విద్యార్థులు, నిరుద్యోగులకు పరీక్షా కాలం..

**నాగమణీంద్ర పల్లాపు**

ఇటు తెలంగాణతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు వారి వార్షిక పరీక్షల కోసం సిద్ధమవుతుండగా.. నిరుద్యోగులు వివిధ నియామక పరీక్షల్లో పోటీపడటానికి పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. రెండు రాష్ట్రాల్లోనూ మార్చి, ఏప్రిల్‌లో విద్యారుతలకు వార్షిక పరీక్షలు ఉండగా మే, జూన్ నెలల్లో ఉన్నత విద్యలో చేరడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షలు ఉన్నాయి. ఇవి కాకుండా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లను జారీ చేయగా వాటి నియామక పరీక్షలు జూన్, జులై, ఆగస్టు నెలల్లో ఉన్నాయి. ఇలా మార్చి నుంచి ఆగస్టు వరకు ఇటు విద్యార్థులు,అటు నిరుద్యోగులు పుస్తకాలతో కుస్తీ పట్టనున్నారు. తెలంగాణ రాష్ట్రంతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో 9,51,022 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 4వరకు కొనసాగనున్నాయి. అలాగే ఏప్రిల్ 3నుంచి రాష్ట్రంలో ఎస్ఎస్సీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలకు సుమారు 5లక్షల మంది హాజరవుతున్నారు. వీరికి ఏప్రిల్ 3నుంచి 13 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. వీరి పరీక్షలు ముగియగానే 1వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు ఏప్రిల్ 12నుంచి 20 వరకు జరగనున్నాయి.వీటిలో సుమారు 56లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేఅవకాశం ఉంది. విద్యార్థులకు మార్చి, ఏప్రిల్‌లో వార్షిక పరీక్షలు ముగియనున్నాయి. వార్షిక పరీక్షలు ముగియగానే దేశంలోనూ అలాగే రాష్ట్రంలోనూ ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, పీజీ వంటి వివిధ ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్‌ఎంట్రన్స్ పరీక్షలు మే,జూన్ నెలల్లో జరగనున్నాయి. ఇంజినీరింగ్‌లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ఎగ్జామ్(జేఈఈ)-2023 మెయిన్ రెండవ సెషన్ పరీక్షలు ఏప్రిల్ 6నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఇవి కాకుండా రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సులతోపాటు వివిధ వృత్తివిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ఎగ్జామ్స్‌ను మే 7 నుంచి ప్రారం భించి జూన్ 10 వరకు నిర్వహించనున్నారు.రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించే ఎంసెట్-2023ని పరీక్షలను మే 7నుంచి 14 వరకు నిర్వహించనున్నారు.ఎంసెట్ పరీక్షకు సుమారు 2లక్షలమంది వరకుహాజరయ్యే అవకాశం ఉంది.బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను మే 18న నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్‌కు సుమారు 50వేల మంది వరకు దరఖాస్తు



చేసుకుంటున్నారు. అలాగే ఇంజినీరింగ్‌లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2023 పరీక్షను మే 20న నిర్వహిస్తారు.ఈ పరీక్షకు సుమారు 20 నుంచి 30వేలమంది వరకు దరఖాస్తు చేసుకుంటారు.3 సంవత్సరాల లాకోర్సుతోపాటు,5 సంవత్సరాల లా కోర్సు,అలాగే పీజీ లాకోర్సులో ప్రవేశాలకోసం నిర్వహించే లాసెట్-2023, పీజీ లాసెట్-2023 పరీక్షను మే 25న నిర్వహిస్తారు.లా కోర్సుల్లో ప్రవేశాలకోసం 30వేల నుంచి40వేల మంది వరకు దరఖాస్తు చేసుకుంటున్నారు.ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023ని మే 26,27 తేదీల్లో నిర్వహించనున్నారు.ఐసెట్ పరీక్షకు 35వేల మంది పోటీపడుతున్నారు. ఇంజినీరింగ్ పీజీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీఈ సెట్- 2023ని మే 29నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం సుమారు 20వేల మంది వరకు హాజరు కానున్నారు. అలాగే బీపీఈడీ, డీపీఈడీకి సంబంధించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీఈసెట్-2023 పరీక్షకు సంబంధించిన ఫిజికల్ పరీక్షలను జూన్1నుంచి 10వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సుమారు 6వేల మందివరకు పోటీపడుతున్నారు.ఇవి కాకుండా ఎంబీబీఎస్,బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకోసంజాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్ యూజీ)-2023 పరీక్షను మే 6న నిర్వహించనున్నారు. నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా 15 నుంచి 16లక్షల మంది వరకు దరఖాస్తు చేసుకొని పోటీపడుతున్నారు.అలాగే జేఈఈ మెయిన్స్ రెండు సెషన్స్ పూర్తయిన తరువాత నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను జూన్ 4న నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌పరీక్షకు 2.20లక్షల నుంచి 2.40 లక్షల మందివరకు అవకాశం కల్పించనున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధప్రభుత్వ శాఖల్లోఖాళీగా ఉన్నప్రభుత్వ ఉద్యోగాల కోసం రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్లను జారీ చేయాలని వివిధ సంస్థలను కోరింది. రాష్ట్రంలో సుమారు 80వేల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసి అందుకు సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించి ఫలితాలను ప్రకటించింది. జూన్‌లో మెయిన్స్ పరీక్షలను నిర్వహించనుంది. అలాగే గ్రూప్-2, 3,4 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ల ను సైతం టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది. ఇప్పటికే గ్రూప్-2, గ్రూప్-4 పరీక్షలకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. రాష్ట్రంలో సుమారు 9వేలకుపైగా ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్ జారీచేయగా గ్రూప్-4 ఉద్యోగాలకోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8.50 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.గ్రూప్-4 పరీక్షను జులై 1న నిర్వహించాలని ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ తేదీలను ప్రకటించింది. ఇకపోతే 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయగా అందుకోసం రాష్ట్రంలోని 5.26 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.వీరికిఆస్టు 28,29 తేదీల్లో పరీక్షలను నిర్వ హించనున్నట్టు టీఎస్‌పీ ఎస్సీ ప్రకటించింది. ఇక గ్రూప్-3ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా జారీచేసిన విషయం తెలిసిందే. 13వందలకు పైగాఉన్న గ్రూప్- 3 పోస్టుల కోసంసుమారు 4.46 లక్షలమంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-3 పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది టీఎస్‌పీఎస్సీ ఇంకా ప్రకటించలేదు.త్వరలోనే ఇందుకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్సీప్రకటించే అవకాశంఉంది. ఇవికాకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీలోల జూనియర్ లెక్చరర్ పోస్టులకు, డిగ్రీకాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (డిగ్రీ లెక్చరర్లు) పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను సైతం టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది. వాటికి సంబంధించిన తేదిలను ఇప్పటికే కమిషన్‌ప్రకటించింది.ఇవి కాకుండా వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలకోసం కూడా టీఎస్‌పీఎస్సీ కొన్ని నోటిఫికేషన్లను జారీ చేసింది. ఇవి కాకుండా పోలీస్ శాఖలో సుమారు 17వేల పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్ఐ పోస్టుల కోసం తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు నోటిఫికేషన్లను జారీ చేసింది. వారికి ఇప్పటికే ప్రిలిమినరీ పరీక్షలను నిర్వహించి శారీరక పరీక్షలను సైతం పూర్తి చేశారు. వారికి మెయిన్స్ పరీక్షలను మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించనున్నారు.వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నోటిఫికేషన్లను జారీ చేసింది. అందులో భాగంగా వాటికి సంబంధించిన రిక్రూట్ మెంట్ కూడా జరుగుతోంది. ఇవి కాకుండా ఉన్నత విద్యలో భాగంగా వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ నెలలో నిర్వహించే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది.అలాగే రాష్ట్రంలోని వివిధ యూని వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్)-2023 పరీక్షలను ఈనెల 14, 15,17 తేదీల్లో నిర్వ హించనున్నారు. అలాగేవివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకోసం నిర్వహించే పోటీ పరీక్షలుజూన్, జులై, ఆగస్టు నెలల్లో జరగనున్నాయి. వీటి కోసం సుమారు 10 లక్షల మందికిపైగా నిరుద్యోగులు పోటీపడుతున్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతోపాటు.. నిరుద్యోగులు పరీక్షల కోసం పుస్తకాలతో కుస్తీపడుతున్నారు. ●

# ఇదోరకం..'లాలూ' చీ!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయ నాయకులు వణికిపోతున్నారు. అవినీతి నిరోధక సంస్థల వల ఎప్పుడు, ఎక్కడ,ఎవరిపైపడుతుందో తెలియక చాలామంది ముందేజాగ్రత్త పడుతున్నారు. అయినా కొందరు వలలో చిక్కుతున్నారు.ఆ వల తాజాగా లాలూయాదవ్‌పై మరోసారి పడడంతో ఆయన అనుచరగణం కూడా వణకడం మొదలైంది. బీహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన లాలూ యాదవ్ పై అవినీతి ఆరోపణలు కొత్తకాకపోయినా, పాత ఆరోపణల దొంకనే సిబిఐ మరోసారి కదపడంతో అది సంబంధిత వ్యక్తులందరినీ వణికిస్తోంది.లాలూ భార్య అయిన రబ్రీ దేవిపై కూడా చాలా అవినీతి ఆరోపణలున్నాయి. ఆమె కూడా మాజీ సిఎం, వారి కుమార్తె మిసా భారతి రాజ్యసభ సభ్యురాలు. ఆమెపై కూడా కొన్ని ఆరోపణలున్నాయి. 'లాండ్ ఫర్ జాబ్స్' కుంభకోణం కేసులో లాలూ,రబ్రీదేవి,మిసా భారతి సహా14 మందిపై సిబిఐ ఇప్పటికే ఛార్జిషీటు దాఖలు చేసింది. దానిలో అభియోగాలెదుర్కొంటున్నవారిపై వరుసగా విచారణలు జరుపుతోంది. ఇప్పటికే అనేక కేసులలో చిక్కుకొని జైలుశిక్ష కూడా అనుభవించిన లాలూకు ఈ విచారణలు కొత్తవికాకపోయినా,మళ్లీ అరెస్టయితే,జైలుకు వెళ్లవలసివస్తే ఆయన తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది.ఎందుకంటే తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఆయన ఉన్నారని కొద్దిరోజులుగావార్తలు వస్తున్నాయి.ఇటీవలే కిడ్నీ ఆపరేషన్ కూడా జరిగింది. సింగపూర్‌లో ఉంటున్న మరో కుమార్తె రోహిణీ ఆచార్య తన కిడ్నీని స్వయంగా తండ్రికి దానం చేసి ఆయన్ని బతికించుకొన్నారు.అటువంటి విపత్కరస్థితిలో ఉన్న లాలూను జాబ్స్ కుంభకోణంలో సిబిఐ తిరిగి ప్రశ్నిస్తున్నదంటే అది ఎంత తీవ్రమైన కుంభకోణమో అర్థమవుతుంది. పశ్చిమ బెంగాల్, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ ఇంకా మరికొన్ని రాష్ట్రాలలో సిబిఐ, ఇడి, ఐటిదాడులు ఇటీవల ముమ్మరమయ్యాయి.ఏదోఒక కేసులో చిక్కుకొనని నాయకుడు లేడంటే అతిశయోక్తి కాదేమో! ఒకవంక లిక్కర్ స్కాంలో ఢిల్లీ డిప్యూటీ సిఎం (జైలుపాలయ్యాక రాజీనామా చేశారు) సిసోడియాను సిబిఐ, ఇడిలు అరెస్టు చేయడంతో దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులందరిలో గగ్గోలు మొదలయింది. కేంద్రం విపక్ష నేతలను అన్యాయంగా అవినీతి కేసులలో ఇరికిస్తున్నదనీ,వారిని అనేక విధాలుగా వేధిస్తున్నదనీ ఆరోపించడం అధికమైంది.లిక్కర్ కుంభకోణంలో అటు ఉత్తరాది,ఇటు దక్షిణాదికిచెందిన పలువురు నేతలున్నారని, నిర్ధారణ అయిన తర్వాతనే సిబిఐ విచారణ మొదలుపెట్టింది. కొందరిని అరెస్టు చేసింది కూడా. అటువంటిదే. లాలూకు సంబంధం ఉందనుకొంటున్న లాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం



లాలూయాదవ్

కూడా బహిరంగంగా ఎలాంటి ఉద్యోగ ప్రకటన జారీ చేయకుండా, కొందరు పట్నావాసుల్ని వేర్వేరు రైల్వేజోన్లలో నియమించడానికి క్విడ్‌ప్రోకో పద్ధతి (నీకిది నాకది)అవలంభించారనీ, తద్వారా లాలూ కుటుంబానికి భారీగానే ప్రయోజనం చేకూరిందనీ ఆరోపణలు వచ్చాయి. 2004-09 మధ్య లాలూయాదవ్ రైల్వేమంత్రిగా ఉన్న సమయంలో ఈ ఆరోపణలు వెలుగుచూడడం గమనించవలసిన అంశం. పలువురికీ గ్రూప్-డి ఉద్యోగాలిచ్చి వాటికి బదులుగా స్థలాలు కానుకగా తీసుకొన్నారని అభియోగం. పట్నా కేంద్రంగా ఉన్న రైల్వేజోన్‌కి చెందిన కొందరికి ముంబయి, కోల్‌కతా, జబల్పూర్, జైపూర్ వంటి జోన్లలో కూడా ఉద్యోగాలు ఇప్పించారనీ,దానికి బదులుగా అభ్యర్థులు తమకు చెందిన స్థలాలను 'ఎకె ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే కంపెనీకి బదలీ చేశారనీ సిబిఐ ఆరోపిస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే చూసినా, ప్రస్తుతం 4.39 కోట్ల రూపాయల విలువ చేసే 1,05,292 చదరపు అడుగుల స్థలం లాలూ కుటుంబ సభ్యులను చేరినట్లుగా తెలుస్తోంది. గత అక్టోబర్ 7న లాలూ, రబ్రీ దేవి, మరో 14 మందిపై సిబిఐ ఛార్జిషీటుదాఖలు చేసింది. దాని ఆధారంగానే న్యాయస్థానం సమన్లు జారీచేసింది. రబ్రీదేవి లాలూ నివాసాలకు వెళ్లి గతవారం సిబిఐ అధికారులు విచారణ జరపడానికి రెండురోజుల ముందు మరో ఘటన జరిగింది.తొమ్మిదిమంది విపక్ష నేతలు ప్రధాని మోడీకి ఒక లేఖను పంపుతూ, సిసోడియా అరెస్టు పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆ లేఖపై సంతకాలు చేసినవారిలో లాలూ కుమారుడైన బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్ కూడాసంతకం చేశారు.దానికి పర్యవసానంగానే సిబిఐ ఈ విచారణ సాగిస్తున్నదంటూ తేజస్వి, మరికొందరు ఆరోపణలు చేస్తున్నారు కానీ ఈ కేసు దాదాపు 18 సంవత్సరాల క్రిందటిది. నిజానికి దీనిపై ఎప్పుడో విచారణ జరగవలసి ఉంది. కానీ ఇంతకంటె ప్రధానమైన పశుగ్రాస కుంభకోణంపై విచారణ సాగడం, దానిలో లాలూకు శిక్షపడడంతో రైల్వేజాబ్‌ల స్కాంపై విచారణ ఆలస్యమవుతూ వచ్చింది. కొన్ని రాజకీయ కారణాలు కూడా ఉన్నాయి.లాలూపై గతంలో వచ్చిన ఆరోపణలసంఖ్య తక్కువేమీ కాదు. ఒకసారి ఆయన కోర్టు బోనులో ఉండగానే, మరో కేసులో ఆయన్ని దోషిగా ప్రకటిస్తూ మరో కోర్టు తీర్పుచెప్పింది. పశుగ్రాసం కుంభకోణంలో దాదాపు రూ.139 కోట్ల ట్రెజరీ నుంచి అక్రమంగా బదలీ చేసినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి.వాటిలో కొన్ని రుజువయ్యాయి కూడా.రకరకాల కేసుల్లోఆయన పలుమార్లు జైలుకు కూడా వెళ్లివచ్చారు. దాణా కుంభకోణంలోనిఐదు కేసుల్లోనూ లాలూ దోషి అని కోర్టులు నిర్ధారించి శిక్షలు,జరిమానాలు,వేశాయి. వాటిని చాలా వరకు ఆయన ఇప్పటికే అనుభవించారు. తాజాగా ఈ లాండ్‌స్కామ్‌లో కూడా దోషిఅని నిర్ధారణ అయితే కొత్తగా శిక్షపడే అవకాశం ఉంది.కొద్ది రోజుల్లో వారిని సిబిఐ కోర్టులో ప్రవేశపెడుతుంది. అప్పుడు ఏం జరుగుతుందో చూడాలి. ఏదిఏమైనా లాలూ ఒక దాని తర్వాత మరో కుంభకోణంలో చిక్కుకోవడమేఆశ్చర్యం కలిగించే విషయం.తేజస్విపై కూడా కొన్ని ఆరోపణలున్నాయి.వాటిపై ఇంకా విచారణ జరగవలసి ఉంది.●

# 'అసమ్మతి' లయన్స్‌డెన్

పాలస్తీనా

**గన్ని మోహన్**

పాలకుల విధివిధానాలు, అణిచివేత, హక్కులను హరించడం వంటి వాటితో విసిగిపోతున్న నేటితరం యువత సాయుధబాటకు వెళుతున్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పోరులో కొన్ని దేశాల్లోని యువత అసహనంతో ఆయుధాలు చేతపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. ఇపుడు ఇజ్రాయిల్, పాలస్తీనాలమధ్య అదేపరిస్థితి నెలకొంటున్నది. పాలస్తీనాలో కొత్తగా సాయుధ దళం ఒకటి లయన్స్‌డెన్ ఉనికిలోకివచ్చింది. వచ్చీరావడంతోనే ఇజ్రాయిల్ దళాలపై పలుపర్యాయాలు దాడులు కూడా జరిపింది. ఉత్తర వెస్ట్‌బ్యాంక్‌లోని ప్రాచీన నగరం నాబ్లస్‌నుంచే ఈ సాయుధ దళం వెలుగులోకి వచ్చింది. అరబిక్‌లో 'అరీన్ అల్ ఉసుద్' అంటే ది లయన్స్‌డెన్‌గా చెపుతుంటారు. ఈ సంస్థ మద్దతుదారులందరూ యువ పాలస్తీనియన్లు. సాంప్రదాయ రాజకీయాలకు అతీతంగా ఎదిగామని చెపుతున్నారు.ఈ దళంలో ఎక్కువగా 20 ఏళ్లలోపువారే ఉన్నారు.గాజా లేదా వెస్ట్ బ్యాంక్‌లో ఉన్న రాజకీయ వర్గాలకు చెందినవారే వీరంతా. ఇజ్రాయిల్ ఆక్రమణకు వ్యతిరేకంగా జరిగే పోరాటంపైనే ఈ లయన్స్‌డెన్ ఫోకస్‌పెంచింది. ఈ సంస్థ కేంద్ర కార్యాలయంగా వెస్ట్‌బ్యాంక్‌లోని రమల్లా నగరాన్ని ఎంచుకుంది. వందల సంఖ్యలో పాలస్తీనీయన్లు ఈదళంలో చేరుతున్నారు.ఈ దళంలో చేరిన వారిలో కొందరు గతంలో ఇస్లామిక్ జీహార్,అల్‌అక్సా మార్టర్స్‌బ్రిగేడ్స్,హమాస్ లేదా ఫతా లాంటి వాటితో లింకులు కూడాఉన్నవారని పరిశోధకులు చెపుతున్నారు. వాటిని ఇపుడు పరిగణనలోనికి తీసుకోవాలి. ఎందుకంటే ఆ శక్తులుప్రవేశిస్తే మరోసారి కొత్త ఉగ్రవాద సంస్థగానే ప్రపంచదేశాలు పరిగణిస్తాయి. 2022 ఫిబ్రవరిలో నాబ్లస్ బెటాలియన్‌పేరుతో ఈదళం ఉనికిలోకి వచ్చింది. కేవలం పదిమందితో ప్రారంభమైంది. జెనిన్ శరణార్థి శిబిరం నుంచి వచ్చిన సాయుధ దళం అని ఇప్పటికీ చెపుతారు.అదే ఏడాది ఆగస్టులో ఇజ్రాయిల్ ఆర్మీనాబ్లస్‌లోని ఒక ఇంటిపై దాడిచేసింది. సీనియర్ ఫైటల్ ఇబ్రహీం అల్ నాబ్లూసీ సహా ఇద్దరు ఫైటర్లు చనిపోయారు.ఈ సంఘటనతోనే లయన్స్‌డెన్ ఉనికిలోకి వచ్చింది.2023 ప్రారంభంలోనే ఇజ్రాయిల్ ఆర్మీ లయన్స్‌డెన్ ముఖ్యులను అరెస్టుచేసింది. కొందరిని మట్టుబెట్టింది.ఇదిజరిగిన కొద్దికాలానికే ముఖానికి మాస్క్ ధరించిన సాయుధులు నాబ్లస్ నగరంలో కవాతుచేయడం ఇజ్రాయిల్,పాలస్తీనా ప్రభుత్వాలను కలవరపెట్టింది. దీనితో ఇజ్రాయిల్ అణిచివేత, ఆక్రమణ, అంతర్జాతీయ,ప్రాంతీయ స్పందన తగ్గిపోవడం రాజకీయ, ఆర్థికఅనిశ్చితి వంటివి లయన్స్‌డెన్ స్థిరపడేందుకు మరింతగా దోహదంచేసినట్లు పరిశోధకుల



లయన్స్‌డెన్

అభిప్రాయం. పాలస్తీనా సెంటర్ ఫర్ పాలసీ అండ్ సర్వే రీసెర్చి వెస్ట్‌బ్యాంక్, గాజాస్ట్రిప్‌లో నిర్వహించిన సర్వేలో 70శాతంకంటే ఎక్కువమంది ఈ సంస్థకు మద్దతు ప్రకటించారు. పాలస్తీనాప్రభుత్వం శాంతియుత మార్గంలో రాజకీయ స్వాతంత్ర్యం సాధించలేదని ప్రతిఘటన, పోరాటం మాత్రమే వివాదాలకు పరిష్కారంగా ఈ దళంనమ్ముతోంది. అంతేకాకుండా సోషల్‌మీడియా పరంగా టెలిగ్రామ్ ఛానల్‌కు 1.3 లక్షలకు మించిన ఫాలోవర్లు ఉన్నారు. ఇజ్రాయిల్, పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌ల మధ్యఓస్లో శాంతి ఒప్పందంలోభాగంగా వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా స్వయంప్రతిపత్తి ప్రాంతాలను పాలించేందుకు ఏర్పడిన ప్రభుత్వం పాలస్తీనా అథారిటీ(పిఎ) చాలావరకూ పాలస్తీనాభూభాగం పిఎ పరిధిలోనే ఉంది. లౌకికవాద ఫతావర్గం పట్టులో కొంత ఉంటే హమాస్ నియంత్రణలో గాజాస్ట్రిప్ ఉంది. హమాస్‌కు వెస్ట్‌బ్యాంక్‌లో పెద్దగా పట్టులేదు. అయితే పాలస్తీనా అథారిటీ నాయకత్వం, ఫతా పాలక పక్షం లయన్స్‌డెన్ దళం పట్ల అసంతృప్తితో ఉంది. అయితే ఇజ్రాయిల్‌ప్రభుత్వం మాత్రం లయన్స్‌డెన్‌ను తీవ్రవాద సంస్థగా చూస్తోంది. ఇజ్రాయిల్ ఆర్మీ నాబ్లస్‌లోకి వచ్చి 11 మంది పాలస్తీనియన్లను హత మారిస్తే వారిలో ఆరుగురు లయన్స్‌డెన్ సభ్యులే ఉన్నారు. వీటికితోడు ఇజ్రాయిల్ నాబ్లస్, తూర్పు జెరూసలెం చుట్టుపక్కల అనేక ప్రాంతాలను బారికేడ్లు సిమెంట్ బ్లాకులతో మూసివేసింది. పాలస్తీనా స్వేచ్ఛ సాధించాలని, ఇజ్రాయిల్ ఆక్రమణకు ముగింపు పల కాలన్న లయన్స్‌డెన్ ఆశయాలు నెరవేరడం కూడా అంతసులువేమీ కాదు. వారి ఉనికి కార్యకలాపాలు పాలస్తీనా అథారిటీకి, ఇజ్రాయిల్‌కి ప్రధాన అడ్డంకిగా మారాయి. దీనితో ఇజ్రాయిల్ రక్షణరంగ సాయుధులు వరుసవెంబడి దాడులు జరుపుతూ లయన్స్‌డెన్‌ను అంతంచేయాలన్న సంకల్పంతో ఉన్నారు. పాలస్తీనా పాలకపక్షంలోకి వీరిని తీసుకురావాలని, ముందు ఆయుధాలు త్యజించాలన్న పాలస్తీనా ఆథారిటీ పిలుపును కూడా లయన్స్‌డెన్ సభ్యులు అంత అంగీకరించడంలేదు. కొందరు సభ్యులు గ్రూపులో చేరేందుకు సుముఖంగా ఉన్నా ఆయుధాలు త్యజించేందుకు నిరాకరిస్తున్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనాలమధ్య నిత్యం శతఘ్నుల మోత, బాంబు దాడులు, రక్షణ దళాల కవాతులు జరుగుతుండటం ఇప్పటికీ చూస్తేనే ఉన్నాం. జెరూసలెం తమ రాజధాని అని ప్రకటించిన ఇజ్రాయిల్ ఇపుడు కొత్తగా రాయబార కార్యాలయాలు కూడా అక్కడ ప్రారంభించింది. అంతటితో ఆగకుండా పాలస్తీనా ప్రాదేశిక ప్రాంతాల్లోకి చొరబడి మరీ కాల్పులు జరిపి హతమారుస్తున్న సంఘటనలు కోకొల్లలు. వీటన్నింటికీ ఒకే సాకును చూపిస్తోంది. మా దళాల ప్రతినిధులను హతమార్చారని, తమ స్థావరాలపై దాడులు జరుపుతున్నందునే ప్రతిఘటించాల్సి వస్తోందని చెప్పుకుంటోంది. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో చెలరేగిపోతున్న వివిధ ఉగ్రవాద సంస్థలకు తోడు ఇపుడు అసమ్మతి వాదంతో చెలరేగుతున్న లయన్స్‌డెన్‌కూడా విజృంభిస్తే ఇజ్రాయిల్, పాలస్తీనా రెండుదేశాల మధ్య మరింతగా అశాంతి పెచ్చుమీరే ప్రమాదం ఉందనడంలో ఎలాంటిసందేహంలేదు. ●

# కన్నడ నాట నిలిచేనా.. తెలంగాణలో గెలిచేనా!



డాక్టర్ తిరునహరి శేషు

రెండువేల ఇరవై నాలుగు లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్ణాటక, తెలంగాణ, మిజోరం,మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి ఆరు రాష్ట్రాల శాసనసభలకి ఎన్నికలు జరగబోతున్నాయి.ఈ ఆరు రాష్ట్రాలలో దక్షిణాదికి చెందిన కర్ణాటక తెలంగాణ, రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. దక్షిణాదిలో విస్తరించాలనే బిజెపి ఆకాంక్ష నెరవేరాలంటే ఈ రెండు రాష్ట్రాలలో గెలవాల్సిన పరిస్థితులు ఏర్పడినాయి. ఇప్పటికే కర్ణాటకలో అధికారంలో పాండిచ్చేరిలో సంకీర్ణ భాగస్వామ్య పక్షంగా ఉన్న బిజెపి కర్ణాటకలోమరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణలో మొదటిసారి గెలుపు సాధించడం ద్వారా దక్షిణాదిలో బలమైన రాజకీయ పునాదులు వేసుకోవాలని ప్రయత్నిస్తుంది. దక్షిణాదిలో బిజెపి రాజకీయ ప్రయాణం కర్ణాటక నుండి ప్రారంభమై తెలంగాణ ద్వారా కేరళ చేరుకోవాలని ప్రయత్నిస్తున్నట్లుగా కనపడుతుంది. కేరళలో భవిష్యత్తులో బిజెపి సారథ్యంలోనే సంకీర్ణ సర్కారు ఏర్పడబోతుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు దీనికి బలం చేకూరుస్తున్నాయి.దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ఒక్క కర్ణాటకలోనే అధికారంలో ఉంది. 224 శాసనసభ స్థానాలు ఉన్న కర్ణాటకలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన 113 సాధారణ మెజార్టీని ఏపార్టీ సాధించలేకపోయింది. ఎన్నికల అనంతరం ఏర్పడిన యద్యూరప్ప ప్రభుత్వం మెజార్టీ మార్కుని సాధించలేకపోవడం తదనంతర రాజకీయ పరిణామాలలో ఏర్పడిన హెచ్‌డి కుమారస్వామి నేతృత్వంలోని కాంగ్రెస్ జనతాదళ్ సెక్యులర్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నుండి ఎమ్మెల్యేలు ఫిరాయించడం వలన ఫిరాయింపు ఎమ్మెల్యేల సహకారంతో 2019లో యద్యూరప్ప నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కర్ణాటకలో ఏర్పాటయింది.యద్యూరప్పకు వ్యతిరేకంగా పార్టీలో ఏర్పడిన అస్మతి ప్రభుత్వంపై తనపై వచ్చిన అవినీతి ఆరోపణలతో రెండు సంవత్సరాల పరిపాలన తరువాత యద్యూరప్ప తన ముఖ్యమంత్రి పదవిని వదులుకోక తప్పలేదు. యద్యూరప్ప స్థానంలో బసవరాజ్ బొమ్మై ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కూడా భారతీయ జనతాపార్టీ పరిస్థితిలో ఏమాత్రం మార్పురాలేదు. కర్ణాటకలో ముఖ్యమంత్రిపైన, మంత్రులపైన ఎమ్మెల్యేలపైన తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే మాదల్ విరూపాక్షప్ప కుమారుడు 40 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడటం ఎన్నికలకు ముందు కర్ణాటక రాజకీయాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది.28 లోక్‌సభ స్థానాలు ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి బిజెపి 2019లో 25 లోక్‌సభ స్థానాలు గెలిచింది. ఇంత కీలకమైన రాష్ట్రంలో ప్రభుత్వాన్ని మరొకసారి నిలబెట్టుకోవాలని బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తుంది. కానీ కర్ణాటక ప్రభుత్వంపై పెల్లుబుకుతున్న తీవ్రమైన అవినీతి ఆరోపణలు బలమైన లింగా యత్ సామాజిక వర్గానికి చెందిన యద్యూరప్పని ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించడం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత కర్ణాటకలో రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ బలం పెరగటం, హిజాబ్ లాంటి ఉదంతాలతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారిన నేపథ్యంలో కర్ణాటక ఎన్నికలలో బిజెపి గెలుపుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికల లో బిజెపి 70 నుండి 80 స్థానాలకు మాత్రమే పరిమితమవు తుందని కాంగ్రెస్ పార్టీ 100కుపైగా శాసనసభస్థానాలు గెలవ బోతుందని జాతీయ ఎన్నికల సర్వేసంస్థలు అంచనా వేస్తున్నా యి. అదే నిజమైతే కర్ణాటకలో బిజెపి అధికారానికి దూరం జరగాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. ఒకవేళ ఏపార్టీకి మెజార్టీ రాని పక్షంలో జనతాదళ్ సెక్యులర్ గాలి జనార్ధన్‌రెడ్డి పార్టీ కెపిజెపి లాంటి పార్టీల నుండి



గెలిచే శాసనసభ్యులు స్వతం త్రులు ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. కర్ణాటక ఎన్నికలలో బిఆర్ఎస్ పోషించబోయే పాత్రపై కూడా రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. దక్షిణాది కర్ణాటక తరువాత భారతీయ జనతాపార్టీ బలంగా ఉండటమే కాదు నాలుగు లోక్‌సభ స్థానాలను కలిగి ఉన్న రాష్ట్రం తెలంగాణనే.రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో పెద్దగా శాసనసభ స్థానాలు గెలవని భారతీయ జనతాపార్టీ 2019 లోక్ సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి నాలుగు లోక్‌సభ స్థానాలు గెలవటమే కాదు తన ఓటు బ్యాంకుని 19 శాతానికి పెంచుకోవడంతో తెలంగాణలో కూడా బలపడటానికి భారతీయ జనతాపార్టీకి అవకాశం దక్కినట్లు అయింది. దుబ్బాక హుజురా బాద్ శాసన సభ ఉప ఎన్నికలలో గెలుపు మునుగోడు ఉప ఎన్నికలో అధికార బి.ఆర్.ఎస్ పార్టీకి గట్టిపోటీ ఇవ్వడం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నాలుగు కార్పొరేట్ డివిజన్ల నుండి 48 కార్పొరేట్ డివిజన్లకు తన బలాన్ని పెంచుకోవడంతో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఓటు బ్యాంకు 25 శాతం నుండి 30 శాతానికి పెరిగినట్టుగా ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తున్న నేపథ్యం లో తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి బలమైన రాజకీయ వ్యూహాలను రూపొందిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో గెలవడం ద్వారా జాతీయ రాజకీ యాలలో కీలకమైన పాత్ర పోషించాలని భావిస్తున్న బిఆర్ఎస్‌ని, మరొకవైపు కాంగ్రెస్ పార్టీని ఏకకాలంలో దెబ్బకొట్టడమే కాదు. దక్షిణాది రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ బలపడటానికి తెలంగాణ రాష్ట్రంలో సాధించే విజయం ఉత్ప్రేరకమవుతుందని బిజెపి భావి స్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నిక లలో గెలుపు కోసం ఇప్పటికే మిషన్ 90లాంటి ప్రోగ్రాంని రూపొందించడమే కాదు కర్ణాటక ఎన్నికల తరువాత గెలుపే లక్ష్యంగా బిజెపి రాజకీయ వ్యూహకర్తలు తెలంగాణ రాష్ట్రంలోనే మకాం వేయబోతున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. అంటే తెలంగాణలో గెలుపుని బిజెపి ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందో అర్థమవుతుంది.కానీ బిజెపి నమ్మకం పెట్టుకున్న జాతీయవాద హిందుత్వా అజెండా తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎంతప్రభావం చూపుతుంది? రాష్ట్ర సాధన ఉద్యమానికి నాయకత్వం వహించిన, బలైన అధికార బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో బిజెపి ఏ మేరకు విజయం సాధిస్తుందో రాబోయే శాసనసభ ఎన్నికలే తేల్చబోతున్నాయి. ఒకవేళ బిజెపి తెలంగాణ రాష్ట్రంలో విజయం సాధించగలిగితే దక్షిణాదిలో ఆ పార్టీ వేగంగా విస్తరించడానికి అవకాశం ఏర్పడతుంది. బిఆర్ఎస్‌ని, కెసిఆర్‌ని తెలంగాణ రాష్ట్రంలోనే కట్టడి చేసి తెలంగాణలో గెలిచి అధికారంలోకి రావడం లేదా బెంగాల్ తరహాలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి వీలైనంత ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలవాలనే ద్విముఖ వ్యూహంతో తెలంగాణరాష్ట్రంలో బిజెపి అడుగులు వేస్తున్నట్లుగా కనిపిస్తుంది. దక్షిణాదిలో ఉన్న 129 లోక్‌సభ స్థానాలలో 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి కర్ణాటక రాష్ట్రం నుండి 25, తెలం గాణ రాష్ట్రం నుండి నాలుగు లోక్‌సభ స్థానాలు మొత్తం20లోక్‌సభ స్థానాలు మాత్రమే గెలువగలిగింది. కాబట్టి దక్షిణాదిలో రాబోయే 2024లోక్‌సభ ఎన్నికలలో మరిన్ని లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలంటే కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలవాలని బిజెపి భావిస్తుంది. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీలు గెలిస్తే 2024 లోక్‌సభ ఎన్నికలపై ఆ గెలుపు ప్రభావం పడుతుంది. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలలో ఎలాగైనా గెలవాలని బిజెపి తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. గుజరాత్‌లో ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత ఉన్నా త్రిపుర, మేఘాలయలో రాజకీయంగా ప్రతికూల వాతావరణం ఉన్నా బిజెపి రాజకీయ వ్యూహకర్తల సోషల్ ఇంజినీరింగ్ పొలి టికల్ ఇంజినీరింగ్ పోల్‌మేనేజ్‌మెంట్‌తో ఆయా రాష్ట్రాలలో విజ యం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కూడా బిజెపి రాజకీయ వ్యూహకర్తల వ్యూహాలు ఫలప్రదమై విజయాన్ని దక్కించుకుంటాయా అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే కానీ రెండు రాష్ట్రాలలో బిజెపి విజయం సాధించడం నల్లేరుపై నడక మాత్రం కాదు అనే విషయం బిజెపి వ్యూహకర్తలకు కూడా తెలుసు. ●

## శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత దంపతులు..

ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ అధ్యక్షుడు

6 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



మార్చి 13 సోమవారం యధాతథంగా

## జిల్లా కలెక్టరేట్లో కూడా స్పందన

కలెక్టర్ డా కే.మాధవీలత

**రాజమహేంద్రవరం మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో :** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి స్పందన కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ స్థాయి, గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ప్రజలు నుంచి స్పందన ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం తరహాలోనే సోమవారం రాజమహేంద్రవరం రూరల్ లో హర్లిక్స్ ఫ్యాక్టరీ సమీపంలోని ఎన్ఎసి భవనంలోని కలెక్టరేట్ నకు ఆర్టీసి బస్టాండ్ నుంచి ఉచిత బస్సు సర్వీసు ఉ.9 నుంచి మ.2 వరకు నడుపుతున్నట్లు తెలియచేశారు. రెవెన్యూ, మునిసిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయాలలో నేరుగా స్పందన ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణకు

# పటిష్ట ఏర్పాట్లు చేయాలి

సమన్వయ శాఖల అధికారులతో కాకినాడ జిల్లా డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి



**కాకినాడ మార్చి 11, ప్రభాత వార్త బ్యూరో :** వివిధ శాఖల అధికారులు సమన్వయం తో వ్యవహరించి, పటిష్ట ఏర్పాట్లతో పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణం లో విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేయాలని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో డీఆర్వో.. జిల్లాలో పదో తరగతి రెగ్యులర్ పరీక్షలతో పాటు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్సీ, ఇంటర్ పరీక్షల నిర్వహణపై రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, పోలీస్, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయ తీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

- తరువాయి 7లో..



## జగన్ పాలనలో మహిళలకు పెద్దపీట

• జోనల్ ఇంచార్జి పదవి మరింత భాద్యత పెంచింది • జమ్మలమడక

**కాకినాడ రూరల్, మార్చి 11,(ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన లో మహిళలకు పెద్దపీట వేశారని వైసిపి పార్టీ మహిళా వింగ్ రీజనల్ కో ఆర్డినేటర్ పదవి తన భాద్యత మరింత పెంచిందనీ, రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపు, జగన్ ముఖ్యమంత్రి రెండవ సారి చేయటానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని వైసిపి మహిళా వింగ్ జోనల్ ఇంచార్జి జమ్మలమడక నాగమణి

- మిగతా 7 లో..



## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు

⏭ జిల్లా కలెక్టర్

**అమలాపురం మార్చి 11, ప్రభాతవార్త బ్యూరో :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమ ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి వివిధ జిల్లాల కలెక్టర్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ లతో

- తరువాయి 6లో..

త్వరలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు

# అప్పగింత

• సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి • అధికారులతో సమీక్ష



7 లో..



ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని

## భ్రష్టు పట్టించారు

మాజీ ఎమ్మెల్యేపిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి

**కాకినాడ రూరల్ ,మార్చి 11(ప్రభాతవార్త):** రాష్ట్రంలో ఒక్కచాన్స్ ఇస్తే అభివృద్ధి చేస్తానని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి విమర్శించారు. రూరల్ మండల పరిధిలో తూరంగి గ్రామంలోని మహాలక్ష్మి నగర్ లో శనివారం ఇంటింటికీ మీ అనంతలక్ష్మితో పాటు

7 లో..



అగ్ని బాధితులను ఆదుకోండి, లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

: బర్ల బాబురావు

7 లో..

## పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి

- ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలి
- వేసవి దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి
- అధికారులతో కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా



**కాకినాడ మార్చి 11, ప్రభాత వార్త బ్యూరో :** కాకినాడ జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి.. పదోతరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాల్ నుంచి కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు.. రెవెన్యూ, పాఠశాల విద్య, ఇంటర్ విద్య, పోలీస్, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల జిల్లాస్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు.

- తరువాయి 7లో..



## ఎమ్మెల్యే గొల్లపల్లి ఫ్లెక్సీ కి
# పాలాభిషేకం

**యానాం మార్చి 11,ప్రభాత వార్త :**యానాం నియోజకవర్గం యానాం కేంద్ర ప్రభుత్వం సర్కార్ ఎక్స్ప్రెస్ రైలు కాకినాడ నుండి పుదుచ్చేరి వరకు పొడిగించడంతో స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద గొల్లపల్లి మద్దతుదారులు, అభిమానులు, పలు గ్రామాల పెద్దలు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాం మరియు పరిసర ప్రాంత ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని,విద్యార్థులు,ఉద్యోగులు, పుదుచ్చేరి వెళ్లే ప్రయాణికులు చెంగల్పట్టులో దిగి అక్కడినుండి మళ్లీ పుదుచ్చేరికి బస్సు మార్గంలో వెళ్లేవారని కానీ ఇప్పుడు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కృషితో ప్రయాణం సులభం అవుతుందని తెలిపారు.



## గత నెల 28 తేదీన స్మశాన వాటికలో
## అంధకారంలో అంత్యక్రియలు రాసిన
# వార్తకు స్పందన

**యానం మార్చి 11, ప్రభాతవార్త:** యానాం నియోజకవర్గం యానం కుర్సంపేటలో ఉన్న స్మశాన వాటికలో గత కొన్ని రోజులుగా లైట్లు వెలగక అంధకారంలో అంత్యక్రియలు నిర్వహిస్తు న్నారు. గత కొన్ని రోజులుగా స్మశాన వాటికలో లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో దహన సంస్కారాలు చేయడానికి పలువురు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టి కొత్త లైట్లు ఏర్పాటు చేశారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు
## పటిష్టమైన ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

ప్రధాన కార్యదర్శి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇంటర్మీడియట్ బోర్డ్ పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై కలెక్టర్లకు ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటర్మీడియట్ బోర్డు పరీక్ష లు నిర్వహణ సమన్వయ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ పూర్తి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు నడుమ ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వ హించాలని సూచించారు ఈ నెల 15వ తేదీ నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల మధ్య పరీక్షల నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాలను సమీప పోలీస్ స్టేషన్ లో కస్టోడియన్ అధికారుల భద్రత లో ఉంచి పరీక్ష తేదీన ఉదయం 6 గంటలకు ఎంపిక చేసిన పేపర్ సెట్ ను పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు అప్పగించి భద్రతా చర్యలు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలించి పరీక్ష నిర్వహణ అనంతరం సమీప పోస్టల్ సూపరింటెండెంట్ కు అప్పగించి భద్రత కొరకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో ఇంటర్మీ డియట్ బోర్డు పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు కలిపి 28,973 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. వీరి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లా వ్యాప్తంగా 38 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత తాసిల్దార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని అలాగే జిల్లా పోలీస్ యంత్రాంగం పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిర క్షణ తో పాటుగా పరీక్ష సమయానికి ఒక గంట ముందుగా సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయిం చడం జరుగుతుందని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ వారు పరీక్షలు నిర్వ హించే తేదీలలో పరీక్షా కేంద్రాలకు సంబంధించిన రూట్లలో బస్సు సర్వీసులు ఎక్కువగా నడిపి పరీక్షా సమయాలకు విద్యార్థినీ విద్యా ర్థులను పరీక్షా కేంద్రాలకు తరలించాలని అదేవిధంగా పరీక్ష అనంతరం కూడా ఈ ఆయా రూట్లలో బస్సులు నడపి విద్యార్థిని విద్యార్థులను తిరిగి వారి స్వస్థలాలకు చేర్చాలని ఆయన సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వారు ఇన్విజిలేటర్లు గా సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు పారిశుద్ధ్య వసతులు ఆయా మున్సిపల్, మండల, పంచాయితీ అధికారులు చేపట్టాలని ఆదే శించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారు మెడికల్ క్యాంప్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, ఏ ఎస్ పి కె లతా మాధురి, డీఈవో ఎం కమల కుమారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం దుర్గారావు దొర ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం నాగేశ్వర రావు జిల్లా ఒకేషనల్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 21 లక్షల నష్ట పరిహారం

- అర్ధరాత్రి ఒంటిగంట వరకు జరిగిన ఆందోళన
- భార్యకు ఉద్యోగం పిల్లల చదువులు భరిస్తామని వేదాంత కంపెనీ హామీ

**ఉప్పలగుప్తం, మార్చి 11 ప్రభాతవార్త :** ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం వేదాంత యాజమాన్య వేధింపుల వలన మృతి చెందిన కార్మికుడు పెట్ట రామకృష్ణ కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ప్రజాసంఘాల చేస్తున్న ఆందోళన శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు జరిగింది మధ్యాహ్నం ఒంటిగంట నుండి న్యాయం కోసం చేస్తున్న ఆందోళనకు వేదాంత యాజమాన్యం ఎంతకీ స్పందించకపోవడంతో యాజమాన్యం వైఖరికి నిరసనగా రామకృష్ణ మృతదేహాన్ని రవ్వ ప్లాంట్ లోపలకి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నం చేయగా పోలీసులకు ఆందోళనకారులకు తోపులాట జరిగింది వేదంతో యాజమాన్యం స్పందించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించడంతో చివరకు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకొని వేదాంత యాజమాన్యంతో మాట్లాడటంతో వేదాంత అధికారులు దిగివచ్చి ఉప్పలగుప్తం మండలం తహసీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి ద్వారా మృతుడు కుటుంబానికి వేదాంత యాజమాన్యం తరపున 15 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ రూపంలో 6 లక్షల



రూపాయలు రామకృష్ణ భార్యకు వేదాంత కంపెనీలో ఉద్యోగం ఇచ్చి వారి పిల్లలకు ఉన్నత చదువులు వరకు ఉచితంగా విద్యను అందిస్తామని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు మరొక ప్రధాన డిమాండ్ అయిన మృతుడు రామకృష్ణ లాగా గతంలో తొలగించిన ఐదుగురు కార్మికులను తక్షణ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేయగా 10 రోజులలో తొలగించిన కార్మికులను తిరిగి తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి విశ్వరూప్ చరవాణి లో ఆందోళనకారులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి వేదాంత యాజమాన్యం ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేయకపోతే గ్రామ ప్రజలు ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్లాంట్ కార్యకలాపాల అడ్డుకుంటామని హెచ్చరించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమలాపురం రూరల్ సీఐ వీరబాబు ఉప్పలగుప్తం మండల ఎస్సై వెంకటేశ్వరరావు పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు అనంతరం మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఇసుకపట్ల రఘుబాబు పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు జనసేన నాయకులు శెట్టిబత్తుల రాజబాబు వీసీకే పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ గ్రామ పెద్దలు జోగి రాజా ఎంపీటీసీ సభ్యులు పెట్ట అప్పారావు ఉప సర్పంచ్ మురళీకృష్ణ మాజీ సర్పంచ్ లు లంకె భీమరాజు పినిశెట్టి నరసింహారావు మాజీ మండల అధ్యక్షులు జోగి అర్జునరావు పలచోళ్ళ బుజ్జి లంకె శ్రీను అయితాబత్తుల అజయ్ ముత్త బత్తుల శ్రీను గెద్దాడ బుద్ధరాజ్ పాము సత్యనారాయణ అయితాబత్తుల సూరిబాబు పాలమూరు కాటయ్య నూకపెయ్యి జాన్ బడుగు అబ్బులు దార ప్రసన్న జొన్నాడ మహాలక్ష్మి రేవు రవికుమార్ ముత్తబత్తుల సురేష్ మట్ట నాగరాజు రేవు రాజేష్ బడుగు వినయ్ మరియు మృతుడి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్న వార్డు సభ్యుడిపై
# చర్యలు తీసుకోవాలి

**అంబాజీపేట, మార్చి 11, ప్రభాతవార్త :** మండలంలోని కె.పెదపూడి గ్రామంలో ఎం ఎల్ హెచ్ పి (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్)గా విధులు నిర్వహిస్తున్న మహిళను కులం పేరుతో దూషిస్తూ అవమానించిన పంచాయతీ వార్డు సభ్యుడు, మాజీ సర్పంచ్ బీర రాజారావు పై చర్యలు తీసుకోవాలని దండోరా నాయకులు కోరారు. ఈ మేరకు అంబాజీపేట ఎస్సై ఎ. చైతన్యకుమార్ కు శనివారం ఫిర్యాదు చేశారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి, ప్రశాంత వాతావరణాన్ని భంగపరిచేలా వ్యవహరిస్తున్న రాజారావుపై తగిన విదంగా విచారణ జరిపి అరెస్టు చేయాలని అంబాజీపేట మండల మాదిగ దండోరా సంఘీయులు ఫిటిషన్లో కోరారు. కె.పెదపూడిలోఎంఎల్ హెచ్ పీ గా విధులు నిర్వహిస్తున్న పి.శ్రావణి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, ఆమె విధుల నిర్వహణకు ఆటంకాలు కల్పిస్తున్న రాజారావుపై మహిళా వేధింపులు, కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిగా కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి సూర్యరావు, నవుండ్రు వెంకటరమణ, మంద రాజేష్, దిగుమర్తి



చిట్టిబాబు, నేదునూరి ఏసు, యార్లగడ్డ సత్తిబాబు,నేదునూరి రాజ్ కుమార్, యార్లగడ్డ ప్రకాశరావు,ఎన్.పెద్దిరాజు, టి.రమణ,బి.దావీదు, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కె.పెదపూడిలో ఎం.ఎల్.హెచ్.పి. పి. శ్రావణిని కులం పేరుతో దూషించి, విధులకు ఆటంకం కలిగించిన వార్డు సభ్యుడు రాజారావుపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని,అలాగే రాజారావుకు సహకరించిన హెల్త్ సూపర్వైజర్ నెల్లి మధుబాబుపై చర్యలు తీసుకునేందుకు శాఖాపరంగా కృషి చేయాలని ముక్కామల పీహెచ్ సీ వైద్యులకు దండోరా నాయకుల వినతి పత్రం అందజేశారు.

## హాస్టల్లో ఆహారం,
## విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో
## ఉంచుకోవాలి
# దేవాదుల

**అమలాపురం టౌన్, మార్చి 11 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రాష్ట్ర ఎన్ జే పీ పార్టీ అధ్యక్షులు కడియం సూరిబాబు ఆదేశాలు మేరకు ఎన్ జేపీపార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు అమలాపురం మద్దాలారిపేటలోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహము నెంబర్ 3 అధ్యక్షులు ఆహార తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా దేవాదుల మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శ్రద్ధ టీసుకొవాలన్నారు. ప్రస్తుత వైరల్ జ్వరాలు, రొంపలు, దగ్గులు, గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుసుమ నరసింహారాజు, బొల్లోజు రాజేష్,గున్నేపల్లి భీమశంకరం, గంటి చిరంజీవి,జి శ్రీకాంత్ వర్మ, సాదె కృష్ణ అంబేద్కర్, సిర ప్రేమ్ కుమార్, గిడ్డల సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలకు
# తల్లిదండ్రులు సహకారం కావాలి

### హెచ్ఎం సుబ్రమణ్యేశ్వరి

**రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త :** గిరిజన విద్యార్థినులు పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు పొంది, ఉన్నత లక్ష్యాలకు చేరడానికి తల్లిదండ్రులు సహకారం అవసరమని ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో శనివారం హెచ్.ఎం సుబ్రమణ్యేశ్వరి అధ్యక్షతన తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులను సెలవులకు తీసుకొని వెళ్ళవద్దని అన్నారు. విద్యార్థినులను చూడటానికి వచ్చే తల్లిదండ్రులు బయట నుండి తినుబండారాలు కాకుండా పళ్ళు తీసుకొని వస్తే ఆరోగ్యరీత్యా మంచిదన్నారు. ఉపాధ్యాయురాలు లక్ష్మీబాయి మాట్లాడుతూ



సమయపాలన, సకాలంలో విద్యాబోధన, పోషక విలువల గల ఆహారం, వ్యాయామం వంటి కార్యక్రమాలు తమ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి, మహిళా ఉపాధ్యాయు లు శాంతిపాప, లక్ష్మీబాయి, స్రవంతి, గౌతమి, సత్యవతి, ఫ్లొరెన్స్ మణి, నళిని, జాస్మిన్, రాజ్యలక్ష్మి, లక్ష్మీ, వార్డెన్ వరలక్ష్మి, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

# అధికారుల ఉపాధ్యాయులను వేధించడమే లక్ష్యమా

- యూటిఎఫ్ నిరసన

**అమలాపురం టౌన్, మార్చి 11 ప్రభాతవార్త :** అమలాపురంలో గడియార స్తంభం సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు యూటీఎఫ్ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం సిపిఐ పార్టీలు మద్దతు తెలియజేసి ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఉపాధ్యాయులను వేధించడమే లక్ష్యంగా పెట్టుకొని,ఉపాధ్యాయులను మానసికంగా కృంగదీసే దానికి కంకణం కట్టుకొని మరణించే వరకు వేధింపులు చేస్తున్నారు. ఇటీవలకాలంలో ఉపాధ్యాయుల మరణాలే ఋజువులుగా ఉన్నాయి. ప్రభుత్వం




ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలు సకాలంలో ఇవ్వలేదు. దానికి ఉపాధ్యాయులనే బాధ్యుల్ని చేస్తున్నారు. పిల్లవాడు బడికి రాకపోయిన, హోమ్వర్క్ చేయకపోయిన ఉపాధ్యాయుడుకే షోకాజ్ నోటీసులు ఇస్తున్నారు. అనారోగ్య కారణంచే అత్యవసర సెలవులు కూడా ఇవ్వకుండా అధికారుల వేధింపులను తట్టుకోలేక ఉపాధ్యాయులు ప్రాణాలను కోల్పోతున్నారు.

ఇలా వేధింపులకు గురిచేస్తున్న అధికారులపై హత్యానేరం క్రింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు . నిరసన ప్రదర్శనలో వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు నాయకులు కట్టాసురేష్ కుమార్ కెసురేష్ పి సురేంద్ర పెన్నాడ శ్రీనివాసరావుపి మురుగేశ్వరరావు టి దుర్గాప్రసాద్ జివి రమణ ఏ కాశీవిశ్వేశ్వరరావు చంద్రకళా పిఎస్ సిరోమని సిహెచ్ రూత్ మేరీ సిపిఎం సిపిఐ నాయకులు జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు కె సత్తిబాబూ వసంత్ కుమార్ పి రామచంద్రరావు జి దుర్గాప్రసాద్ ఎస్ సూర్యనారాయణ కె మోహన్ రావు పాము బాలయ్య నిమ్మకాయల శ్రీనివాసరావు తాడి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల

# నిర్వహణకు

## పటిష్ట ఏర్పాట్లు చేయాలి

పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రెగ్యులర్ ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్మీడియెట్) పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రెగ్యులర్ పదో తరగతి పరీక్షలు 136 కేంద్రాల్లో జరగనున్నాయని వాటిలో 99 బీ కేటగిరీ సెంటర్లు, 37 సీ కేటగిరీ సెంటర్లు ఉన్నట్లు వివరించారు. ఈ పరీక్షలు రాసేందుకు 29,988 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గం. నుంచి 12.45 గం. వరకు పరీక్షలు జరగనున్నాయని వెల్లడించారు. అదే విధంగా ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్) పరీక్షలు మధ్యాహ్నం 2.30 గం. నుంచి 5.30 గం. వరకు జరగనున్నట్లు తెలిపారు. వీటికి 7,341 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు వివరించారు. పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గరి నుంచి జవాబు పత్రాలను తిరిగి పంపేవరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఆర్టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని డీఆర్వో అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ జిల్లా డీఈవో కేఎన్‌వీఎస్ అన్నపూర్ణ, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకటరమణ, డీపీవో ఆర్.విక్టర్, మెడికల్ ఆఫీసర్ డా. పావని, ఎంహెచ్‌వో డా. పృథ్వీచరణ్ తదితరులు హాజరయ్యారు.

# త్వరలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అప్పగింత

**కాకినాడ సిటీ, మార్చి 11,(ప్రభాతవార్త) :** మార్చి నెలాఖరుకల్లా టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించేలా ఏర్పా ట్లు చేయాలని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధికారులను కోరారు. శనివారం ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, వివిధశాఖల అధికారులతో కలిసి పర్లోపేట టిడ్కో గృహాల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ మౌళిక సదుపాయాల కల్పన, ఇళ్ళ నిర్మాణ ప్రగతి, రుణాల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. నిర్మాణాల పరిశీలించారు. టిడ్కో ఇళ్ళలోపల అంతర్గతంగా చేపట్టాల్సిన విద్యుదీకరణ, ప్లంబింగ్ తదితర పనులను ఆరా తీశారు. ఇళ్ళకు ఏర్పాటు చేయాల్సిన పైపులైన్లు, ఇతర నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ గతంలోనే చెప్పిన విధంగా 2056 ఇళ్ళకు గాను మార్చి నెలాఖరునాటికి 1152 ఇళ్ళను తొలివిడతలో లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు.
వీరంతా ఏప్రిల్ మొదటివారంలో కానీ, రెండవవారంలోకానీ గృహప్రవేశాలకు సిద్ధం కావాలన్నారు. మిగిలిన రెండవ విడత ఇళ్ళను ఏప్రిల్ నెలాఖరునాటికల్లా లబ్ధిదారులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీపీఆర్వో మానే కృష్ణమోహన్, టిడ్కో ఈఈ రీటా, సిటీ మిషన్ మేనేజర్ వెంకటరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసుపల్లి కృష్ణ, స్థానిక నాయకులు మట్టపర్తి రఘు, సింగ్, పరశురామ్, సీతారామ్, దిబ్బాడ పెదబాబు తదితరులు ఉన్నారు.

## ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు..

ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.
వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను స్థానికులకు వివరించి కర పత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలన్నారు. నాలుగేళ్ల నుంచి అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్షేమ కార్యక్రమాల పేరున జగన్ పది రూపాయలు ఇచ్చి ప్రజల నుండి వంద రూపాయలు రాబడుతున్నారు అని దుయ్యబట్టారు. ప్రభుత్వ హయంలో తూరంగి గ్రామంలో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లు వేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజలు 2024 స్థానిక ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాసలపు కన్నబాబు, మిరపల సూర్యప్రకాష్, మాల్లాడి రామచంద్ర రావు,మల్లాడి నూకరాజు, కర్రి జాన్ ప్రసాద్, ఓలేటి దేవ కుమార్, కొల్లుబోయిన రామకృష్ణ, సీరపు చిన్నారెడ్డి, దామ కాసు, రచ్చా కాసు, బొడ్డు కాటరాజు, మల్లాడీ శామ్యూల్, పాలెపు చిన్న, తిరుమాడి రమేష్, పినపోతు కిరణ్, గేదెల రాజు,జామి సత్తిరాజు, సంగాడి గణేష్, బొజ్జా భవానీ సాంబ శివ రావు, పలివెల గాయత్రి, గుత్తుల లక్ష్మి, కోన వెంకట లక్ష్మి, కరప మాజీ జెడ్పీటీసీ బుంగ సింహాద్రి, చాట్ర ఇమ్మానుయేలు, వై సుకుమార్, అచ్యుత్, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## జగన్ పాలనలో మహిళలకు పెద్దపీట

పేర్కొన్నారు. పార్టీ పదవుల విస్తరణలో బాగంగా జమ్మలమడక నాగమణి కు రీజనల్ కో ఆర్డినేటర్ పదవి భాద్యతలు కేంద్ర కార్యాలయం ప్రకటించిన నేపథ్యంలో శనివారం రూరల్ నియోజకవర్గంలో 49 డివిజన్ లో ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగమణి మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా ప్రారంభించిన తనను గుర్తించి వైసిపి పార్టీ మహిళా వింగ్ 5 జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ నియమించటం తనపై నమ్మకంతో కో ఆర్డినేటర్ పదవిని ఇవ్వటం పట్ల పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికు,రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకు, స్టేట్ రీజనల్ ఇన్చార్జ్ మిథున్ రెడ్డికు, పార్టీ సీనియర్ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డికు, వైవి సుబ్బారెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వైసిపి పాలన వచ్చిన తరువాత గతంలో ఎన్నడూ చూడని మహిళా సాధికారత పెరిగిందనీ, ముఖ్యంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో మహిళకు పెద్దపీట వేసారనీ, అదే విధంగా రాజ్యంగ పదవులలో సైతం మహిళకు దాదాపు 50 శాతం మించి పదవులు మహిళకు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చారనీ, అన్నారు. ఇంత మంది మహిళలు అండగా ఉన్న పార్టీలో తనకు ఒక సముచితమైన పదవి ఇవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న కాలంలో తన రీజనల్ పరిధిలో ప్రతీ నియోజకవర్గంలో పర్యటించి ఆ ప్రాంతల నాయకులతో కలిసి మహిళలను మరింత చైతన్య పరుస్తానని అన్నారు. చంద్రబాబు,తనయుడు లోకేష్ యాత్రలు వృధా ప్రయాస అని రాష్ట్రంలో వంద శాతం ప్రజలు వైసిపి పార్టీను ఆదరిస్తున్నారనీ, జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారనీ అన్నారు. అధిష్టానం సూచనలు, సలహాలతో నాయకులు సమన్వయంతో పార్టి మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానని జమ్మలమడక పేర్కొన్నారు.

## పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు అదే విధంగా ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రెగ్యులర్ ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ (ఎస్ఎస్-సీ, ఇంటర్మీడియెట్) పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 41,817 మందికి 60 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామని, అదే విధంగా రెగ్యులర్ పదో తరగతి పరీక్షలు 136 కేంద్రాల్లో జరగనున్నాయని, ఈ పరీక్షలు రాసేందుకు 29,988 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు నుంచి పరీక్ష పూర్తయిన అనంతరం సమాధాన పత్రాలను తిరిగి తపాలాకార్యాలయాలకు చేర్చే వరకు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, 144 సెక్షన్ విధింపు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జెరాక్స్ కేంద్రాలు, ఫొటో స్కానింగ్ కేంద్రాలను పరీక్ష సమయాల్లో మూసివేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని.. ముఖ్యంగా ఎస్సీ, బీసీ, ఇతర సంక్షేమ హాస్టళ్ల నుంచి ప్రయాణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక చికిత్స కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అదే విధంగా పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి 12.45 గం. వరకు జరగనున్నాయని వెల్లడించారు. ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్) పరీక్షలు మధ్యాహ్నం 2.30 గం. నుంచి 5.30 గం. వరకు జరుగుతాయని, విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులెవరూ తమతో పాటు సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలు, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు తెచ్చేందుకు అనుమతి లేదన్నారు. అలాగే పరీక్షా నిర్వహణలో పాల్గొనే ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ సెల్‌ఫోన్‌లతో పరీక్షా గదుల్లోకి వెళ్ళరాదని, వాటిని పరీక్షా సమయం ముగిసే వరకు విధిగా చీఫ్ సూపరింటెండెంట్ కస్టడీకి అప్పగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, డీఎస్పీ అంబికా ప్రసాద్, ఆర్జేడీ జి.నాగమణి, డీఈవో కేఎన్‌వీఎస్ అన్నపూర్ణ, డీవీఈవో జీజీకే నూకరాజు, ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, మెడికల్ ఆఫీసర్ డా. పావని, పోస్టల్ అధికారి జానకిరామ్ తదితరులు హాజరయ్యారు.

## అగ్ని బాధితులను ఆదుకోండి, లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా : బర్ల బాబురావు

**కోరుకొండ మార్చి11(ప్రభాతవార్త) :** కోరుకొండ మండలం జంభూపట్నం గ్రామానికి వెళ్లే మలుపులో ఇటీవల అగ్నికి ఆహుతై ఇల్లు కాలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షాన ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం మూడు దశాబ్దాలుగా బలహీన వర్గాలకు చెందిన కార్మికులు కమ్మరి కొలిమి పెట్టుకుని రైతులకు ఉపయోగపడే కత్తులు పారలు గుణపాలు చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నారని, రెండు వారాల క్రితం అగ్ని ప్రమాదం వారి జీవితాలను రోడ్డున పడేసిందని,అగ్ని ప్రమాదం వల్ల విలువైన సామాగ్రి కాలిపోయి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు.అయినా ప్రభుత్వం నుంచి అగ్ని ప్రమాద బాధితులకు పరిహారం లేకపోగా తిరిగి అక్కడ నుండి పాకలను తొలగించాలని అధికారులు ఒత్తిడి చేయడం చాలా దురదృష్టకరమన్నారు. తక్షణం ప్రభుత్వం నుండి అగ్ని బాధితులకు సహాయం అందించడమే కాకుండా తిరిగి వారు శాశ్వతంగా అక్కడ పాకలు నిర్మాణం చేసుకునే దానికి అనుమతులు ఇవ్వాలని, లేదు అంటే 15 రోజుల తర్వాత అగ్ని బాధితులు ఎవరైతే ఉన్నారో వారితో కలిసి కోరుకొండ పంచాయతీ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడం జరుగుతుందన్నారు.



## ఇటుకల పరిశ్రమకు తోడ్పాటును నిస్తాం

### - కార్పొరేషన్ కమిషనర్ రమేష్ - కొమరగిరి లేఅవుట్ సందర్శన

**కాకినాడ సిటీ, మార్చి 11,(ప్రభాతవార్త) :** నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో కొమరగిరి లేఅవుట్‌లో గృహ నిర్మాణాలకు అవసరమైన మేరకు సరఫరా చేసేలా ముందుకు వచ్చే ఇటుకల పరిశ్రమలకు పూర్తి తోడ్పాటును అందిస్తామని కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. శనివారం ఆయన ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, అధికారులతో కలిసి కొమరగిరి లేఅవుట్ ను సందర్శించారు. అక్కడ గృహనిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 9వేల మందికి పైగా గృహనిర్మాణ లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం ఇప్పటికే అగ్రిమెంట్ పూర్తి చేశారన్నారు. మూడువేలకు పైగా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో పెద్ద ఎత్తున జరుగుతోన్న గృహనిర్మాణాలకు ఎటువంటి అవరోధం లేకుండా అవసరమైన అన్ని సదుపాయాలను లేఅవుట్ ప్రాంగణంలో కల్పించేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇటుకల పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వచ్చేవారిని ప్రోత్సహించే అక్కడే స్థలాలు కేటాయించడంతోపాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, మంచినీరు వంటి మౌళిక సదుపాయాల కల్పనపై కూడా ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకు వెళ్ళి పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. మరీ ముఖ్యంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నవారికి విద్యుత్, నీటి కనెక్షన్లను వెనువెంటనే ఇచ్చేలా ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని కోరారు. జియో ట్యాగింగ్ పూర్తి చేయాల్సిన ఇళ్ళపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. అదనపు కమిషనర్ సీమెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ గృహనిర్మాణాలకు ప్రస్తుతం అనువైన సమయమని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులను ప్రోత్సహించి పనులు వేగవంతం చేయాలన్నారు. సాంకేతిక పరమైన అవరోధాలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చునని కోరారు. ఈ కార్యక్రమంలో వీరివెంట గృహనిర్మాణశాఖ డిఈ సత్యనారాయణరెడ్డి, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, గృహనిర్మాణాలు చేస్తున్న జేఎన్ఆర్ కనస్ట్రక్షన్స్, ఐషాన్ ఇన్‌ఫ్రా ప్రతినిధులు, వివిధశాఖల సిబ్బంది ఉన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత దంపతులు..

**రాజమహేంద్రవరం మార్చి 11, ప్రభాత వార్త బ్యూరో :** వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత శనివారం తెలియచేశారు. ప్రముఖ పుణ్యక్షేత్ర మైన వాడపల్లిలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామిని జిల్లా కలెక్టర్ మాధవీలత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ కమిటీ, అర్చకులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలకడం జరిగింది. అనంతరం పూజారులు సమక్షంలో అర్చన చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకోవడం జరిగిందన్నారు.



## సత్య దేవా నర్సరీని సందర్శించిన విదేశీ బృందం

**కడియం, మార్చి11(ప్రభాతవార్త) :** తూర్పుగోదావరి జిల్లా కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీమేన్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లా చంటియ్య కు చెందిన శ్రీ సత్యదేవా నర్సరీని విదేశీ ఉన్నతాధికారుల బృందం శనివారం సందర్శించింది .బంగ్లాదేశ్ కి చెందిన సెక్రటేరియట్ అధికారులకు నర్సరీ యజమానులు చంటియ్య,పెదసత్యన్నారాయణ,డాక్టర్ పుల్లా రామకృష్ణ లు ఘన స్వాగతం పలికారు . బంగ్లాదేశ్ మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ డిప్యూటీ సెక్రటరీ ఫిరోజ్ ఏ ఎల్ మమూన్ ,రీజనల్ కమ్యూనిటీ ప్రాజెక్టు మేనేజర్ సమూద్దిన్, బంగ్లాదేశ్ ఉద్యానవన శాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ జమాలుద్దీన్, ఫ్లోరికల్చరల్ కార్యదర్శి డాక్టర్ ఫిరోజ్ ఖాన్లు ఈ బృందంలో ఉన్నారు.వారికి కడియం నర్సరీల ప్రాముఖ్యత ను కేంద్ర ఫ్లోరీకల్చర్ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ టి. జానకిరామ్ వివరించారు. ఇక్కడి నర్సరీ రైతుల కృషిని వివరించారు. పెద్దగా చదువుకోకపోయినా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోయినా విదేశీ మొక్కలను సైతం దిగుమతులు చేసుకొని నర్సరీ రంగ విఫణిలో రారాజులు గా వెలుగుతున్న నర్సరీ రైతుల ను బంగ్లాదేశీయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంతాన్ని, స్థానిక రైతులను ప్రపంచం ఆదర్శంగా తీసుకోవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. సత్యదేవా నర్సరీ లో మొక్కల ఉత్పత్తి, అమ్మకాలను గురించి అడిగితెల్సుకొన్నారు.మొక్కల గ్రేడింగ్ విధానం వాటిని అమర్చిన తీరును వారంతా మెచ్చుకొన్నారు.విదేశీ బృందం తో పాటు డాక్టర్ వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్సిటీ అధికారులు డాక్టర్ ఈ. కరుణశ్రీ ,డాక్టర్ ఏ వీ ఓ దొరాజీరావు తదితరులు పాల్గొన్నారు

## 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా

# నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా.మాధవీలత




**రాజమహేంద్రవరం మార్చి 11, ప్రభాత వార్త బ్యూరో :** జిల్లాలో 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎస్.ఎస్. సి, ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వాహణా ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టరు మాధవీలత అనుబంద శాఖల అధికారులతో కలసి హాజరయ్యారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ కె. మాధవీలత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు -2023 ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించనున్నారని, పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 126 పరీక్ష కేంద్రాల్లో 26,129 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అందులో బి క్యాటగిరిలో 98 కేంద్రాలు, సి క్యాటగిరిలో 28 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయన్నారు. ఇందులో ఎస్ ఎస్ సీ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు బాలురు 11477 మంది, బాలికలు 11255 మంది మొత్తం 22732 మంది, ప్రయివేట్ విద్యార్థులు బాలురు 2041 మంది, బాలికలు 1356 మొత్తం 3397 మంది కాగా వెరసి మొత్తం 26,126 మంది పరీక్షలు వ్రాసేందుకు హాజరు కానున్నారని తెలిపారు. అలాగే పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా ఏప్రిల్ 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనున్నాయన్నారు. ఇందులో ఓపెన్ స్కూల్ ఎస్ఎస్ సి పరీక్షల కోసం జిల్లాలో 99 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఆయా పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.
జిల్లాలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు 37288 మంది విద్యార్థులు 47 కేంద్రాల్లో పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.ఇందులో కొవ్వూరు డివిజన్ లో 10,374 మంది, రాజమహేంద్రవరం డివిజన్ లో 26931 మంది విద్యార్థులు హజరు కానున్నారన్నారు.
10వ తరగతి (ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలు -2023)
ఇంటర్మీడియట్ పరీక్షలను ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా నిర్వహించాలని, కొత్త జిల్లాలో జరుగుతున్న మొదటి పరీక్షలను విజయవంతం చేసేందుకు అధికారులంతా నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్ష హాల్లోకి ఏ విధమైన సెల్ ఫోన్ లు తీసుకురాకుండా చూడాలని, సిబ్బంది కూడా ఎవరు సెల్ ఫోన్ తీసుకురాకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకునేలా సమయానికి ఉదయం, మధ్యాహ్నం ఆర్టీసీ బస్సులు నడపాలని, ఎండలు ఎక్కువగా ఉంటాయని, తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎంలను ఏర్పాటు చేయాలని, 108 వాహనం అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద తాగునీరు, తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. పరీక్ష జరిగే రోజుల్లో కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్షలను తనిఖీ చేయాలన్నారు. విజయవంతంగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు సహాయ సహకారాలు అందించాలన్నారు.
ఈ సమావేశంలో అడిషినల్ ఎస్పీ ఎం.రజనీ , ఆర్ ఐ ఓ ... ఏఎల్ ఎన్ నరశింహరావు, ఆర్జేడీ ఐ. శారద, ఏవిఎస్ సుబ్రహ్మణ్యం, డిఈఓ ఎస్. అబ్రహం, డి.వి.ఈ ఓ, జె. వి. ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## ఖైదీలకు ఉచిత హెూమియో వైద్యం

**రాజమహేంద్రవరం మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో** : డాక్టర్. అల్లు రామలింగయ్య ప్రభుత్వ హెూమియోపతి వైద్య కళాశాల ఆసుపత్రికి చెందిన వైద్య బృందం కారాగారం లోని ఖైదీలకు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు జైలు పర్యవేక్షణాధికారి యస్. రాజారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో వివిధ రుగ్మతలతో బాధపడుచున్న వ్యాదిగ్రస్తులకు హెూమియో వైద్య చికిత్స ను అందించారు. సుమారుగా 210 మంది కి పైగా ముద్దాయిలు వారి యొక్క అనారోగ్య సమస్యలకు హెూమియో చికిత్స చేయించుకున్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పీవీ హరినాధ్, డా మార్కండేలు, డా,శ్యాం ప్రసాద్ , డా. శ్యామల రావు , డా. గణేష్ మరియు ఇంటర్న్ షిప్ పొందుతున్న హెూమియో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కారాగార పర్యవేక్షణాధికారి అధ్యక్షత వహించగా ఉప పర్యవేక్షణాధికారి వారి సహాయ సహకారాలు అందిచారు. ఈ సందర్భం గా ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హెూమియో ఔషదములు ముద్దాయిలకు ఉచితముగా వారి వారి సమస్యలకు అనుగుణం గా ఇవ్వటం పట్ల యస్ రాజారావు హర్షం వ్యక్తం చేశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య యత్నం

**ముమ్మిడివరం మార్చి 11 ప్రభాతవార్త** : ముమ్మిడివరం కోర్టు సమీపంలో ఒక నిందితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ముమ్మిడివరం మండలం గేదెలంక కు చెందిన నిమ్మన మణికంఠ శుక్రవారం ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు మణికంఠ పై 2014లో ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కావడంతో కోర్టు వాయిదాలకు సక్రమంగా హాజరు కాకపోవడంతో అతనిపై అరెస్టు వారెంట్ ఉంది ఇది ఎలా ఉండగా గంజాయి కేసులో ఇటీవల గేదెలంక గ్రామంలో పట్టుబడిన ఒక వ్యక్తితో మణికంఠకు పరిచయం ఉండటంతో పోలీసులు అతనిపై విచారణ నిర్వహిస్తున్నారు దీంతో గత వారం రోజులుగా మణికంఠ పరారీలో ఉన్నాడు శుక్రవారం కొర్టు వద్ద తను కూడా తెచ్చుకున్న పురుగుల మందు తాగి హైడ్రామా సృష్టించాడు దీంతో అతని పోలీసులు అంబులెన్స్ అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## అటవీ ప్రాంతంలో సారాబట్టీపై దాడి చేసిన పోలీసులు : 10 లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్టు



**రాజవొమ్మంగి, మార్చి11, ప్రభాతవార్త** : శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామ శివారున నర్సీపట్నం వైపు వెళ్లే రోడ్డు ప్రక్కన రిజర్వు అటవీ ప్రాంతంలో సారా బట్టిపై రాజవొమ్మంగి ఎస్ఐ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. కొండపల్లి గ్రామానికి చెందిన బట్టి నిర్వాహకుడయిన బీరబోయిన రాజానరేంద్ర నుండి 10 లీటర్ల సారాతో పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్.ఐ అన్నారు. 50 లీటర్ల బెల్లపు ఊట, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని ఎస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ రమణ, సిబ్బంది విధులను నిర్వహించారు.

## ఆలమూరు ఎస్ఈబీ సీఐగా అరుణమ్మ

**మండపేట మార్చి 11, ప్రభాత వార్త** : కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు ఎస్ఈబి (ఎక్సైజ్) సర్కిల్ ఇన్స్పెక్టర్గా సిహెచ్ అరుణమ్మ బాధ్యతలు చేపట్టారు. వీరు తిరుపతి నుండి బదిలీపై వచ్చి ఆలమూరు ఎస్ఈబీ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలమూరు ఎస్ఈబీ సర్కిల్ పరిధిలో నాటు సారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు అరికట్టడంలో కొట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే నాటు సారా అమ్మినా కలిగి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# బాల్య వివాహల పై అవగాహన సదస్సు, ర్యాలీ

**కాట్రేనికోన మార్చి11 ప్రభాతవార్త** : బాల్య వివాహాలు నియంత్రించేదుకు ప్రజలలో అవగాహన అవసరం అని డా. బి . ఆర్ . అంబేడ్కర్ కోనసీమ జిల్లా డి. ఆర్. డి. ఏ . ప్రాజెక్టు మేనేజర్ , నాడు నేడు నోడల్ ఆఫీసర్ జి . విజయ్ కుమార్ అన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ డా . వి. శివ శంకర్ ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన సదస్సు జరిగింది. మండల ఏ.పి.యం యం. వేంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో విజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహం జరగడం వలన ఆరోగ్య సమస్యలు , కుటుంబ సమస్యలు, సామాజిక నష్టాలు ఏర్పడతాయి అన్నారు. రక్త హీనత అవయువాలు సరిగ్గా లేని బిడ్డలు జన్మించడం మాతా శిశు మరణాలు లైంగిక వ్యాదులు గర్భ స్రావము వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి కుటుంబములో ఆధారణ లేకపోవడం వంటి సమస్యలు కలుగుతా యాన్నారు. చట్ట ప్రకారం ఆడ పిల్లకు 18 సంవత్సరాలు మగ పిల్లవాడికి 21 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత మాత్రమే వివాహం జరపాలన్నారు. బాల్య



వివాహాలు జరగనీయకుండా మహిళలు అడ్డుకోవాలి అన్నారు. అవగాహన సదస్సు అనంతరం ప్రజలను చైత్యన్యాం పరిచేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి. సి. ఎస్ . విజయ లక్ష్మీ గ్రా మైక్య సంఘం ప్రతినిదులు పా లేపు వీర వేణి, కర్రీ ధనావతి మల్లాడి సీత రామ లక్ష్మి ,విఓఏ లుపా లేపు బేబీ ,మల్లాడిధన జ్యోతి,డి. కాసు వేణి ,దోమ దుర్గ ,పి. సత్య వేణి అదిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దళితులకు అండ తెలుగుదేశం పార్టీ జెండానే : సత్యానందరావు

### వైసీపిని వీడి టిడిపిలో చేరిన పలువురు దళితులు

**కొత్తపేట మార్చి 11, ప్రభాత వార్త** : దళితులకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని తెలుసుకున్న దళిత సోదరులంతా వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నారని కొత్తపేట టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గం అవిడి గ్రామానికి చెందిన పలువురి దళిత యువతకులు చిల్లి ప్రసాద్ అద్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. వారికి సత్యానందరావు వాడపాలెం గ్రామంలోని తన స్వగృహం నందు టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత సోదర,సోదరీమణుల అభివృద్ధికి కోసం అంబేద్కర్ హక్కుగా ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులను,యస్సీ కార్పొరేషన్ ని సైతం జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. విదేశీ విద్య,ఇన్నోవా కార్లు వంటి పథకాలతో దళిత వాడల్లో వెలుగునింపిన చంద్రబాబునాయుడు గారిని దళితులంతా గుర్తించారని అన్నారు. అధికార పార్టీని వీడి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో చేరడానికి కారణం ఇదేనని సత్యానందరావు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి



దళితులకు సమన్యాయం జరగాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలోను, నియోజకవర్గంలోనూ గెలిపించుకోవాలని వచ్చే ఎన్నికలలో కచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని సత్యానందరావు ధీమా వ్యక్తం చేసారు. కార్యకర్తలకు ఏకష్టం వచ్చిన అండగా వుంటానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, రెడ్డి తాతాజీ, అయిరెడ్డి రామారావు, తోరం బోసు, విళ్ళ మారుతీ, చిల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

### మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త)** : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల యందు డిజిటల్ అవగాహన మరియు స్త్రీలు ఋతుక్రమ పరిశుద్ధత అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం లో గల జి.ఎస్.ఎల్. హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డా. వై. అన్నపూర్ణ, డా. అపర్ణ చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు నెలసరిలో వచ్చే సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మరియు ఆ సమయంలో వచ్చే మార్పులు ఆరోగ్య సమస్యల పై సవివరంగా వివరించారు. అదే విధంగా స్త్రీ పట్ల సమాజంలో జరుగుతున్న వివిధ రకాలైన అఘాయిత్యాలను డి రక్షణ కల్పించుటకు ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు ఆవిష్కరించిన నూతన యాప్ లపై సరైన అవగాహన కలిగి ఉండాలని కోరారు. దిశ చట్టం,దిశా యాప్,రక్షక్ యాప్, హిమ్మత్ యాప్ మొదలైన డిజిటల్ యాప్ ల గురించి వాటి




వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం ముఖ్య అతిధులను ఆదిత్య యాజమాన్యం తరపున దుశ్శాలువా,జ్ఞాపికను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకుని చేయూత ఇవ్వడమే తదేకం ధ్యేయం

### జనసేన ఆవిర్భావసభ మచిలీపట్నం జయప్రదం చేయాలి

**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త)** : నిరుపేదలను ఆదుకుని చేయూత ఇవ్వడమే తదేకం ఫౌండేషన్ ధ్యేయమని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.మురారిగ్రామంలో ఇటీవల గాయపడి కుడికాలు తొలగించిన గాడి చంద్రరావుకి జనసేన నాయకులు మండల ప్రధానకార్యదర్శి గ్రంది సుబ్రహ్మణ్యం ఆద్వర్యంలో తదేకం పౌండేష్ వారి సహాకారంతో జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ చేతులమీదుగా ముడు చక్రాల సైకిల్ అందజేశారు. అనంతరం బుదిరెడ్డి శ్రీనివాస్ చేతులమీదుగా ఆవిర్భవ సభ చలో మచిలీపట్నం పోస్టర్ ని ఆవిస్కరణ చేసారు.మచిలీపట్నంలో జరగభోయే 10వ ఆవిర్భావ దినోత్సవము చాలా ప్రత్యేకమైనదని పవన్ కళ్యాణ్ భవిష్యత్తు కార్యాచరణపై ప్రసంగిస్తారని చేశారు. మన నియోజకవర్గ అన్ని గ్రామాల నుండి కూడా పెద్ద ఎత్తున మనం అందరం పాల్గొనాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ నాయకులు పాలిశెట్టి సతీష్, సత్తి సోమరాజు, జనసేన గ్రామ అధ్యక్షులు తిక్కిశెట్టి




రామాంజనేయులు, ఉపాధ్యక్షులు . రాజు, రమణ, మహేష్, .మణికంఠ, గ్రామ ఎస్.సి సెల్ అధ్యక్షుడు . దుర్గాప్రసాద్, రాజేష్, రాంబాబు, మలేశ్ , వెంకన్న, వీరబాబు, కిషోర్, ,రాంబాబు, . సత్య తదితరులు పాల్గొన్నారు



## స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలు స్టార్ట్

**అమలాపురం టౌన్, మార్చి 11 ప్రభాతవార్త** : స్టానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పినిపే శ్రీకాంత్ ఏపి రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడలను ఉద్దేశించి శ్రీకాంత్ మాట్లాడుతూ. ఇటువంటి పోటీల వలన క్రీడాకారులకు చక్కటి ఆరోగ్యంతో పాటు. క్రీడా రిజర్వేషన్లు పొందటానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ పోటీల చైర్మన్ మరియు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీల వలన క్రీడా అవగాహన ఉంటాదని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు సంసాని బుల్లి నాని, జిల్లా బీసీ సెల్ వైస్సార్సీపీ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, పోటీల ఆర్గనైజర్ చెలు బోయిన శ్రీనివాసరావు, ఎనుముల . కృష్ణ పద్మరాజు, వంటెద్దు5 వెంకన్న నాయుడు, చిట్టూరి పెద్దబాబు, నాగారపు, వెంకటేశ్వరరావు, నగబేరి కృష్ణమూర్తి, జిల్లా పరిషత్ స్కూల్ హెచ్ఎం శ్రీమతి రాజరాజేశ్వరి, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మెంబర్స్ ఎస్. కోటేశ్వరరావు, జి వెంకటేశ్వర్లు, బి. బద్రి. మొదలు వారందరూ పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి 200 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనడం విశేషం.

## రాజా చిత్రపటం వద్ద నివాళులర్పించిన నియోజకవర్గ యువత అధ్యక్షులు

**శంకవరం మార్చి 11 ప్రభాతవార్త** : జిల్లా నలు మూలలు నుండి పార్టీలకు అతీతంగా రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు తో పాటు వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్య లో ప్రత్తిపాడు లో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్బివరుపుల రాజాచిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించడం జరుగుతుంది శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు. కీర్తి సుభాష్ చిత్రపటం వద్ద పూలమాలు వేసిన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ రాజన్న లేరన్న వార్త జీర్ణించుకోలేకపోతున్నామన్నారు ఆయన మృతి పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు రాజా సతీమణి సత్య ప్రభ పలకరించి మేమంతా మీ వెనుక ఉన్నామని దైర్యం గా ఉండాలి అని చెప్పారు.. ఆయన వెంట కీర్తి సురేష్ అధిక సంఖ్యలో వజ్ర కూటం గ్రామస్తులు యువత పాల్గొన్నారు



## భారీ వాహనాలను వెళ్లనీయవద్దని ఫిర్యాదు

**అల్లవరం, మార్చి 11, ప్రభాతవార్త** : ఓడలరేవు ఓఎన్జీసీ టెర్మినల్ వద్దకు భారీ వాహనాలను ఆర్ అండ్ బీ ప్రధాన రోడ్డు మార్గంలో శిధిలావస్థలో ఉన్న కల్వర్టులపై నుంచి వెళ్లనీయకుండా నిలుపుదల చేయాలని అల్లవరం ఎస్సైకు కొందరు ఫిర్యాదుచేశారు. శిధిలావస్థలో ఉన్న కల్వర్ట్ లపై భారీ వాహనాలు వెళ్లడం ద్వారా అవి కూలిపోయే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తుతుందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే దీనిపై సంబందిత ఆర్అండ్ బీ అధికారులకు ఫిర్యాదు చేశామని, అయితే వారు స్పందించకపోవడం వల్ల హైకోర్టులో రిట్ పిటీషన్ వేయడం జరిగిందని, హైకోర్టు నుంచి అధికారులకు ఆదేశాలు వెలువడ్డాయని తెలిపారు. హైకోర్టు పరిధిలో ఉన్నందున శిధిలావస్థలో ఉన్న కల్వర్టులపై భారీ వాహనాలను వెళ్లేందుకు అనుమతి ఇవ్వవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

## మత్స్య సహాయకుల సమస్యల పరిష్కారానికి కృషి

**యు.కొత్తపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త)** : మత్స్య సహాయకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడుగా చాగంటి పరశురాం పేర్కొన్నారు. కాకినాడ జిల్లా మత్స్య సహాయకుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జరిగిందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన చాగంటి పరశు రాం ఉప్పాడ గ్రామ సచివాలయం -3 లో మత్స్య సహాయకుడిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యక్షురాలుగా పి.మౌనిక, కార్యదర్శిగా మణికంఠ, సంయుక్త కార్యదర్శిగా రాహుల్ చిరుహాస్, కోశాధికారిగా ఏ.వి.వి సత్యనారాయణలు ఎన్నిక కాగా పలువురిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor** : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



◆ సన్‌స్క్రీన్ లోషన్ వాడకుండా అడుగు బయట పెట్టకండి. నిత్యం దీనిని వాడటం వల్ల ట్యానింగ్ బారి నుంచి చర్మాన్ని కాపాడుకోవచ్చు. అలాగే మాయిశ్చరైజర్ కూడా వాడండి. అప్పుడే చర్మం తేమగా, పొడిబారకుండా ఉంటుంది.

◆ నిద్రకు ఉపక్రమించే ముందు ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. మేకప్‌తో ఎట్టి పరిస్థితుల్లోనూ నిద్రించకూడదు.

◆. వ్యాయామం, యోగా లాంటి వాటిని మీ దినచర్యలో ఓ భాగం చేసుకోండి. ఈ కసరత్తులతో రోజంతా ఉత్సాహంగా ఉండటమే కాకుండా చక్కటి ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

# దీంతో అందం, ఆకర్షణీయం!

**మీ వయసెంత? ఇరవైలు దాటి ముప్ఫైల్లోకి అడుగు పెట్టేస్తున్నారా? వయసు పెరగడం అనేది అనివార్యం. తలకిందులుగా తపస్సు చేసినా దానిని ఆపలేం. కాన ఎదిగే వయసును ఆపలేకపోయినా- కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మాత్రం తక్కువ వయస్సు వారిలా కనిపించవచ్చు. మునుపటిలా అందంగా, ఆకర్షణీయంగానే ఉండచ్చు. మరి ఆ చిట్కాలేంటో పాటించి మీరూ 'స్వీట్ థర్టీస్' అయిపోతారా?**

◆ రోజూ ఎనిమిది గంటలు నిద్రపోండి. నిద్రను మించిన సౌందర్య సాధనం లేదు.

◆ ఉదయం వేళ కొద్దిసేపైనా ఆరు బయట ఎండ తగిలేలా పని చేయండి. వ్యాయామం చేస్తే ఇంకా మంచిది. దీనితో విటమిన్ డి సమృద్ధిగా లభిస్తుంది. తద్వారా ఎముకలు దృఢంగా ఉంచుకోవచ్చు.

◆ రోజూ ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగండి. ఇది చర్మ నిగారింపుకి



తోడ్పడుతుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రక్త ప్రసరణను క్రమబద్ధీకరిస్తుంది. శరీరంలోని అన్ని సమస్యలకు ఇది పరిష్కారం చూపుతుందనడంలో అతిశయోక్తి లేదు. నీరు అధికంగా తీసుకోండని సెలబ్రిటీలు ఎందుకు సలహాలిస్తారో ఇప్పుడు అర్థమవుతుంది కదూ



◆ క్రమం తప్పకుండా బరువు చూసుకోండి. అలాగే అవసరమైన వైద్య పరీక్షలు (మమోగ్రామ్, పాప్‌స్మియర్ వంటివి) చేయించరుకోండి. తద్వారా ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవచ్చు. బరువు పెరుగుదలకు సంబంధించి కూడా జాగ్రత్త పడే అవకాశం ఉంటుంది. ◆ తల్లిదండ్రులతో, బంధుమిత్రలతో తరచుగా మాట్లాడుతూ ఉండండి. వాళ్ల బాగోగులను అడిగి తెలుసుకోండి. మనసు విప్పి మాట్లాడండి.

◆ రెండు మూడు నెలలకోసారైనా మసాజ్ చేయించుకోండి. అది మీ శరీరతత్వానికి సరిపడేదిగా ఉండాలి. శరీర కండరాలకు చక్కటి ఉపశమనం లభిస్తుంది. నొప్పులూ గిప్పులూ ఉంటే పరారైపోతాయి. శరీరానికి, మనసుకి చక్కటి రిలాక్సేషన్ లభిస్తుంది.

◆ ఇప్పుడు సమస్త సమాచారం అర చేతిలోనే లభిస్తోంది. సాధ్యమైనన్ని మార్గాల ద్వారా వివిధ అంశాల గురించి మీ విజ్ఞానం పెంచుకోండి. రోజూ కనీసం ఓ గంటైనా ఫోన్‌ను పక్కన బెట్టండి. సోషల్ మీడియానే ప్రపంచంగా భావించండి. ఆ సమయాన్ని ఓ మంచి పుస్తకం చదవడానికో, మీ కుక్క పిల్లలతో గడపడానికో కేటాయించండి. మీ కిష్టమైన డిష్‌ను ఆరగించండి. ఆ తర్వాతే ఇన్‌స్టాగ్రామ్ అయినా.. మరేదైనా ! ❑

# యేళ్ల నాటి కళను బతికించడమే..

**కసూతి.. వందల ఏళ్లనాటి కళ! ఆవిడకి మాత్రం అమ్మ జ్ఞాపకం. కొంతమందికి ఉపాధి చూపిద్దామని చేసిన ప్రయత్నంతో ఏళ్ల నాటి కళను బతికించడమే కాదు. దేశం మొత్తం దాని గురించి మాట్లాడుకునేలా చేశారు. ఆరతి హిరేమత్.. గూర్చి తెలుసుకుందాం.**

బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు ఆర్థికమంత్రి నిర్మలమ్మ కట్టిన ఎరుపు రంగు చీర మేం రూపొందించిందే! కేంద్ర చేనేత విభాగం నుండి కసూతి వర్క్ చేసిన చీరలు కావాలని ఫోన్ వస్తే.. కొన్ని ఎంపిక చేసి పంపాం. వాటిల్లో రెండు నిర్మలమ్మకి నచ్చాయి. అయితే బడ్జెట్ రోజున ఆ చీరలో ఆమె కనిపించే వరకూ ఆ సందర్భం కోసమని తెలియదు. టివిలో చూశాక చెప్పలేని సంతోషం. చోళుల కాలం నాటి కసూతి కళకు దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలన్న ఆశయం ఆరోజు నాకు నెరవేరినట్లు అనిపించింది. గతంలో మోదీ హుబ్లీ వచ్చినప్పుడూ మా కళాకారులు రూపొందించిన శాలువా పంపాం. అప్పుడు ఆయనిచ్చిన ప్రశంసలూ మా కష్టానికి గుర్తింపే! అసలు కసూతిపై నా ఆసక్తికి కారణం మాత్రం అమ్మే! తనది బెల్గాం, నాన్నది బెంగళూరు. అమ్మకి చీరలపై ఈ వర్క్ చేయించుకోవడం అలవాటు. నాకదో చిన్ననాటి జ్ఞాపకం. డిగ్రీ చదివాక ప్రవీణ్‌తో పెళ్లైంది. ఆయన ఉద్యోగరీత్యా ఎన్నో ప్రాంతాలు తిరిగి చివరికి ధార్వాడ్ చేరుకున్నాం. ఓరోజు ఇద్దరు మహిళలు చీరలపై ఎంబ్రాయిడరీ చేసిస్తామంటూ ఇంటికొచ్చారు. నా చిన్నతనంలో కొన్నేళ్లు దార్వాడ్‌లో ఉన్నాం. అప్పుడు వీళ్లే అమ్మకు వర్క్ చేసిచ్చేవారు. గుర్తుపట్టి పలకరించా. ఉపాధి కరవై ఇలా ఇంటింటికీ తిరుగుతున్నారని తెలిసి బాధపడ్డా. వాళ్లకి సాయపడాలని బెంగళూరులోని కొన్ని వస్త్రదుకాణాలకు పరిచయం చేశా. బంధువులు, స్నేహితుల వద్ద చీరలు తెచ్చి వర్క్ చేయడానికి ఇచ్చేదాన్ని.

**గుర్తింపు తేవాలనీ...** అప్పటిదాకా సాయం చేద్దామన్న ఉద్దేశమే! ఇది చోళుల కాలంనాటిది. మామూలుగా డిజైన్ గీసి, ఆపై ఎంబ్రాయడరీ చేస్తారు కదా! దీనిలో అలా కాదు. మనసులోనే అనుకొని కుట్టడం మొదలుపెట్టి చివరి వరకూ పూర్తిచేస్తారు. ఆలయాలు, రథాలు, పల్లకీలు, ఆమర పూలు, నెమల్లే వీటికి స్ఫూర్తి. పైగా వస్త్రానికి ఇరువైపులా ఒకేలా కనిపించడం ఈకళ ప్రత్యేకత. దీని గురించి తెలిశాక, రూపొందించడం వెనుకనున్న కష్టాన్ని చూశాక కసూతిపై గౌరవం పెరిగింది. ఈ సంప్రదాయ కళ అంతరించి పోతోందని తెలిశాక బాధేసింది. దీన్ని కాపాడాలనుకొని 2000లో 'ఆర్తి క్రాఫ్ట్స్' ప్రారంభించా. బెంగళూరు చుట్టుపక్కల గ్రామాల మహిళలకి ఈ కళ నేర్పించడం మొదలుపెట్టా.

**ఉపాధి పెరుగుతోంది..** హస్త కళాకారులకు చేయూతనిచ్చే ప్రభుత్వ సంస్థ 'సెమా (సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ అండ్ మొబిలైజేషన్ ఆఫ్ ఆర్టిసన్స్)'తో కలిశా. కసూతిలో శిక్షణతోపాటు మహిళలకు ఆరోగ భీమా, వారి పిల్లలకు ఉపకారవేతనాలూ కల్పించేవాళ్లం. అంతా గాడిలో పడుతోందనగా కొన్నేళ్లకు ప్రభుత్వ నిధులు ఆగిపోయాయి. ఏం చేయాలా





అనుకుంటున్నప్పుడూ నిఫ్ట్ ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులు మావద్దకు ఇంటర్న్‌షిప్‌కి వచ్చారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ పరిచయం చేశారు. దాంతో దేశవ్యాప్తంగా ఆర్డర్లు మొదలయ్యాయి. బ్యాగులు, టాప్స్, శాలువాలు, బ్లవుజు పీస్‌లపైనా కసూతి ప్రయత్నించాం. అమ్మకాలతోపాటు గుర్తింపూ పెరిగింది. ఇప్పటివరకు వేలమంది మహిళలు మావద్ద శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందుతున్నారు. 300 మంది ఆర్తి క్రాఫ్ట్స్‌లో పని చేస్తున్నారు. అమెరికా, మలేసియా, లండన్, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయ్‌లకూ ఎగుమతి చేస్తున్నాం. ఇద్దరు పిల్లలు, బాబు శివశరణ్ నాకు సహకరిస్తున్నాడు. అమ్మాయి తనుశ్రీ డెంటిస్ట్. కసూతి అంతరించి పోకుండా ఉండటంలో భాగస్వామి అవుతుండటం అదృష్టంగా భావిస్తున్నా. భవిష్యత్తులోనూ కొనసాగిస్తా. ❑

# నొప్పులు తగ్గించే యూకలిప్టస్ !

**సీజన్ మారగానే ముక్కు అదే పనిగా కారడం, దగ్గూ.. ఒళ్లు నొప్పులు వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు చిన్న ఇబ్బందికే మాత్రలు వేసుకోవడం ఎందుకు అనుకునేవారు ఈ యూకలిప్టస్ ఆయిల్‌ని వాడి చూడండి..**



❖ ముక్కు అదే పనిగా కారడం. లేదా దిబ్బడేయడం వంటి జరిగితే కొబ్బరినూనెలో ముడుచుక్కల యూకలిప్టస్ నూనె కలిపి ఛాతీకీ, ముక్కుకు రాసుకుని పడుకుంటే ఉపశమనం లభిస్తుంది. ఈ నూనెని నేరుగా చర్మంపై రాస్తే ఆ మంటకి చర్మంకందిపోతుంది. కాబట్టే ఇలా కొబ్బరి నూనె కలిపి రాయడం. కేవలం కొబ్బరి నూనె అనే కాదు రసాయనాలు లేని ఏ నూనెతో అయినా యూకలిప్టస్ గాఢతని తగ్గించుకోవచ్చు.

❖ ఒళ్లంతా నొప్పులూ, మెడనొప్పీ, కండరాలు పట్టేయడం వంటివి ఉన్నప్పుడు బాదం నూనెలో రెండు చుక్కల యూకలిప్టస్ నూనెని కలిపి నొప్పులున్న ప్రాంతంలో రుద్దితే నొప్పి నుంచి ఉపశమనం దొరుకుతుంది. లేదంటే స్నానం చేసే నీళ్లల్లో రెండు చుక్కల కలిపి చేయండి ఉపశమనం లభిస్తుంది.

❖ ఒత్తిడిగా ఉన్నా తలనొప్పి వేధిస్తున్నా రెండు చుక్కలు జేబురుమాల్లో వేసుకుని వాసన చూడండి. ఇట్టే మాయమవుతాయి. అయితే, ఏ పని చేసినా మితంగా చేయాలనే సూత్రం మరిచి పోవద్దు. ❑

**చెలీ చిట్కా**



దుస్తులపై పడ్డ లిప్‌స్టిక్ మరకలు పోవా లంటే షేవింగ్ క్రీమ్‌తో రుద్ది చూడండి. ❑

# ఒత్తిడికి చిట్కా.



**మహిళలు ఇల్లు, ఆఫీస్ అంటూ రోజంతా పని ఉంటుంది. దీంతో సాయంత్రమయ్యేసరికి ఒత్తిడి, దాన్ని దూరం చేయకపోతే తీవ్ర అనారోగ్యం దరిచేరే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.**

◗ నచ్చిన స్నేహితురాలితో పది నిమిషాలు మాటాడండి. మనసు దూదిపింజలా మారుతుంది. వీలైతే కలిసి ఓ కప్పు కాఫీ లేదా టీ తీసుకున్నా చాలు. మెదడంతా రిలీఫ్ అవుతుంది. కనీసం ఫోన్‌లోనైనా పలకరించాలి. ఎంతటి ఒత్తిడైనా క్షణాల్లో దూరమవుతుంది.

◗ సన్నిహితులతో ఆ రోజు జరిగిన విశేషాలను పంచుకోండి. ఏదైనా సమస్యకు పరిష్కారం దొరక్క ఇబ్బంది పడుతుంటే పరిష్కారాన్ని అడగండి. అది మీ మనసును తేలికపరుస్తుంది. అలా కాసేపు గడిపిన ఆ సమయం మీకెంతో విలువైనదవుతుంది.

◗ స్నేహితులతో ఉన్నప్పుడు మీ మధ్య జరిగే సంభాషణ సరదాగా సాగాలి. ఆ నవ్వుల నుంచి వచ్చే సంతోషం మీ మనసులోని భారం, ఒత్తిడిని దూరం చేసి, తేలిక చేస్తుంది. పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకోవడం వంటివి మిమ్మల్ని తిరిగి ఉత్సాహంగా మారుస్తాయి. ❑

# క్షమించే దేవుడే మనకు ఆదర్శం..

'యెహోవా, నన్ను బాధించువారు ఎంతో విస్తరించి యున్నారు. నా మీదికి లేచువారు అనేకులు. దేవుని వలన అతనికి రక్షణ యేమియు దొరకదని నన్నుగూర్చి చెప్పువారు అనేకులు' (కీర్తన 3:1). దావీదు తన కొడుకు అయిన అబ్షాలోము తండ్రి రాజ్యాన్ని బలవంతంగా తీసుకున్నందుకు దావీదు, అబ్షా లోము నుంచి పారిపోయాడు. ఈ సందర్భంగా ఈ కీర్తనను రాశాడు. సొంత కొడుకు తండ్రికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే, దావీదు ఎంతో యుద్ధనైపుణ్యత కలిగి ఉన్నప్పటికీ యుద్ధానికి పోకుండా, యెరూషలేము నుంచి పారిపోయి, అరణ్యంలో దాక్కున్నాడు. ఈ సందర్భంగా రాసిన కీర్తన ఇది. దావీదును శత్రువులు ఎంతో బాధించారు. అతడిని హతమార్చేందుకు ప్రయత్నించారు. అయినా దావీదు ప్రతీకారపు చర్యలకు పూనుకోలేదు కానీ, దేవుడికే తన బాధను విన్నవించు కున్నాడు. శత్రువుల నుంచి ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ కీడుకు ప్రతి కీడు చేయలేదు. దేవుడే వారిని శిక్షించాలని కోరుకున్నాడు. తన విశ్వాసాన్ని దేవుడిపై ఉంచాడు. శత్రువుల నుంచి తప్పించమని దేవుడికి ప్రార్థించాడు. దేవుడి వల్లనే తనకు రక్షణ దొరుకుతుందని విశ్వసించాడు. దావీదు విశ్వాసం బట్టి, అతడి ప్రార్థనను విన్న దేవుడు దావీదు పక్షంగా యుద్ధాలు చేసాడు. దావీదుకు విజయాన్ని ఇచ్చాడు. 40 సంవత్సరాలు రాజుగా ఏలాడు. దేవుడిపై ఎంతో భయంతో తన పాలనను కొనసాగించాడు. క్రమం తప్పకుండా దేవుడి ఆలయానికి వెళ్లి, దేవుడిని పూజించాడు, ఆరాధించాడు. మనచుట్టూ ఎల్లప్పుడు శత్రువులు పోగవుతుంటూనే ఉంటారు. త్వరపడి మనం వారికి ఎలాంటి కీడు చేయకూడదు. అంతేకాదు వారి రక్షణ గురించి మనం ప్రార్థించాలి. మనస్ఫూర్తిగా వారిని క్షమించే గుణాన్ని అలవర్చుకోవాలి. యేసుక్రీస్తుకు వ్యతిరేకంగా మనం కూడా ఎన్నో తప్పులను చేశాం. ఇంకా చేస్తూనే ఉన్నాం. చనిపోయేంతవరకు ఏదో ఒక తప్పు చేయకుండా వుండలేం. మరి దేవుడు కరుణాసంపన్నుడై మన దోషాలను క్షమించినప్పుడు మనం కూడా ఇతరుల తప్పులను క్షమించాలి ్ఎంది. అప్పుడే దేవుడు కూడా మన తప్పులను క్షమించి, మనల్ని నీతిమంతులుగా తీర్చిదిద్దు తాడు. అపవాదే మన శత్రువు. మన పోరాటం వాడితో తప్ప మనుషులతో ఉండకూడదు. అయితే విశ్వాసులకు తమ చుట్టూ ఉన్న వారి నుంచి ఎప్పుడు ఏదో ఒక ఇబ్బంది, కష్టాలు, శోధనలు ఉంటాయి. వీటిని ఎదుర్కొనేందుకు దేవుడి పరిశుద్ధాత్మ శక్తిని ప్రసాదించమని వేడుకోవాలి. లోకపుమాలిన్యం నుంచి నిత్యం మనల్ని మనం పవిత్రులుగా చేసుకోవాలి. దేవుడి శక్తిని నిత్యం పొందినప్పుడే మనం వీటన్నింటిలో విజయాన్ని సాధించగలం.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మీల్‌మేకర్ రుచులు

**వీటిలో ప్రొటీన్లు పుష్కలం.. పీచుతోబాటు పోషకాలూ ఉంటాయి. రుచిలో అదుర్స్.. అన్నం, చపాతీ.. పరాఠా.. దేంట్లోకైనా ఇట్టే కలిపేసుకోవచ్చు. మాంసాహారంలా అనిపించే మీల్‌మేకర్‌గా పిలిచే సోయా రుచులు మీకోసం !**

## కబాబ్


**కావాల్సినవి :** సోయా చంక్స్-కప్పు, పచ్చిమిర్చీ-నాలుగు, అల్లం-పెద్ద ముక్క, వెల్లుల్లి రెబ్బలు-నాలుగైదు, చాట్ మసాలా-చెంచా, గరంమసాలా-అర చెంచా, ఉల్లిపాయ-ఒకటి, కొత్తిమీర తరుగు- కొద్దిగా, మైదా-రెండు పెద్ద చెంచాలు, ఉప్పు-తగినంత, నూనె- వేయించ డానికి సరిపడా.



**తయారీ :** సోయా చంక్స్‌ను వేడినీళ్లలో గంట నానబెట్టాలి. ఆ తర్వాత ముక్కల్లోని నీటిని పిండేసి పక్కన పెట్టుకోవాలి. పచ్చిమిరీ ముక్కలు, అల్లం వెల్లుల్లి రెబ్బలను మిక్సీలో వేసి ముద్ద చేసుకోవాలి. ఇందులోనే నానబెట్టుకున్న సోయా చంక్స్, ఉప్పువేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెద్ద గిన్నెలో తీసుకోవాలి. ఇందులో చాట్ మసాలా, గరంమసాలా, తగినంత ఉప్పు, ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర తరుగు వేసి బాగా కలపాలి. దీనికి మైదానూ జత చేయాలి. ఇప్పుడు చిన్న చిన్న వడలుగా చేసుకుని పది నిమిషాలు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఆ తర్వాత వేడి నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించుకోవాలి. చిల్లీసాస్ లేదా పచ్చిమిర్చి, నిమ్మరసంతో తింటే చాలా బాగుంటాయి.

## పులావ్..

**కావాల్సినవి :** సోయా చంక్స్-పెద్ద కప్పు, బాస్మతి బియ్యం-250గ్రా.. పెరుగు-రెండు పెద్ద చెంచాలు, పసుపు-చిటికెడు, కారం-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, హోల్ గరంమసాలా - కొద్దిగా, ఉల్లిపాయలు- హోల్ గరంమసాలా కొద్దిగా, ఉల్లిపాయలు-రెండు (చిన్న ముక్కలుగా), పచ్చిమిర్చి-మూడు (చిన్న ముక్కలుగా), అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, టొమాటోలు-రెండు, గరంమసాలా పొడి- చెంచా, ఉప్పు-తగినంత.



**తయారీ :** సోయా చంక్స్‌ను ముందుగా ఇరవై నిమిషాలు వేడి నీళ్లలో నానబెట్టి ఆ తర్వాత నీటిని పిండేసి గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో ఉప్పు, కారం, పెరుగు, పసుపు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని దాదాపు పావుగంట పక్కన పెట్టాలి. అలాగే బాస్మతి బియ్యాన్ని ఇరవై నిమిషాలు నానబెట్టాలి. పొయ్యి మీద కుక్కర్ పెట్టి నెయ్యి, వేసుకోవాలి. అది వేడయ్యాక జీలకర్ర, ఇలాచీ, లవంగం, దాల్చిన చెక్క, బిర్యానీ ఆకు, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు వేసి వేయించాలి. ఆ తర్వాత అల్లంవెల్లుల్లి మిశ్రమం వేసి బాగా కలపాలి. టొమాటో ముక్కలనూ వేయాలి. వీటిని కాస్త మగ్గించాక చిటికెడు పసుపు, చెంచా చొప్పున కారం, గరంమసాలా పొడి, మారినేట్ చేసి పెట్టుకున్న మీల్ మేకర్ ముక్కలు వేసి బాగా కలిపి కాసేపు ఉడికించాలి. కొత్తిమీర తరుగు, పుదీనా ఆకులు కొన్నింటిని వేసికలపాలి. ఆ తర్వాత ఉప్పు, నానబెట్టుకున్న బియ్యాన్ని వేయాలి. కప్పు బియ్యానికి ఒకటిన్నర కప్పుల నీళ్లు పోయాలి. మూత పెట్టి ఆవిరి వచ్చిన తర్వాత కుక్కర్ విజిల్ పెట్టాలి. రెండు కూతలు వచ్చే వరకు మంటను మధ్యస్థంగా పెట్టాలి. ఆ తర్వాత పొయ్యి కట్టేసి దాదాపుఎనిమిది నుంచి పది నిమిషాలు అలా ఉంచేయాలి. అంతే రుచికరమైన సోయా పులావ్ రెడీ. దీన్ని రైతాతో కలిపి తింటే చాలా బాగుంటుంది.

## చిల్లీ సోయా

**కావాల్సినవి :** సోయా చంక్స్-10గ్రా.. కారం-మూడు చెంచాలు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, మొక్కజొన్నపిండి-పావుకప్పు, నూనె-వేయించడానిక సరిపడా, అల్లం, వెల్లుల్లి తరుగు-రెండు చెంచాల చొప్పున, ఉల్లిపాయ, క్యాప్సికమ్-ఒక్కోటి చొప్పున, మిరియాల పొడి, వెనిగర్-చెంచా చొప్పున, సోయాసాస్-రెండు చెంచాలు, చిల్లీసాస్, టొమాటో కెచప్-రెండు పెద్ద చెంచాలు, ఉల్లికాడల తరుగు- కొద్దిగా, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చీ-రెండు



**తయారీ..** సోయా చంక్స్‌ను ముందుగా పావుగంట వేడి నీళ్లలో నానబెట్టి ఆ తర్వాత నీటిని పిండేసి గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో ఉప్పు, రెండు చెంచాల కారం, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి బాగా కలపాలి. ఆ తర్వాత పావు కప్పు కార్న్‌ఫ్లోర్ కొద్ద కొద్దిగా జతచేస్తూ మరోసారి కలపాలి. కాగుతున్న నూనెలో వీటిని వేసి మంటను మధ్యస్థంగా పెట్టి బంగారు రంగు వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి కాస్తంత నూనె వేసుకోవాలి. ఇందులో అల్లం, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి. ఉల్లిపాయ క్యాప్సికమ్ ముక్కలు, తగినంత ఉప్పు, మిరియాలపొడి వేసి కలపాలి. వెనిగర్, సోయాసాస్, చిల్లీసాస్, టొమాటో కెచప్, చెంచా కారం వేసిఅన్నింటినీ బాగా కలపాలి. ఇప్పుడు చెంచా కార్న్‌ఫ్లోర్‌లో పావుకప్పు నీళ్లు పోసి మజ్జిగలా చేసి ఈ మిశ్రమంలో కలపాలి. సోయా ముక్కలను వేసుకోవాలి. బాగా కలిపి చివరగా ఉల్లికాడల తరుగు, నిలువుగా చీల్చిన పచ్చిమిర్చీ ముక్కలు వేసి కలిపి తింటే వావ్ అనకుండా ఉండలేరు.

## భుర్జీ :

**కావాల్సినవి :** మీల్‌మేకర్ ముక్కల-కప్పు, నెయ్యి-పెద్ద చెంచా, దాల్చిన చెక్క-పెద్దదొకటి, జీలకర్ర-చెంచా, లవంగాలు-అయిదు, యాలకులు-రెండు, పచ్చిమిర్చీ-రెండు, ఉల్లిపాయ-ఒకటి, వెల్లుల్లి రెబ్బలు-మూడు, అల్లంముద్ద-చెంచా, పసుపు-పావుచెంచా, కారం-ముప్పావు చెంచా, జీలకర్ర పొడి-పావుచెంచా, గరంమసాలా-అరచెంచా, టొమాటో ప్యూరీ-కప్పు, పెరుగు-పావుకప్పు, నీళ్లు-తగినన్ని, కొత్తిమీర తరుగు-రెండు పెద్ద చెంచాలు, ఉప్పు-తగినంత.



**తయారీ :** పొయ్యి మీద పెద్ద గిన్నె పెట్టి నీళ్లు పోసి మరిగించాలి. ఈ నీటిలో సోయా ముక్కలు, ఉప్పువేసి పది నిమిషాలు ఉడికించాలి. ఆ తర్వాత ముక్కలను చల్లటి నీటిలో వేసి నీళ్లను పిండేసి మిక్సీలో వేసి గ్రాన్యూల్స్‌లా చేసుకోవాలి. మరో పొయ్యి మీద పెద్ద కడాయి పెట్టి నెయ్యి వేసుకోవాలి. మసాలా దినుసులు వేసిసూసన వచ్చే వరు వేయించాలి. ఇందులోనే పచ్చిమిర్చీ ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు, ఉల్లిపాయ ముక్కలు వేసి లేత బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా వేసి వేయించాలి. ఆ తర్వాత టొమాటో ప్యూరీ వేసికూర నుంచి నూనె బయటకు వచ్చే వరకు ఉడికించాలి. మంట చిన్నగా చేసి పెరుగు కలపాలి. కాసేపటి తర్వాత సోయా గ్రాన్యూల్స్, కాస్తంత ఉప్పు వేసి అయిదు నిమిషాలు కలపాలి. కొన్ని నీళ్లుపోసి పది నిమిషాలు చిన్నమంటపై మగ్గించాలి. కొత్తిమీరతో చల్లుకుంటే సోయా భుర్జీరెడీ. ❑

# తమిళ దర్శకుడితో...!?



మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్',. వాల్తేరు వీరయ్య చిత్రాలతో రెండు వరుస విజయాలను అందుకు న్నారు.. ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో తమిళ సూపర్‌హిట్ మూవీ వేదాళం కు రీమేకర్ అయిన భోళాశంకర్ మూవీ చేస్తున్నారు. ఈచిత్రంలో మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది... ఈ చిత్రంలో కీర్తి సురేష్ కీలకపాత్ర చేస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంస్థలు కలిసి ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నాయి.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న మెగాస్టార్ మూవీ భోళాశంకర్ కొద్దినెలల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అయితే తాజాగా బాలీవుడ్ టాక్ ప్రకారం.. అతి త్వరలో కోలీవుడ్ దర్శకుడు పిఎస్ మిత్రన్‌తో మెగాస్టార్ ఒక మూవీ చేయనున్నట్టు తెలిసింది.. వీరిద్దరి కాంబినేషన్‌కుబివిఎస్ రవి కథను అందించనున్నారు.. అంతేకాకుండా ఈసినిమాకు సంబంధించిన మరిన్నివివరాలు త్వరలో అధికారికంగా వెల్లడి కానున్నాయని తెలుస్తోంది.

# 'యంగ్‌టైగర్'తో స్టార్ సింగర్



టాలీవుడ్ 'యంగ్‌టైగర్' స్టార్ హీరో ఎన్టీఆర్‌తాజాగా ఆర్‌ఆర్‌ఆర్ మూవీతో అతిపెద్ద సక్సెస్‌ను తనఖాతాలో జమచేసుకున్నారు.. రాజమౌళి దర్శకత్వం వహించిన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి విదితమే.. ఈచిత్రం పలు అంతర్జాతీయు అవార్డులను సైతం సొంతంచేసుకుంది.. ఈచిత్రంలో కొమురంభీం పాత్రలో ఎన్టీఆర్ ఆకట్టుకునే పెర్ఫామెన్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేశారు. ఇదిలా ఉండగా తాజాగా యంగ్‌టైగర్ ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటు నాటు.సాంగ్ ఆస్కార్‌కు నామినేట్ అయిన సంగతి తెలిసిందే.. ఇదిలా ఉండగా ఈవేడుకల కోసం ఆర్‌ఆర్‌ఆర్ టీం అక్కడికి చేరుకుంది.. బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా సౌత్‌ఏషియన్‌ఎక్స్‌లెన్స్ సెలబ్రేషన్స్ పేరిట ఆస్కార్-2023లో నామినేట్ అయిన సౌత్‌ఏషియన్స్ కోసం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్‌తో నాటునాటు సాంగ్‌గాయకుడు.. రాహుల్‌సిప్లిగంజ్ కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా తన అభిమాన హీరోతో కలిసి దిగిన ఫొటోను సిప్లిగంజ్ పోస్ట్‌చేశారు.. ఈఫొటో ఇపుడు అంతర్జాలంలో వైరల్ అవుతోంది.

# ఆ తమిళ నట దిగ్గజాలు నాకు ఆదర్శం: నాని



నాచురల్‌స్టార్ నాని.. తాజాగా ఆయన హీరోగా, కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దసరా'. ఈచిత్రానికి సుధాకర్ చెరుకూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ఎంతో భారీ వ్యయంతో నిర్మితమైన ఈ పాన్‌ఇండియా మూవీకి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు.. ఈమూవీపై నాని అభిమానులతోపాటు ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి విడుదలైన సాంగ్స్, టీజర్, పోస్టర్లు ఆకట్టుకున్నాయి.. ఈచిత్రాన్ని మార్చి 30న భారీస్థాయిలో పలు భాషల్లో థియేటర్లలో విడుదల చేయనున్నారు. దీంతో ప్రమోషన్స్ జోరును మేకర్స్ పెంచేశారు.. తాజాగా తమిళ మీడియాతో హీరో నాని ప్రత్యేకంగా ఇంటరాక్ట్ అయ్యారు.. ఈ సందర్భంగా నాని పలు వ్యాఖ్యలు చేశారు. తమిళ తెర దిగ్గజాలపై ప్రశంసల జల్లు కురిపించంఆరు.. మణిరత్నం, రజనీకాంత్, కమల్‌హాసన్ వంటి నటులు తనకు కెరీర్ పరంగా ఇన్‌స్పిరేషన్‌గా చెప్పారు. మంచి కాన్సెప్ట్ ఉన్న సినిమాతో ముందుకువస్తే తమిళప్రేక్షకులు సైతం తప్పకుండా వాటిని ఆదరిస్తారని ఆయనపేర్కొన్నారు.

# కథ వెనుక కథ.. సాంగ్

కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ కొత్త ట్యాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడీ బాక్సాఫీస్..ఈ బ్యానర్‌పై రూపొందుతున్న తొలి చిత్రం 'కథ వెనుక కథ'.. విశ్వంత్ దుడ్డుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు.. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని అవనింద్ర కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్‌థ్రిల్లర్ జోనర్‌లో



రూపొందుతోంది.. ఈచిత్రం నుంచి తాజాగా నిన్నుచూసీ చూడంగానే.. అనేపాట లిరికల్‌సాంగ్‌ను విడుదలచేశారు. హీరో, హీరోయిన్ల మధ్య వచ్చే లవ్‌సాంగ్ ఇది..శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించారు. ఈపాటను శ్రీకృష్ణ,రమ్యాబెహ్రా ఆలపించారు. పూర్ణాచారి పాటను రచించారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది..త్వరలోనే ప్రేక్షకుల ముందుకు ఈచిత్రాన్ని తీసుకురావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఇప్పటికే విడుదలైన టీజర్ మూవీపై మరింత ఆసక్తి పెంచేసింది.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న ఫలానా అబ్బాయి...




నాగశౌర్య కథానాయకుడిగా , మాళవిక నాయర్ హీరోయిన్‌గా ప్రముఖ దర్శకుడు శ్రీనివాస ఆవసరాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఫలానా అబ్బాయి.. ఫలానా అమ్మాయి'.. ఇప్పటికే ఈచిత్రంనుంచి రిలీజ్ అయిన పాటలు, టీజర్, పోస్టర్లు అన్ని కూడ ఆడియెన్స్‌ను ఆకట్టుకుని మూవీపై వారిలో బాగా అంచనాలు ఏర్పరిచాయి... కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని దాసరి ప్రొడక్షన్స్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీగా నిర్మిస్తోంది..మార్చి17న ఈ చిత్రం థియేటర్లలోవిడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది..

## ట్విట్టర్‌లో 3 మిలియన్ ఫాలోవర్స్..

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం హీరోగా ప్రతి మూవీతో ప్రేక్షకులు, అభిమా నుల నుంచి క్రేజ్‌తో పాటు పలు భారీ సక్సెస్‌లతో దూసుకు పోతున్నారు. తాజాగా ఆయన శంకర్ దర్శకత్వంలో ఒక భారీ పాన్‌ఇండియన్ మూవీ చేస్తున్నారు. ఈచిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని దిల్‌రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా, చెర్రీ తరచూ సోషల్ మీడియాలోఫ్యాన్స్‌తో టచ్‌లోనే ఉంటారనే సంగతి తెలిసిందే.. తాజాగా ఆయన ట్విట్టర్‌లో ఏకంగా 3 మిలియన్ ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నారు.. సోషల్ మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉండే చెర్రీ ఎప్పటికపుడు తన వ్యక్తిగత విషయాలను కూడ అభిమానులతో పంచుకుంటూ ఉంటారు.పలు పోస్టులు పెడుతూ ఫ్యాన్స్‌తో మరింతగా మమేకం అవుతుండటం విశేషం.



# 'మాధవే మధుసూదన'

బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలోసాయిరత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మదేవర, రిషికలోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక,నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతున్నప్రొడక్షన్‌నెం2 చిత్రం అన్నపూర్ణ స్టూడియోస్‌లోసినీ ప్రముఖుల సమక్షంలో జరిగినసంగతి తెలిసిందే.. ఈచిత్రం పూజా కార్యక్రమానికి నాగచైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఇపుడు ప్రమోషన్స్‌లో





భాగంగా నాగచైతన్య ఈచిత్రం నుంచి మొదటిపాటను విడుదలచేశారు.. అనంతరం నాగచైతన్య మాట్లా డారు.. ఈసినిమా నుంచి టైటిల్‌కు తగ్గట్టు అలాంటి అందమైన సాంగ్‌ను చూడటం జరిగింద న్నారు. చాలా బాగుం దని, తేజ్‌కి కంగ్రాట్స్ అని అన్నారు.. ఈ చిత్రం కథ చాలా మంచి కథ అన్నారు.. మంచి ఎమోషన్ అండ్ లవ్‌స్టోరీ చాలా బాగుందన్నారు. ఇవాళున్నయూత్ బాగా కనెక్ట్ అవుతుందన్నారు.. హీరోయిన్ రిషికాకు కంగ్రాట్యులేషన్స్ అని పేర్కొన్నారు.. వికాస్ మంచి సంగీతం అందించాడని ప్రశంసించారు. విజయం కావాలని కోరు కుంటున్నానని అన్నారు. కాగా ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'మీటర్' సాంగ్‌లో టాలెంటెడ్ హీరో

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో కిరణ్‌అబ్బవరం హీరోగా నటించిన తాజాచిత్రం వినరో భాగ్యము విష్ణుకథ.. ఈచిత్రంలో మంచి హిట్‌ను అందుకున్నారు.. మళ్లీ ట్రాక్‌లోకి రాగానే తదుపరి మూవీతో ప్రేక్షకులకు సాలిడ్ ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. ఆ చిత్రమే



'మీటర్'... ఈచిత్రానికి రమేష్ కాదూరి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌తో ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. లేటెస్ట్‌గా ఓమాస్ సాంగ్‌షూట్‌లో యూనిట్‌బిజీగాఉంది.. ఈమేరకు కిరణ్ అబ్బవరం తను సెట్స్ పోస్ట్‌పెట్టారు.. డిఫరెంట్ కాస్ట్యూమ్స్‌తో ఆయనకన్పిస్తుండగా, బ్యాగ్రౌండ్‌లోడాన్సర్లు కన్పిస్తున్నారు. మరి దీనికిమాస్‌సాంగ్ లోడింగ్ అంటూ క్యాప్షన్ పెట్టారు.. ఈచిత్రానికి సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం ఏప్రిల్7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'పఠాన్' ఓటిటి పై తాజా సమాచారం



బాలీవుడ్ స్టార్‌హీరో షారూఖ్‌ఖాన్ హీరోగా నటించిన తాజా చిత్రం పఠాన్.. ఈచిత్రంలో దీపికా పడుకొనే హీరోయిన్‌గానటించింది.. జాన్ అబ్రహం విలన్‌గా కన్పించారు.. ఈచిత్రానికి సిద్ధార్థ ఆనంద్ దర్శకత్వం వహించారు. బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్‌ఖాన్ కూడ ఇందులో ఆసక్తికరమైన ఓ ఇంట్రెస్టింగ్ క్యామియోలో చేశారు. తాజాగా ఈచిత్రం ఓటిటి రిలీజ్‌కుసంబంధించి ఓ వార్త విన్పిస్తోంది.. ఈచిత్రం ఓటిటి వెర్షన్‌లో సినిమా థియేట్రికల్ వెర్షన్ కంటే ఇంకా ఎక్కువ నిడివి ఉండే వెర్షన్‌ను అందు బాటులోకి తీసుకురానున్నారని అంటున్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలోస్ట్రీమింగ్‌కు రాబోతున్న ఈ చిత్రం మరో సెన్సేషన్ క్రియేట్ చేస్తుందనే టాక్ ఉంది.

# కమల్‌హాసన్, శింబు కాంబోలో కొత్త చిత్రం

ఉలగనాయగన్ కమల్‌హాసన్ రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేనల్ ,స్టార్ హీరో శింబు హీరోగా ఎస్‌టిఆర్48ని అనౌన్స్ చేసింది. కమల్‌హాసన్ ఆర్.మహేంద్రన్ నిర్మించనునన ఈచిత్రానికి రచన,దర్శకత్వం దేశింగ్‌పెరియసామి, కన్నుమ్ కన్నుమ్ కొల్లైయాడితాల్‌విజయం తర్వాత పెరియసామి మరోఅద్భుతమైన కథతో వస్తున్నారు. ఇది రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ 56వ ప్రొడక్షన్..





ఉలగనాయగన్ కమల్‌హాసన్ హీరోగా,మణిరత్నం దర్శకత్వంలో కెహెచ్ 234, అలాగే రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన శివకార్తికేయన్, సాయిపల్లవి నటిస్తున్న సోనీ పిక్చర్స్‌తోపాటు ఆర్‌కె 151తో సహా అద్భుతమైనచిత్రాలు వరుసలో ఉన్నాయి... రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్‌గత 40 ఏళ్లుగా ఆలోచన రేకెత్తించే , వినోదభరితమైన, అత్యంత ప్రశంసలు పొందిన చలనచిత్రాలను అందించిన సంగతి తెలిసిందే.. ఇపుడు ఎస్‌టిఆర్ 48తో మరో అద్భుతమైన చిత్రం రాబోతోంది.. ఈసందర్భంగాకమల్‌హాసన్ మాట్లాడారు.. శ్రేష్టమైన చిత్రాలనుఅందించటం రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ లక్ష్యమన్నారు. 40ఏళ్లుగా మా సామర్థ్యాలమేరకు దీన్నిచేస్తున్నామని అనానరు.. మనలాంటి లక్ష్యాలను సాధించే వ్యక్తుల కోసం మేం ఒక వేదికను అందించాలను కుంటు న్నామని, పరిశ్రమలో విజయం సాధించటం మాకుచాలా ముఖ్యమన్నారు. దేశింగ్ పెరియ సామి టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని పేర్కొన్నారు. హీరో శింబు మాట్లాడుతూ, కమల్‌సార్ ప్రొడక్షన్ లో పని చేయటం గొప్ప గౌరవం అన్నారు. దర్శకుడు దేశింగ్ పెరియసామి, ఆయన స్క్రిప్ట్‌పై నాకు గట్టి నమ్మకం ఉందన్నారు. ఈచిత్రం నా కెరీర్‌లోనే ఒకముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. దర్శకుడు పెరియసామి మాట్లాడుతూ, ఈచిత్రంలో భాగమైనందుకు, ఈ విలక్షణమైన కథను పంచుకునే అవకాశం నాకు లభించినందుకు నేను చాలా గొప్పగాభావిస్తున్నానని అన్నారు. ఈ ప్రాజెక్ట నాకు ఎంతోప్రత్యేకం అన్నారు. కమల్‌సార్ బ్యానర్ నిర్మాణంలోపనిచేయటం గొప్ప గౌరవం అన్నారు.

# 'బలగం' టీంకు మెగాస్టార్ ప్రశంసలు

టాలీవుడ్‌లో రిలీజ్ అయిన బలగం చిత్రం ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తూ , విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంటోంది.. ప్రియదర్శి హీరోగా కళ్యాణి హీరోయిన్‌గానటించారు. ఈ చిత్రానికి ప్రముఖ కమెడియన్ టిల్లువేణు దర్శకత్వంవహించారు.. ఈచిత్రం రిలీజ్‌రోజు నుంచి మంచి టాక్, అంతకుమించి వసూళ్లతో దూసుకుపోతోంది.. ఈసినిమా యూనిట్‌కు టాలీవుడ్ లెజండరీ హీరో



మెగాస్టార్ చిరంజీవి స్పెషల్‌కంగ్రాట్స్ తెలియజేశారు.. దర్శకుడు వేణుకి ఆప్యాయయంగా శాలువా కప్పి అభినందించారు. సినిమా అద్భుతంగా ఉందని, చాలా చాలా బాగుందని ప్రశంసలు అందించారు. సహజమైన సినిమాగా ఉందని పేర్కొన్నారు. వేణు గతంలో ఓ స్కిట్‌లోకూడ తరహా చేశాడని గుర్తు చేశారు.. అలాగే హీరో,హీరోయిన్లుకు, నిర్మాత దిల్‌రాజుకి మెగాస్టార్‌శుభాకాంక్షలు తెలియజేశారు.. మెగాస్టార్ ప్రశంసలందుకున్న యూనిట్ సంతోషం వ్యక్తం చేసింది.

# సోనూసూద్ 'ఫతే' ప్రారంభం

జీ స్టూడియోస్ సమర్పణలో సోనూసూద్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌జంటగా వైభవ్ మిశ్రా దర్శకత్వంలోశాంతిసాగర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సైబర్‌క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఫతే... ఈ చిత్రాన్ని పంజాబ్‌లోని పవిత్ర నగరమైన అమృత్‌సర్‌లో గ్రాండ్‌గా ప్రారంభించారు. చిత్రీకరణ సమయంలో సెట్స్‌లో ఎథికల్ హ్యాకర్లచే శిక్షణ పొందటానికి సోనూ సూద్ , జాక్వెలిన్ వివిధ వర్క్‌షాంల్లో పాల్గొన్నారు.. అనంతరం సోనూసూద్ మాట్లాడారు. సైబర్‌క్రైమ్ నేపథ్యంలో ఈచిత్రం తెరకెక్కుతోందన్నారు. వాస్తవికతకు దగ్గరగా ఉండేలా ఈచిత్రంరూపొందుతోందని తెలిపారు. లాక్‌డౌన్ సమయంలో ప్రజలకు జరిగిన కొన్నినిజ జీవితసంఘటనల నుంచి ప్రేరణ పొంది ఈచిత్రాన్ని తీస్తునట్టు




తెలిపారు. జాక్వెలిన్ మాట్లాడుతూ, దర్శకుడు వైభవం మిశ్రా చెప్పిన కథ నచ్చటంతో తనిచ్చిన ఈ స్క్రిప్టునుచదివానని, చదివినప్పటినుంచి ఇలాంటిమంచి చిత్రంలో నటించాలనే ఆసక్తి కల్గిందన్నారు. మేం చేస్తున్న ఈ ఫతే సినిమా ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో జీ సిబిఓ షరీక్ పటేల్ మాట్లాడతూ, గౌరవ ప్రదమైన వ్యక్తుల్లో సోనూసూద్ ఒకరని అలాంటి వ్యక్తితో సినిమా నిర్మించటం సంతోషంగా ఉందన్నారు. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకారణ పొందుతుందని అన్నారు. ఈచిత్రానికి హాలీవుడ్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారని చెప్పారు.. ఈ ఏడాది చివర్లో విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామని తెలిపారు.

## బ్లాక్‌బస్టర్ రెస్పాన్స్‌తో చార్ట్‌బస్టర్




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌నటించిన తాజా చిత్రం 'సార్'...ఈచిత్రంతో ఆయన తన కెరీర్‌లో బిగ్‌హిట్‌ను సొంతం చేసుకున్నారు..వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శ కత్వం వహించారు. ఈచిత్రం రూ.100 కోట్లకు పైగా భారీ వసూళ్లు రాబట్టు కుంది. సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ అందించిన సంగీతం ఈచిత్రానికే హైలెట్‌గా నిలిచింది.. ఈసినిమాలో బ్లాక్‌బస్టర్ సాంగ్ అయిన ' వా వాధి, మాస్టారు మాస్టారు.. అయితే మ్యూజిక్ ఫ్లాట్‌ఫామ్స్‌ను రూల్ చేస్తోంది. ప్రముఖ మ్యూజిక్ స్ట్రీమింగ్‌ఫ్లాట్‌ఫామ్ స్పాటిఫైలో 40 మిలియన్‌కు పైగా స్ట్రీమింగ్స్‌ను నమోదు చేయటం విశేషం..

# ఎమ్మెల్సీ కవితకు మహిళా సాధికారత ఇన్నాళ్లకు గుర్తుకొచ్చిందా?

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావుథాకరే

**హైదరాబాద్ మార్చి 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పోరాటం వల్లనే లిక్కర్ స్కాంలో కదలిక వచ్చిందని ఏఐసిసి అధికార ప్రతినిధి పవన్‌ఖేరా అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు థాకరే, సీనియర్ నేతలు రోహిత్ చౌదరి, చామలకిరణ్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, చెరుకు సుధాకర్, చరణ్ కౌశిక్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. అంతకుముందు కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం చైర్మన్ మన్నె సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచనలు కాంగ్రెస్ కార్యక్రమాలను జనంలోకి తీసుకుని వెళ్లడం, సర్కార్ ఫెయిల్యుర్స్‌ను బాగా ప్రచారం చేయడంపై సోసల్ మీడియా కమిటీ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ ఖేరా మాట్లాడుతూ శంషాబాద్‌లో దిగగానే బిఆర్ఎస్ పోస్టర్లు కనిపిస్తున్నాయని, బిఆర్ఎస్‌లో ఇంకో మహిళా లేనట్లుగా కవిత ఒక్కరి ఫోటో కనిపిస్తుందన్నారు. కవితకు మహిళా సాధికారత గురించి ఇన్నాళ్లకు గుర్తుకు వచ్చిందా అన్నారు. కాంగ్రెస్ పార్టీ పోరాటం వల్లే లిక్కర్ స్కాంలో కదలిక వచ్చిందన్నారు. లిక్కర్ స్కాంలో కాంగ్రెస్ మద్దతు ఎందుకు తెలుపుతుందని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంపై ఫిర్యాదు చేసిందే తాము అన్నారు. కవిత ఎంపిగా ఉన్నప్పుడు పార్లమెంటులో మహిళల హక్కుల కోసం ఎన్నిసార్లు మాట్లాడిందన్నారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మారే క్రమంలో కావాల్సి న డబ్బులు ఇక్కడి నుంచి వస్తున్నాయన్నారు. సామాన్య ప్రజల నుంచి డబ్బులు కొల్లగొట్టి బిఆర్ఎస్ పార్టీ కోసం వాడుకుంటుందన్నారు. బిఆర్ఎస్ కుటుంబానికి విఆర్ఎస్ ప్రకటించాలన్నారు. మా పోరాటం, ఒత్తిడి వల్లే సిబిఐ కవితి ఇంటికి వచ్చి విచారణ జరిపిందన్నారు. తెలంగాణలో తప్పితే వేరే రాష్ట్రంలో ఒక్క సర్పంచ్‌లను కూడా గెలిపించుకోలేని పరిస్థితి అన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు థాక్రే మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్‌లో మా ప్రభుత్వం చేస్తున్న ఖర్చుకి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఖర్చుకి చాలా తేడా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇక్కడి ప్రజల నుంచి డబ్బులు కొల్లగొట్టి ఎన్నికల కోసం డబ్బులు రెడీ చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే వస్తుందన్నారు. ప్రభుత్వం చేసే మోసాలు ప్రజలు గ్రహిస్తున్నారు. బిఆర్ఎస్‌కి వ్యతిరేకంగా సీరియస్‌గా పోరాటం చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తమ పోరాటం బిజెపితోనే అనే కలిరింగ్ బిఆర్ఎస్ ఇస్తుందన్నారు. మోడి ఇమేజ్ డ్యామేజ్ కాకుండా కెసిఆర్ కాపాడుతున్నారన్నారు.





## ఎమ్మెల్యే పదవికి రాజయ్య రాజీనామా చేయాలి

### ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలి

### గాంధీభవన్ ముందు దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్ మార్చి 11, ప్రభాతవార్త:** మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య జనగామ జిల్లా ధర్మసాగర్ మండలంలోని జానకీపురం సర్పంచ్‌ను తన కోరిక తీర్చాలని లైంగికంగా వేధించాన్ని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు తప్పుపట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు ఆదేశాల మేరకు గాంధీభవన్ ముందు రాజయ్య దిష్టిబొమ్మకు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ సర్పంచ్‌ను మానసికంగా వేధిస్తూ దుర్భాషలాడుతూ, సర్పంచ్‌ను నవ్యను అనేక ఇబ్బందులకు గురిచేశాడన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కూడా రాజయ్య కోరిక తీర్చాలంటూ సర్పంచ్‌కు ఫోన్‌చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బోరున విలపించినట్లు తెలిపారు. ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎమ్మెల్యేను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. నవ్యకు మహిళలోకం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బిఆ్‌రఎస్ నాయకులు ఎమ్మెల్యేకు నువ్వంటే ఇష్టమని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తక్షణమే మహిళాలోకానికి బేషరతుగా ఎమ్మెల్సీ కవిత మహిళా మంత్రులు మహిళా ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్పాలన్నారు. లేకపోతే తెలంగాణ మహిళలు అందరూ రోడ్లపైకి వచ్చి చీపురు, చాటలతో బిఆర్ఎస్ నాయకులను తరిమి కొడతారన్నారు. ఈ కార్యక్రమంలో సికిందరాబాద్ ప్రెసిడెంట్ కవిత, సుభాషిణి, సంగీత, రమాదేవి, భాగ్యలక్ష్మి, రోజి, స్వరూప, రాక్యాబేగం, రాజోలి బేగం, యాంజలి, రాణి, విజయ, ఉమ పాల్గొన్నారు.




### యుపి తరహా బుల్డోజర్ పాలన

## ప్రజాస్వామ్యమా?

### విపక్ష ప్రభుత్వాలను కూలదోయడం మోడీ తరహా నియంత పాలన

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో యూపీ తరహా బుల్డోజర్ పాలనను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయడమే ప్రజాస్వామా? అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ప్రశ్నించారు. విపక్షాలను అలాగే ప్రశ్నించే వారిని మరియు విపక్ష ప్రభుత్వాలను కూలదోయడమే నరేంద్ర మోడీ తరహా నియంత పాలనా అని మండిపడ్డారు. సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాల ముగింపు సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గత ఏడేండ్లుగా బీజేపీ పాలనలో దేశంలో అనేక అవినీతి కార్యకలాపాలు జరిగాయన్నారు. ఒక వ్యక్తికి అనుకూలంగా నిబంధనలు మార్చి అదానీకి 6 ఎయిర్‌పోర్టులు ఇచ్చి దేశాన్ని అవినీతిమయంగా మార్చారని విమర్శించారు. అదానీకి చెందిన ముంద్రా పోర్టు రూ. 20వేల కోట్లు విలువ చేసే హెరాయిన్ దొరికితే కేసు కాలేదని.. అదానీని విచారించే దమ్ము దర్యాప్తు సంస్థలకు ఉందా అని ప్రశ్నించారు. సుజనా చౌదరిపై రూ. 6000 కోట్ల అవినీతి కేసు ఏమైందని, సుజనా చౌదరీ, సీఎం రమేష్ బీజేపీలో చేరగానే కేసులన్నీ మాయమైపోయాయని గుర్తు చేశారు. తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో 9 రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిందన్నారు. డబ్బులతో బీజేపీ ప్రతిపక్షాలను చీల్చడం లేదా అని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. తమకు లొంగని వారిపై ఈడీ, సీబీఐ చేత దాడులు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న కాలంలో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపీకి హటావ్.. దేశ్‌కు బచావ్.. ప్రజాసమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14 నుంచి మే 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని నియోజకవర్గ కేంద్రాల్లో పాదయాత్రలు చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఉద్యమిస్తామని చెప్పారు. దేశంలో మతోన్మాదాన్ని నిలువరించి, లౌకికవాదం రక్షించాలని రాజ్యాంగ వ్యవస్థలు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వాలు కృషి చేయాలని కూనంనేని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కూనంనేని సాంబశివరావు కోరారు.

#### బండి సంజయ్‌ని అరెస్టు చేయాలి

ఎమ్మెల్సీ కవితను అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మహిళల వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని బహిరంగంగా మాట్లాడలేని పదాలతో మాట్లాడిన బండి సంజయ్‌పై మహిళలను కించపరిచే వారికి ఎలాంటి సెక్షన్లు వర్తిస్తాయో అలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## వేసవిలో 229 గిగావాట్ల విద్యుత్ డిమాండ్

### ఈ నెలలో కొత్త ప్లాంట్ల ద్వారా 2,920 మెగావాట్లు
### అదనపు గ్యాస్ ఆధారిత ప్లాంట్లతో 4 వేల మెగావాట్లు
### వేసవి పరిస్థితిపై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సమీక్ష

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజనుల గరిష్టంగా విద్యుత్ డిమాండ్ 229 గిగావాట్లకు చేరుకుంటుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. విద్యుత్ డిమాండ్, ఉత్పత్తితో పాటు, వేసవి నెలలకు సరిపడా అందుబాటులో ఉండేలా విద్యుత్, బొగ్గు, రైల్వే మంత్రిత్వ శాఖ ్ల అధికారులతో కలిసి బహుముఖ వ్యూహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో విద్యుత్ డిమాండ్‌ను అధికమించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీని ఆదేశం చింది. మూడు, నాలుగు నెలల్లో రుతుపవనాల సీజన్ ప్రారంభమయ్యేంత వరకూ విద్యుత్‌కు అవాంతాలు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాని సూచిం చింది. ఈ మేరకు ప్రస్తుత వేసవి కాలంలో దేశ వ్యాప్తంగా విద్యుత్ పరిస్థితిపై విద్యుత్ మంత్రిత్వ శాఖ మంత్రి ఆర్కే సింగ్ సమీక్షించారు. ఈ సమావేశంలో రాబోయే నెలల్లో ముఖ్యంగా ఏప్రిల్, మే నెలల్లో అధిక విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు వివిధ అంశాలపై సవివరమైన చర్చ జరిగినట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వేసవిలో లోడ్ షెడ్డింగ్ లేకుండా చూసుకోవాలని ఈ సమావేశంలో మంత్రి విద్యుత్ కంపెనీలను కోరారు. వ్యూహంలో భాగంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల నిర్వహణను ముందుగానే చేపట్టాలని తద్వారా క్లిష్ట పరిస్థితుల్లో ఎటువంటి ప్రణాళికా బద్దమైన నిర్వహణ అవసరం లేదని విద్యుత్ వర్గాలకు స్పష్టం చేశారు. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లన్నింటికీ ఈ నెల 16వ తేదీ నుండి పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని సెక్షన్ 11 కింద ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లలో తగినంత బొగ్గు నిల్వలు అందుబాటులో ఉంచబడతాయి. కాగా కోల్ ఇండియా క్యాప్టివ్ బ్లాక్‌ల వివిధ అనుబంధ సంస్థలకు 418 రేక్‌ల బొగ్గు అందించేందుకు అంగీకరించింది. అంతే కాకుండా పవర్ ప్లాంట్లలో తగినంత బొగ్గు నిల్వలను నిర్వహించడం కోసం నిర్ణీత సమయంలో రేక్‌ల సంఖ్యను పెంచేందుకు అంగీకరించింది. మరోపక్క గరిష్ట డిమాండ్‌ను తీర్చేందుకు గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉపయోగించబడుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏప్రిల్, మే నెలలో పీక్ సమయంలో 5 వేల మెగావాట్ల గ్యాస్ ఆధారిత పవర్ స్టేషన్లను నడపాలని జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్‌ను ఆదేశించింది. వేసవి నెలల్లో విద్యుత్ లభ్యంత కోసం 4 వేల మెగావాట్ల అదనపు గ్యాస్ ఆధారిత విద్యుత్ సామర్థ్యాన్ని అందుబాటులో ఉంటాయి. వీటికి తగినట్లుగా ఈ నెలాఖరు నాటికి కొత్త బొగ్గు ఆధారిత ప్లాంట్ల ద్వారా 2920 మెగావాట్ల అదనపు సామర్థ్యం అందుబాటులోకి తీసుకొస్తోంది.

## 15 నుంచి ఒంటిపూట బడులు

### ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశం!

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకటి, రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతి ఏడాది మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం అవుతాయి. అయితే ఇప్పటి వరకు కూడా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ అధికారులు జారీ చేయలేదు. మరో రెండు రోజుల వ్యవధి ఉన్నందున ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారం వెలువరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒంటిపూట బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలన్నీ కూడా ఇదే సమయాన్ని పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఎండల తీవ్రత కూడా పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులను ప్రారంభించే అవకాశం ఉంది. గత ఏడాది మార్చి 14న ఒంటిపూట బడులకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ అధికారులు జారీ చేశారు.




## ఇడి విచారణ రోజు హైదరాబాద్‌లో ఆసక్తికర ఫ్లెక్సీలు

### సిబిఐ, ఇడి రైడ్స్ జరగగానే కాషాయరంగుతో బిజెపిలో చేరిన నేతల ఫొటోలు

**హైదారాబాద్, మార్చి 11,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణకు హాజరవుతున్న సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో వెలిసిన ఫ్లెక్సీలు ఆసక్తికరంగా మారాయి. ఈడీ, సిబిఐ ,బిజెపి బెదిరింపు రాజకీయాలపై పోస్టర్లు వెలిశాయి. బిజెపిలో చేరకముందు..చేరిన తర్వాత అంటూ పలువురు బిజెపి నేతల ఫోటోలతో వెలిశాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు నేతలు సిబిఐ, ఇడి రైడ్స్ జరగగానే.. కాషాయ రంగు పూసుకుని బిజెపిలో చేరి పోయారంటూ ఫ్లెక్సీలు వెలిశాయి. ప్రస్తుత కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య సింధియా, అసోం ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి హిమంత విశ్వశర్మ, వెస్ట్ బెంగాల్ బిజెపి ముఖ్యనేత సువేంధు అధికారి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యాపార వేత్త ఎంపి సుజనా చౌదరి, కేంద్ర మాజీ మంత్రి నారాయణ్ రాణే ఫోటలతో పోస్టర్లు వెలిశాయి. కానీ ఎమ్మెల్యే కవిత రైడ్స్ ముందు ..తర్వాత ఎలాంటి మరకలు అంటకుండా ఉన్నారనే అర్థం వచ్చేలా ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేశారు. నిజరమైన రంగులు వెలిసిపోవు అంటూ పోస్టర్లపై కొటేషన్ కూడా ఉంది. ఈపోస్టర్లు హైదరాబాద్‌లో పలుచోట్ల అంటించడంతో అందరూ ఆసక్తికరంగా చూస్తున్నారు. ఇక పోస్టర్ చివర్లో బైబై మోదీ అనే హాష్‌టాగ్ సైతం దర్శనిస్తుంది.

## జిహెచ్‌ఎంసిని అధ్యయనం చేయడానికి వచ్చిన ట్రైనీ ఐఎఎస్‌లు

### పథకాల అమలును వివరించిన కమిషనర్ లోకేశ్‌కుమార్



**హైదరాబాద్ మార్చి 11, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి ద్వారా నగం ప్రజల కోసం చేపట్టిన మౌలిక వసతులు, పలు పథకాలు చాలా బాగున్నాయని ట్రైనీ ఐఎఎస్‌లు అభిప్రాయపడ్డారు. శనివారం భారత్‌దర్శన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ముస్సోలిలో శిక్షణ పొందుతున్న ఐఎఎస్‌లను వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న వినూత్న పథకాలను అధ్యయనంతో పాటు తగు శిక్షణ కల్పించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఐఎఎస్‌లను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విన్నూత పథకాలను అధ్యయనం చేయడానికి మూడు రోజుల పర్యటలో భాగంగా చివరి రోజు జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న అన్ని పథకాలను కమిషనర్ లోకేష్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఆధ్వర్యంలో నగర ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఎస్ఆర్‌డిపి, సిఆర్ఎంపి ద్వారా మెరుగైన రవాణా కల్పించడం మూలంగా వాహనాదారులు గమ్యస్థానానికి చేరడం జరుగుతుందని,న అదేవిధంగా సుందీరకరణ, స్ట్రీట్ లైట్స్, ఫంక్షన్ హాల్స్, సిసి రోడ్లు, ఆధునిక వైకుంఠదామాలు పెద్ద ఎత్తున చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నగరంలో సొంత నిధులతో చేపట్టడం జరిగిందని కమిషరన్ వివరించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఎఎస్ అధికారులు మాట్లాడుతూ ఈ ఆఫీస్, ఎస్ఆర్‌డిపి, ఎస్ ఎన్‌డిపి, సిఆర్ఎంసి పథకాలు చాలా బాగున్నాయని, అందులో భాగంగా రవాణా మెరుగుపరచడం, సుందరీకరణ, జంక్షన్ అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో మెరుగుగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఎఎస్‌లు అడిగిన కొన్ని అనుమానాలను ఈ సందర్భంగా కమిషనర్ నివృత్తి చేశారు. ట్రైనీ ఐఎఎస్‌లు 9,10,11 తేదీలలో పర్యటనలో భాగంగా 9న ఏయిర్‌ఫోర్స్ అకాడమీ, 10న జినోమ్ వ్యాలీ, టి హబ్‌లను సందర్శించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శృతి ఓజా, ప్రియాంక ఆలా, ఈఎన్‌సి జియాఉద్దిన్, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్‌కుమార్, ప్రాజెక్టు సిఈ దేవానంద్, యుబిడి, ఐటి, స్పోర్ట్, అదనపు కమిషనర్ కృష్ణ, జయరాజ్‌కెనడీ, విజయలక్ష్మి, సరోజ, టౌన్‌ప్లానింగ్ అదనపు సిసిపి శ్రీనివాస్,సిఎంహెచ్ ఓ పద్మ, వెటర్నరీ చీఫ్ డా.అబ్దుల్ వకీల్, చీఫ్ ఎంటమాలజీ డా.రాంబాలు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాకు ఐఎఎస్‌లు పరమేందర్‌పాల్ సింగ్, జయేందర్‌సింగ్ సిల్లార్, వివేక్ భారతి, డా.బ్రహ్మజీత్సి ంగ్‌రంగి, గుల్ ప్రీత్ సింగ్ ఔలక్, కరణ్‌సింగ్, అనిల్ అన్నా, సాహెబ్ పాటిల్, డా.రష్మీవర్మ, సుధాకర్‌బాపూరావు తెల్లాంగ్, లీనా మోరేశ్వర్ బన్సా ద్, శైలేష్‌కుమార్ కన్నుబాయి ప్రజాప్రతిని, డా.జ్ఞాన్ శ్యామ్ ధనాన్ని, సంజయ్ కుమార్ దేవరాజ్‌బాయ్, ఖజానాసింగ్, డా.మనీషా అరూర, అబ్దుల్ ఖాన్‌లు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల రాబడి రూ.65,276 కోట్లు

### పెట్రోల్ అమ్మకాలపై రూ.13,850 కోట్లు
### జిఎస్టీ బకాయిలు రూ.1,747 కోట్లు విడుదల

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్ర వాణిజ్య పన్నుల ఆదాయంలో తెలంగాణ సర్కార్ దూసుకుపోతోంది. ఇప్పటికే రాబడి లక్ష్యాల్లో 90 శాతం మేర అధికమించింది. ఆర్థిక శాఖ వివరాల ప్రకారం ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం వాణిజ్య పన్నుల ద్వారా 72,500 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని లెక్కకట్టింది. ఇందులో గత నెలాఖరుకు నాటికి 11 నెలల కాలానికి గాను 65,276.19 కోట్లన రూపాయల చొప్పున రాష్ట్ర ఖజానాకు చేరింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు ఈ మార్చి నెలలో మరో 7,223.81 కోట్ల రూపాయల మేర ఆదాయం రావాల్సి ఉంటుది. అయితే ఈ నెలలో పెండింగ్ జీఎస్టీ పరిహారం కింద కేంద్ర ప్రభుత్వం 1,200 కోట్ల రూపాయలును ఇప్పటికే విడుదల చేయడంతో మిగిలిన 6 వేల కోట్ల రూపాయలకు మించి ఆదాయం వస్తుందని ఆర్థిక శాఖ అధికవర్గాలు వెల్లడించాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి పరిగణంలోకి తీసుకుంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల ఆదాయంలో 12 శాతం వృద్ధి రేటు నమోదైంది. గత నెలలో రాష్ట్రంలో పన్నుల వసూళ్లు జోరందుకోవడంతో తో పాటు, కేంద్ర ప్రభుత్వం నుండి పెండింగ్ జీఎస్టీ పరిహారం కింద 547 కోట్ల రూపాయలు రావడంతో ఆదాయంలో 30 శాతం అధికంగా చేరింది. అలాగే జీఎస్టీ 28 శాతం, వృత్తి పన్ను 25 శాతం మేర వృద్ధిని నమోదు చేశాయి.

## విపత్తు నిర్వహణపై దృష్టి సారించాలి

### పిఎం ముఖ్యకార్యదర్శి మిశ్రా


**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త :** ముప్పు తగ్గించేలా విపత్తు నిర్వహణపై రాష్ట్రాలు దృష్టిసారించాని ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పికె మిశ్రా సూచించారు. విపత్తు నిర్వహణను ముందుకు తీసుకెళ్లడానికి అంతర్ రంగాల కార్యక్రమాలను అభివృద్ధి చేయడాన్ని గురించి పరిశీలించాలని కోరారు. విపత్తు ముప్పు తగ్గింపుపై శనివారం జరిగిన జాతీయ వేదిక 3వ సమావేశం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన విధంగా విపత్తు ముప్పు తగ్గింపు కార్యక్రమం జన్ ఆందోళనగా మారుతోందన్నారు.

మారుతున్న వాతావరణంలో స్థానిక స్థితిస్థాపకతను పెంపొందించడం అనే ఇతివృత్తాన్ని నొక్కి చెప్పారు. కొత్త ప్రమాదాలకు సంబంధించిన విధానాలు ఆవిర్భవిస్తున్న సమయంలో విపత్తు ప్రమాదాలను స్థానికీకరించడం అవసమని తెలిపారు. స్థానిక సామర్థ్యాలు, కార్యక్రమాలు, ప్రత్యేకించి విపత్తుల నిర్వహణలో మహిళా నాయకత్వాన్ని నొక్కిచెప్పే ప్రధానమంత్రి 10 అంశాల అజెండా గురించి ప్రస్తావించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో విపత్తు ప్రమాద నిర్వహణ ఏర్పాటును వృత్తిపరచడం, అభివృద్ధి చెందుతున్న కార్యక్రమాలు, ప్రజల అవసరాలకు ప్రతిస్పందించే చర్యలు తీసుకోవాలన్నారు.

విపత్తు నిర్వహణ విధులకు సంబంధించిన అన్ని అంశాలు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వృత్తి పరమైన శిక్షణ పొందిన సిబ్బంది, పరిపాలన సంబంధిత మౌలిక సదుపాయాలు, ఆధునిక కార్యక్షేత్రం, ఇంకా అత్యవసర కార్యకలాపాల వంటి అవసరమైన సదుపాయలు వంటి వాటికి మద్దతు ఇవ్వాల్సి న అవసరం ఉందన్నారు. ఎన్డీఆఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్‌ల రాకతో జరిగిన విపత్తు ప్రతిస్పందనను వృత్తి పరమైన విధంగా విపత్తు సంసిద్ధత, విపత్తు ప్రాంతాను తట్టుకోవడం అవసరమని స్పష్టం చేశారు.

రాష్ట్రాలకు తగినంత వనరులు ఉన్నాయని, వాటికి ఎన్‌డీఎంఏ, ఎన్ఐడీఎం, ఎన్‌డీఆర్ఎఫ్ సమన్వయ పద్దతిలో మద్దతు ఇస్తామని వెల్లడించారు. కాగా ప్రాజెక్టుల అభివృద్ధిలో మనం అన్ని రంగాల్లో కృషి చేయలన్నారు. దీనికి విపత్తు నిర్వహణ, పర్యావరణం, నీటి వనరులు, విద్య, పట్టణ అభివృద్ధి, వ్యవసాయం, ప్రజా ఆరోగ్య రంగాలు ఉమ్మడి కృషి అవసరమని తెలిపారు.

## కంటివెలుగు శిబిరాలకు విశేష స్పందన



### పల్లె ప్రజల కళ్లల్లో ఆనందం

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా పలెల్లోని ప్రజల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 70,02,290 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాలోలన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 2,05,943 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 26వేల కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రతి మున్సిపల్ వార్డులోలన కంటి పరీక్షల క్యాంపులు నిర్వహిస్తున్నారు. ప్రజలందరికీ కంటి పరీక్షలు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అవసరం ఉన్న వారికి ఉచితంగా అద్దాల పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమం ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో విజయవంతంగా కొనసాగుతున్నది. జనవరి 19వ తేది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు వైద్య శిబిరాలు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో వైద్య శిబిరాలు కళకళలాడుతున్నాయి. జిల్లా అధికారులు క్యాంపుల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు నమోదు కాలేదు. వైద్య శిబిరాలోలన నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో ప్రజలు భారీ ఎత్తున పాల్గొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీ, మున్సిపల్ వార్డు కేంద్రంగా క్యాంపులు నిర్వహిస్తున్నారు. ప్రతి వారంలో సోమవారం మొదలుకొని శుక్రవారం రోజు వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరాలు కంటి పరీక్షలు చేస్తున్నాయి. వైద్య శిబిరాల్లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో కంటి పరీక్షలు చేస్తున్నారు. డీఈవో మరియు ఏఎన్ఎంలు ట్యాబ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు డేటా నమోదు చేస్తున్నారు. కంటి పరీక్షల తర్వాత అదే వైద్య శిబిరంలో అక్కడికక్కడే రీడింగ్ గ్లాసుల పంపిణీ చేస్తున్నారు. కంటి వైద్య శిబిరాల నిర్వహణపై ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. ప్రభుత్వ సిబ్బందికి సంబంధిత కార్యాలయంలో పత్రికా విలేకరులకు ఆయా ప్రెస్‌క్లబ్‌ల వద్ద, పోలీస్ బెటాలియన్ సిబ్బందికి వారి కార్యాలయాలలో ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు వైద్య శిబిరాలోలన రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 70,02,290 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో మొత్తం ఇప్పటి వరకు 12,29,098 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.

## డ్రాదిశగా కొనసాగుతున్న అహ్మదాబాద్ టెస్ట్‌మ్యాచ్!

### పాక్‌మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ నాలుగో టెస్టులో ఫలితం తేలడం చాలా కష్టమని ఈమ్యాచ్ కచ్చితంగా డ్రా అవుతుందని పాక్ మాజీ లెజెండ్ డానిష్ కనేరియా అన్నాడు. అహ్మదా



బాద్ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్‌లో కనేరియా విశ్లేషించాడు. ఇక్కడి పిచ్‌నుంచి బౌలర్లకు అంత గొప్ప సహకారం లేదని దీనితో ఈమ్యాచ్ ఫలితం రావడం అసాధ్యమని అన్నాడు. అదే సమయంలో ఆసీస్ బంతితో చెలరేగితేనే ఫలితం వస్తుందన్నాడు. ఈ టెస్ట్‌మ్యాచ్ డ్రా దిశగా సాగుతోంది. ఏదైనా ఫలితం వస్తుందనిఅనుకోవడంలేదు. మూడోరోజు ఆసీస్‌బౌలర్లు చెలరేగితే భారత్ జట్టును ఆలౌట్‌చేస్తేనే ఫలితం ఉంటుంది. కానీ వికెట్‌నుంచి బౌలర్లకు సహకారం అందడంలేదని కనేరియా అన్నాడు. మ్యాచ్ ప్రారంభంలో ఆసీస్‌బ్యాటర్‌ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ జారవిడిచాడు. దీనితో ఆతనిపై ట్రోలింగ్ పెరగడంతో స్పందించిన కనేరియా భరత్ అద్భుతంగా వికెట్‌కీపింగ్‌చేస్తున్నాడని, ఆతడిని మెచ్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నాడు. ప్రస్తుత క్రికెట్‌లో మంచి కీపర్లలో కెఎస్‌భరత్ కూడా ఒకడన్నాడు. కామెరూన్‌గ్రీన్‌ను ఔట్‌చేయడానికి భరత్ పట్టిన క్యాచ్ అద్భుతమని వారా కిందకువంగి కూర్చున్నాడని అలాచేయడం ఈజీ ఏమీ కాదని డానిష్ కనేరియా కితాబునిచ్చాడు.

ఆట



## ఇన్నింగ్స్‌లో ఇప్పటికీ ఆసీస్‌తో వెనుకబాటే

### మూడు వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసిన భారత్

**అహ్మదాబాద్:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో నాలుగోటెస్టు మూడోరోజు ఆటముగిసింది. ఆటముగిసేసమయానికి మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియా మూడు వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. విరా ట్‌కోహ్లీ 128 బంతుల్లో ఐదు ఫోర్లుతో 59 పరుగులుచేసారు. రవీంద్ర జడేజా 54 బంతుల్లో 16 పరుగులుచేసాడు. ఒక సిక్స్‌కూడా ఆయన ఖాతాలో ఉంది. వీరిద్దరూ ఇప్పటికీక్రీజులో నిలిచారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 191 పరు గుల వెనుకబడి ఉంది. శుభ్‌మన్‌గిల్ 235 బంతుల్లో 129 పరుగులుచేసాడు. 12 ఫోర్లు ఒకసిక్స్‌తో సెంచరీచేసి పర్వాలేదనిపించాడు. ఛతేశ్వర్‌పుజారా 42 పరుగులుచేసాడు. 121 బంతుల్లో మూడు ఫోర్లుకూడా చేసి కాస్త మెరుగ య్యాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయన్, మాథ్యూకునెమన్, టాడ్ మర్ఫీలు తలోవికెట్‌తీసారు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 480 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఓవర్‌నైట్ స్కోరు 36/0తో మూడోరోజు ఆటనుప్రా రంబించిన టీమిండియా కాసేపు నిలకడగానే కనిపించింది. గంట వర్తా రోహిత్ శర్మ 35 పరుగులుచేసి కునెమన్ బౌలింగ్‌లో షాట్ ఆడేందుకు యత్నించి షార్ట్‌కవర్ పాయింట్‌లోని లబుషేన్‌చేతికి చిక్కాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన పుజారాతోకలిసి గిల్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ క్రమంలో లంచ్‌బ్రేక్ సమయానికి భారత్ వికెట్‌నష్టానికి 129 పరుగులుచేసింది. రెండో సెషన్‌ప్రారంభంలో ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో భారత బ్యాటర్లు నిదానంగా ఆడారు.

తర్వాత కాస్త దూకుడు పెంచారు. టీ విరామానికి ముందు గిల్‌సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కొద్దిసేపటికే పుజారా ఔట్ అయ్యాడు. ఆతడు మర్ఫీ బౌలింగ్‌లో వికెట్లముందు దొరికిపోయాడు. రెండోసెషన్‌లో భారత్ 59 పరుగులుమాత్రమే రాబట్టి రెండు వికెట్లను నష్టపోయింది. 182/2తో చివరిసెషన్‌ప్రారంబించిన భారత్ మొదటిలో నెమ్మదిగా ఆడిన కోహ్లీ తర్వాత బ్యాట్‌ను ఝుళిపించాడు. స్టార్క్, మర్ఫీ వేసిన వరుస ఓవర్లలో బౌండరీలు బాదాడు. కొద్దిసేపటికే అద్భుత మైన ఇన్నింగ్స్ ఆడిన గిల్ లయన్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. డిఆర్ ఎస్‌కు వెళ్లినా సమీక్షలోనూ ఔట్‌గా తేలడంతో పెవిలియన్ బాటపట్టాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన జడేజా నిదానంగా ఆడగా కోహ్లీ నిలకడగా పరుగులు రాబట్టి అర్ధశతకం పూర్తిచేసుకున్నాడు. కోహ్లీకి ఇది టెస్టుల్లోగత 16 ఇన్నింగ్స్‌లో మొదటి అర్ధసెంచరీ కావడం విశేషం.

## నాలుగో టెస్టులో హిట్‌మ్యాన్ రికార్డ్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో టీమిండియా కెప్టెన్ హిట్‌మ్యాన్ కీలక మైలురాయిని చేరాడు. ఈ ట్రోఫీలో చివరి టెస్టులో 35పరుగులుచేసిన హిట్‌మ్యాన్ 17వేల అంతర్జాతీయ పరుగులుపూర్తిచేసినరికార్డుసాధించాడు. ఈ ఘనత సాధించిన ఏడవ భారత క్రికెటర్‌గా నమోదయ్యాడు. ఇప్పటివరకూ సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ, రాహుల్‌ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, వీరేంద్రసెహ్వాగ్, ఎంఎస్‌ధోనీలు మాత్రమే భారత్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో 17వేలకుపైగా పరుగులుచేసారు. 438 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రోహిత్ అహ్మదాబాద్‌టెస్ట్‌ప్రారంభానికి ముందు 17 వేల పరుగుల మైలురాయికి కేవలం 21 పరుగుల దూరంలోనిలిచాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదిన హిట్‌మ్యాన్ తనదైన స్టైల్‌లో ఈమైలురాయిని అందుకున్నాడు.



భారత్‌లోఇప్పటివరకూ 24 టెస్టులు ఆడిన రోహిత్ 66.73 సగటుతో 2022 పరుగులుచేసాడు. ఎనిమిది సెంచరీలు, ఆరు అర్ధశతకాలుచేసిన రోహిత్ భారత్‌లో వేగంగా రెండువేల పరుగులుచేసిన రెండో క్రికెటర్‌గా కూడా రికార్డుసాధించాడు. 664 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన సచిన్ వందసెంచరీలసాయంతో 34,357 పరుగులుచేసాడు. 494 మ్యాచ్‌ల్లో 25,047 పరుగులు కోహ్లీచేస్తే రాహుల్‌ద్రవిడ్ 504 మ్యాచ్‌ల్లో 24,064 పరుగులుచేసాడు. సెహ్వాగ్ 374 మ్యాచ్‌లో 17,253 పరుగులు చేయగా ధోనీ 535 మ్యాచ్‌ల్లో 178,092 పరుగులుచేసాడు.

## జట్టు ఓటమికి నాదే పూర్తి బాధ్యత

### ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన



**ముంబయి:** వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోవరుస ఓటములతోఆర్సీబీ జట్టు తీవ్ర నిరాశకు గురవుతోంది. స్టార్‌ప్లేయర్లు ఉన్నా కూడా ఈజట్టు ఇప్పటికీ బోణీ కొట్టలేకపోయింది. యూపి వార్యియర్స్‌తోజరిగిన నాలుగోమ్యాచ్ లోనూ 10 వికెట్ల తేడాతో ఘోర ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఓటములపై కెప్టెన్ స్మృతి స్పందిస్తూ ఇందుకు తనదే బాధ్యత అని వెల్లడించింది. గత నాలుగు మ్యాచ్‌ల్లో మేం బాగానే ప్రారంభిస్తున్నా వికెట్లను వెంటవెంటనే కోల్పోతున్నామని, ఓటములకు బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పింది. టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా స్కోరుబోర్డును పరుగులు పెట్టించాలి. అప్పుడే బౌలర్లకు పోరాడేందుకు వీలుంటుందని మ్యాచ్‌అ నంతరం స్మృతి చెప్పింది. ఈటోర్నీల్లో వరుసగా నాలుగు మ్యాచ్‌లోర్ల ఓడిన బెంగళూరు పాయింటన లపట్టికలో చిట్టచివరన ఉంది. ఇక ఆడిన మూడింట్లో మూడు విజయాలతో ముంబయి జట్టు అగ్రస్థానంలో నిలిచింది.

## అశ్విన్ బౌలింగ్‌పై గంగూలీ ప్రశంసలు

**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌పై బిసిసిఐ మాజీ బాస్ సౌరవ్‌గంగూలీ ప్రశంసలు కురిపించాడు. టెస్టు క్రికెట్‌లో అశ్విన్ చరిత్ర సృష్టిస్తాడని తెలిపాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతోజరుగుతున్న నాలుగో టెస్టులో ఆశ్విన్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఆరు వికెట్లు తీసాడు. ఈ క్రమంలో ఓ అరుదైన ఘనత తన ఖాతాలో వేసుకున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అశ్విన్ 113 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో నాథన్ లయన్ రికార్డు సమంచేసాడు. లయన్ 26 టెస్టుల్లో 113 వికెట్లు తీస్తే అశ్విన్‌కేవలం 22 టెస్టుల్లోనే ఆతనితో కలిసాడు. ఈక్రమంలోనే గంగూలీ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించాడు. టెస్టుక్రికెట్‌లో అశ్విన్ చరిత్రసృష్టిస్తాడన్నాడు. అహ్మదాబాద్ లాంటి పిచ్‌పై అశ్విన్ వికెట్లు తీయడం అమోఘం అని ఆతని బౌలింగ్ క్లాస్‌గా ఉంటుందని అన్నాడు. ఇప్పటిదాకా కఠినమైన పిచ్‌లపై బ్యాటింగ్‌చేసిన భారత బ్యాటర్లకు ఈ వికెట్‌ద్వారా మంచి అవకాశం వచ్చినట్లేనని గంగూలీ చెప్పాడు.



## అభిమానిని క్యాప్‌తో కొట్టిన షకీబ్!

**ఢాకా:** బంగ్లాదేశ్ స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ హల్ హసన్ తన ప్రవర్తనతో మరోసారి వార్తల్లోకి వచ్చాడు. పలుసార్లు మైదానంలోనే ఆతడు అసహనానికి గురైన సందర్భాలు ఉండగా ఈసారి మైదానం బయట అలాంటిఘటన చోటుచేసుకుంది. వందలాదిమంది మధ్య ఓ అభిమానిని క్యాప్‌తో కొడుతున్న దృశ్యాలు బైటకు వచ్చాయి. దీంతో షకీబ్ ఇబ్బందుల్లో పడ్డాడు. ఛట్టోగ్రామ్‌లో ఓప్రచార కార్యక్రమంలో షకీబ్ పాల్గొన్నాడు. దీంతో ఆతడిని చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు పోటెత్తారు. పెద్దసంఖ్యలో ఆతడినిచుట్టుముట్టారు. దీనితో సహనం కోల్పోయిన ఈ క్రికెటర్ క్యాప్‌తో ఓ అభిమానిని కొట్టాడు. షకీబ్‌కు ఇలాంటి వివాదాలు కొత్తకాదు. మైదానంలో చాలాసార్లు అంపైర్లతో గొడవకు దిగిన సందర్భాలున్నాయి. తోటి ఆటగాళ్లతో సరిగ్గా ఉండడనే వార్తలు కూడా వచ్చాయి. మరోవైపు షకీబ్‌కు తమీమ్ ఇక్బాల్ మరో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లతో గొడవలు ఉన్నట్లు గతనెలలో ఆదేశక్రికెట్ బో ర్డు అద్యక్షుడే చెప్పడం గమనార్హం.

## టెక్ మహీంద్రా సిఇఒగా ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్

**న్యూఢిల్లీ, మార్చి 11:** ప్రముఖ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ నుంచి నెలల వ్యవధిలో మరో ఉన్నతాధికారి వైదొలిగారు. సంస్థ ప్రెసిడెంట్ మోహిత్ జోషీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీకి కంపెనీ శనివారం సమాచారమిచ్చింది. 'ఇన్ఫోసిస్ అధ్యక్షుడు మోహిత్ జోషీ శనివారం రాజీనామా చేశారు. మార్చి 11 నుంచి ఆయన సెలవులో ఉండనున్నారు. జూన్ 9, 2023. కంపెనీలో ఆయన చివరి పని దినం' అని సంస్థ తన ప్రకటనలో వెల్లడించింది. ఇన్ఫోసిస్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్,లైఫ్ సైన్సెస్ బిజినెస్‌కు నేతృత్వంవహిస్తున్న మోహిత్ జోషీ, 2000 సంవత్సరంలో సంస్థలో చేరారు. రెండు దశాబ్దాలకు పైగా సంస్థలో విభిన్న స్థాయిల్లో పనిచేశారు. ఎడ్జ్‌వర్వ్ సిస్టమ్స్‌కు చైర్మన్‌గానూ వ్యవహరించారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు కంపెనీ తరపున జోషీ హాజరయ్యారు. ఆ సమయంలో ఆయన రాజీనామా వార్తలు బయటకు వచ్చాయి. ఆ తర్వాత గోవాలో జరిగిన ఇన్ఫీ లీడర్‌షిప్ సమావేశంలో ఆయన పాల్గొనకపోవడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లైంది.



*టెక్ మహీంద్రా ఎండి, సిఇఒగా మోహిత్ జోషి*

మోహిత్ జోషి టెక్ మహీంద్రాలో మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా నియమితులయ్యారని ఆ సంస్థ శనివారం అధికారికంగా వెల్లడించింది. డిసెంబరు 20 నుంచి ఈ నియామకం అమల్లోకి రానున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. కంపెనీల చట్టం, 2013 ప్రకారం, 20 డిసెంబరు 2023 నుంచి ఐదు సంవత్సరాల కాలానికి డిసెంబరు 19, 2028 వరకు ఆయన ఈ పదవిలో ఉంటారు. ప్రస్తుతం సిఇఒగా సిపి గుర్నానీఉన్నారు. ఆయన పదవీ కాలం డిసెంబరు 19తో ముగుస్తుంది. ఇన్ఫోసిస్‌కంపెనీలో ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ వ్యాపారానికి బాధ్యత వహించిన మోహిత్ జోషి మార్చి 11న తన పదవికి రాజీనామా చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఆయన చివరి తేదీ జూన్ 9న ముగియనుంది. అయితే రాజీనామా తర్వాత మార్చి11 నుంచి ఆయన సెలవుల్లోఉంటారు. ఈనియామకంపై టెక్‌మహీంద్రా ఎన్ఆర్‌సి చైర్‌పర్సన్ టిఎన్ మనోహరన్ మాట్లాడుతూ, కొత్తగా మోహిత్ జోషి నియామకం కఠినమైన ఎంపిక ప్రక్రియ. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కొత్త టెక్నాలజీతో మోహిత్ అనుభవం టెక్ మహీంద్రాకు ఎంతో ఉపయోగపడుతుంది. కంపెనీ భారీ డీల్స్‌ను పొందడంతో పాటు బలమైన వృద్ధి ఊపందుకోవడంలో ఆయన ఎంపిక కలిసొస్తుందని అన్నారు.

## వాణిజ్యం

## ప్రత్యక్ష పన్ను వసూళ్లు 13.73 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 11:** దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు గతేడాదితో పోలిస్తే 17శాతం మేర పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.13.73 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. పూర్తి సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం ఈ మొత్తం 83శాతంతో సమానమని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలిపింది. పర్సనల్ ఇన్‌కమ్ టాక్స్, కార్పొరేట్ టాక్స్‌లను ప్రత్యక్ష పన్నులుగా వ్యవహరిస్తారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి మార్చి 10 వరకు స్థూలంగా మొత్తం రూ.16.68 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నులు వసూళ్లు జరిగాయి. అందులో రూ.2.95 లక్షల కోట్ల రిఫండ్లు పోగా, రూ.13,73 లక్షల కోట్లు నికరంగా వచ్చాయి. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ మొత్తం 96.67శాతంతో సమానం కాగా, 2022-23 సంవత్సరానికి గానూ సవరించిన అంచనాల ప్రకారం వసూళ్లు 83.19శాతంగా నమోదయ్యాయని సిబిడిటి పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 20 రోజులగడువు కూడాఉంది.




## ఫోన్‌పేలో ఫ్లిప్‌కార్ట్ పెట్టుబడులు!

**ముంబై, మార్చి 11:** నగదు రహిత లావాదేవీలు అనగానే యాప్‌లలో ఫోన్‌పే ఒకటి గుర్తొస్తుంది. కేవలం చెల్లింపుల కోసమేకాకుండా వివిధ రకాల సేవలను కూడా వినియోగదారులకు అందిస్తోంది. యుపిఐ అందుబాటులోకి వచ్చిన తర్వాత నగదు బదలీలలోనూ చరుకుగా పాలుపంచుకుంటోంది. యేడేదికేడాది మార్కెట్‌లో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా ఈ ఫోన్‌పేలో పెట్టుబడులపై ఆసక్తికర అప్డేట్ వచ్చింది. ఫోన్‌పేలో పెట్టుబడులు పెట్టేందుకు ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దాదాపు 100-150 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు పేర్కొంది. ఒకవేళ ఇది కార్యరూపం దాలిస్తే, కొత్తతరం కంపెనీల్లో వ్యక్తిగత పెట్టుబడిగా రికార్డు సృష్టించనుంది. లార్జెస్ట్ ఇండివిద్యువల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా చరిత్రలో నిలిచిపోయింది. ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన మరో వ్యవస్థాపకులు సచిన్ బన్సాల్ 2018లో ఓలాలో పెట్టిన రూ.100 కోట్ల వ్యక్తిగత పెట్టుపడే ఇప్పటివరకు అత్యధికం అని చెప్పొచ్చు. అయితే బిన్నీ బాన్సాల్ పెట్టుబడి ఇంకా ఫైనల్ కాలేదని నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నట్లు పేర్కొంది. త్వరలోనే ఈ డీల్ పూర్తికానున్నట్లు చెప్పింది. బన్సాల్, టైగర్ గ్లోబల్, టెన్‌సెంట్, ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, మైక్రోసాఫ్ట్ వంటి ఫ్లిప్‌కార్ట్ షేర్ హోల్డర్లు కూడా ఫోన్‌పేలో వాటాలు కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారని కూడా నివేదికలు చెబుతున్నాయి. ఈ తరుణంలో బిన్నీ బన్సాల్ ఇన్వెస్ట్‌మెంట్ గురించిన వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పేటిఎం, గూగుల్ పే, అమెజాన్ పే సహా ఇతర యుపిఐ నెట్ వర్క్ యాప్‌లకు ధీటుగా ఫోన్‌పే పనిచేస్తోంది. ఇప్పుడు 450 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పొందుతుండగా, ఈ మొత్తాన్ని ప్రైమరీ కేపిటల్‌గా ప్రైవేట్ ఈక్విటీల ద్వారా సాధించింది.




## పతనం అంచున సిలికాన్ వ్యాలీ బ్యాంకు

**వాషింగ్టన్, మార్చి 11:** ప్రస్తుతం అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు పెను సంచలనంగా మారింది. బ్యాంకు షేర్లు దాదాపు 85శాతం కుప్పకూలడంతో రెగ్యులేటర్లు రంగంలోకి దిగారు. కాలిఫోర్నియా బ్యాంకింగ్ రెగ్యులేటర్లు శుక్రవారం స్టార్టప్-




ఫోకస్డ్ సిలికాన్ వ్యాలీ బ్యాంకును మూసివేసినట్లు ఒక ప్రకటనలో తెలిపిన విషయం విదితమే. అయితే శనివారం మరో విషయం వెలుగులోకి వచ్చింది. బ్యాంకు సంక్షోభం తలెత్తడానికి కొద్ది రోజుల ముందే బ్యాంకు చీఫ్, సిఇఒ గ్రెగ్ బెకర్ తన షేర్లు అమ్ము కున్నారని తెలిసింది. ఎస్‌విబి మాతృ సంస్థ అయిన ఎస్‌విబి ఫైనాన్షియల్‌లో ఉన్న 3.6 బిలియన్ డాలర్ల విలువైన 12,451 షేర్లను ఫిబ్రవరి 27న విక్రయించారని ఆ గ్రూప్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. షేర్ల విక్రయానికి అనుమతి ఇవ్వాలని జనవరి 26నే నియంత్రణ సంస్థలను బెకర్ కోరినట్లు వెల్లడైంది. బ్యాంకింగ్ సంక్షోభానికి కొద్ది రోజుల ముందే బెకర్ తన షేర్లను విక్రయించడం చర్చనీయాంశమైంది. దీనిపై అటు డబెకర్‌గానీ, ఎస్‌విబి గ్రూప్‌గానీ అధికారికంగా స్పందించలేదు. బ్యాంకు డిపాజిట్లను నియంత్రించడానికి ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌ను నియమించినట్లు తెలిపింది. బ్యాంకు వెబ్‌సైట్‌లోని ఖాతా నిల్వలు, డబ్బు బదలీలను చూపించాల్సిన క్లయింట్ డ్యాష్‌బోర్డ్ శుక్రవారం మధ్యాహ్నం డౌన్ అయిందని బ్యాంకు యుకె ఆధారిత క్లయింట్ వెల్లడించారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని శాఖలు మార్చి 13న తిరిగి తెరవబడతాయని తెలుస్తోంది. డిపాజిటర్లను రక్షించడానికి, ఎఫ్‌డిఐసి డిపాజిట్ ఇన్సూరెన్స్ నేషనల్ బ్యాంకు ఆఫ్ శాంటా క్లారాని సృష్టించింది. మార్చి 13, 2023లోపు వారి బీమా చేసిన డిపాజిట్‌లకు పూర్తి యాక్సెస్ ఉంటుంది. 2,50,000 డాలర్ల కంటేఎక్కువ సొమ్ము కలిగి ఉన్న ఖాతాలను వినియోగదారులు ఎఫ్‌డిఐసి టోల్‌ఫ్రీని 1-866-799-0959లో సంప్రదించాలి. నిధుల కోసం కష్టపడుతున్న స్టార్టప్‌ల నుంచి డిపాజిట్లు తగ్గిపోవడంతో బ్యాంకు తన బ్యాలెన్స్ షీట్‌ను పెంచుకోవడానికి 2.25 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. ఈ ప్రకటనతో బ్యాంకు మార్కెట్ విలువ రూ.6.50 లక్షల కోట్లు మేర ఆవిరైంది. బ్యాంకు షేర్ విలువ దాదాపు 60.41 శాతం పడిపోయింది. ఈ సమస్య కేవలం అమెరికాకు మాత్రమే పరిమితమైనప్పటికీ, ఆ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై కనిపిస్తోంది.

## చిన్నప్పుడు చదువంటే బోర్ కొట్టేది: సత్య నాదెళ్ల

**వాషింగ్టన్, మార్చి 11:** చిన్నప్పుడు తనకు చదువంటే బోర్ కొట్టేదని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొన్నారు. క్రికెట్ వైపే మనసు లాగేదని చెప్పుకొచ్చారు. లింక్డ్ఇన్ సిఇఒ రయాన్ రోలన్స్‌కి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సత్య నాదెళ్ల తన బాల్యానికి సంబంధించిన పలు విశేషాలను వెల్లడించారు. చదువుల్లో తాను అంతగొప్పగా రాణించేవాణ్ణి కాదని ఆయన చెప్పుకొచ్చారు. అయితే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌తో అనేక పనులు సులువుగా చేయగలిగే అవకాశం ఉండడం తనను ఆ రంగంవైపు ఆకర్షించిందని తెలిపారు. చిన్నతనంలో తనదృష్టి చదువుపై కంటే క్రికెట్‌పైనే ఎక్కువగా ఉండేదని పేర్కొన్నారు. ఇక వృత్తి జీవితంలో తన విజయాలకు తల్లిదండ్రులే కారణమని సత్య నాదెళ్ల వెల్లడించారు. తన అభిరుచికి తగిన అవకాశాలను వెతుక్కునే ఆత్మ విశ్వాసాన్ని, స్వేచ్ఛను వారు తనకు ఇచ్చారన్నారు. "నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి నా తల్లిదండ్రులే ప్రధాన కారణం. మా నాన్న ప్రభుత్వాధికారి. అమ్మేమో సంస్కృతం ప్రొఫెసర్. ఒక రకంగా చూస్తే వారిద్దరు భిన్న ధ్రువాలు. అయతే నా విషయంలో మాత్రం వారి మధ్య భిన్నాభిప్రాయాలే ఉండేవికావు. నన్ను నా అభిరుచికి తగ్గట్టు ముందుకెళ్లేలా ప్రోత్సహించారు, స్వేచ్ఛనిచ్చారు" అని సత్య నాదెళ్ల తెలిపారు. కృత్రిమమేధ ఆధారిత చాట్‌బాట్ చాట్‌జిపిటి అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల విజన్ ప్రధాన కారణమన్న విషయం విదితమే. 2019 నుంచీ ఈ చాట్‌బాట్ అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ తోడ్పాటునందిస్తోంది. ప్రస్తుతం చాట్‌జిపిటి సాయంతో మైక్రోసాఫ్ట్, సెర్చ్ ఇంజిన్ రంగంలో గూగుల్‌కు సరికొత్త సవాలు విసిరింది.



## భారీగా పెరిగిన ఇపిఎఫ్ఒ చందాదారులు

**న్యూఢిల్లీ, మార్చి 11:** రిటైర్‌మెంట్ తర్వాత ఆర్థిక భరోసా కావాలనుకునే వారి సంఖ్య పెరుగుతోందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ కోసం ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలు నేషనల్ పెన్షన్ స్కీమ్, అట్ పెన్షన్ యోజనలో చేరే సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈయేడాది మార్చి 4 నాటికి ఈ పథకాల్లో చేరిక 23శాతం పెరిగి 6.24 కోట్లకు చేరుకుంది. అటల్ పెన్షన్ యోజన పథకంలో మాత్రంఉ 28శాతం వృద్ధితో కోటి మందికి పైగా కొత్తగా చేరారని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ రెండు పథకాల నిర్వహణలో ఉన్న మొత్తం పెన్షన్ ఆస్తులు 2023 మార్చి 4 నాటికి 23.45శాతం పెరిగి రూ.8.82 లక్షల కోట్లకు చేరుకుంది. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో చందాదారుల సంఖ్య 2022, మార్చి 5 నాటికి 5.08 కోట్ల మంది ఉండగా, ఈ యేడాది మార్చి 4 నాటికి 22.88 శాతం పెరిగి 6.24 కోట్లకు పెరిగింది. మొత్తం ఎన్‌పిఎస్‌లో ఉన్న వారిలో 23.86 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, 60.72 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కార్పొరేట్ చందాదారులు 16.63లక్షల మంది ఉన్నారు. మార్చి 4 నాటికి ఎపివై చందాదారుల సంఖ్య 28.4 శాతం పెరిగి 4.53 కోట్లకు చేరుకుంది. కాగా గతేడాది అక్టోబరు 1 నుంచి ఆదాయ పన్ను చెల్లించేవారు ఎపివైని ఎంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం తొలగించిన విషయం విదితమే.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.